RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వసంతంలోకి
వ దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సపుటి:17 | సంచిక:59 | ఎడిటర్. బి. వెంకన్న | మంగళవారం,జూన్17,2025 | పేజీలు:12 వెల: రూ.5/-

## రైతు భరోసా పథకం..ఇంకో 5 రోజులు

# మాత్రమే గడువు..!




**(తెలంగాణ పత్రిక స్టేట్ బ్యూరో)**
తెలంగాణలో కొత్తగా పట్టాదారు పాస్ బుక్‌లు పొందిన రైతులకు శుభవార్త,2025-26 వానాకాలం సీజన్ నుంచి వీరికి కూడా రైతు భరోసా పథకం అమలు కానుంది. ఈ ఏడాది జూన్ 5 వరకు పాస్ బుక్‌లు పొందిన రైతుల నుంచి ఈ నెల 20 వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.దరఖాస్తు చేసుకోవడానికి ఇంకా 5 రోజులు మాత్రమే గడువు

➢ మిగతా 2వ పేజిలో..

# బీఆర్ఎస్‌తో వందేళ్ల విధ్వంసం

- సిరిచేసేందుకు రోజుకు 18గంటల కష్టం
- రైతునేస్తం కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి
- రైతులకు కాంగ్రెస్‌తో విడదీయరాని బంధం ఉందన్న భట్టి




**రంగారెడ్డి, జూన్16 తెలంగాణ పత్రిక:**
రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రైతువేదికల్లో 'రైతునేస్తం' కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రగనర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 1500 మంది రైతులు పాల్గొన్నారు. యూనివర్సిటీ ఆడిటోరియం నుంచి మరో 1034 రైతువేదికల్లో రైతునేస్తం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రైతులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1600 రైతువేదికల్లో సీఎం కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ప్రత్యక్షప్రసారం చేసింది. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ..బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేళ్ళ కోలుకోలేనిదన్నారు వాళ్ల చేసిన తప్పులు సరి చేయడానికి రోజుకు 18 గంటలు పనిచేస్తున్నామని చెప్పారు. రైతులను కాదనుకున్న వారు అధికారంలోకి రాలేరని చెప్పారు. రైతుల ఆశీర్వాదం ఉంటేనే పాలకుల కుర్చీలు పదిలంగా ఉంటాయన్నారు. సర్పంచ్ నుంచి సీఎం వరకు ఏ పదవి రావాలన్నా రైతులకు అండగా నిలవాల్సిందేనని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని అన్నారు. 18 నెలలుగా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వీధి నాటకాలు ఆడుతున్నారు. గత

➢ మిగతా 2వ పేజిలో..

## కోర్టులో నలుగురు ఎమ్మెల్యేలు పిల్

- ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని వివరణ
- విచారణ వాయిదా వేసిన కోర్టు

**హైదరాబాద్, జూన్16 :**
తెలంగాణ హైకోర్టులో నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్‌రెడ్డి, అనిరుద్‌రెడ్డి, మురళీనాయక్‌లు పిల్ దాఖలు చేశారు. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందంటూ ఎమ్మెల్యేలు పిల్ వేశారు. ఈ పిటీషన్‌పై సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ఖాజాగూడలోని

➢ మిగతా 2వ పేజిలో..

## ఎన్నిసార్లైనా విచారణకు వస్తా

- రేవంత్‌కు దమ్ముంటే లైవ్‌డిటెక్టర్‌కు సిద్ధమా..?
- అక్రమ కేసులతో ప్రశ్నించేతత్వాన్ని ఆపలేరు
- జైలు.. కేసులు మాకు కొత్తకాదు..
- ప్రజలే రేవంత్‌కు గుణపాఠం చెప్తరు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్ జూన్16 తెలంగాణ పత్రిక :**
అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యల కంటే.. బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడంలో శ్రద్ధ చూపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి మీకు ధైర్యం ఉంటే లైవ్‌డికెక్టర్ పరీక్షకు రావాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి చెప్పుకోవడానికి చేసిందేమీ లేదని, విచారణలు.. కమిషన్లు అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. తమకు చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందని.. ఎన్నిసార్లు

➢ మిగతా 2వ పేజిలో..

## కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు

- ఎంతమాత్రం ఇది పనికి వచ్చే ప్రాజెక్ట్ కాదు
- గతంలోనే దీనిపై బిజెపి స్పష్టత ఇచ్చింది
- నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక కూడా తెలిపింది
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, జూన్16 : తెలంగాణ పత్రిక**
కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణలోని పాలక పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మేరకు నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ఫీజిబిలిటీ లేనిదిగా బీజేపీ గతంలోనే చెప్పిందని, ఇప్పుడు కూడా సీబీఐ విచారణ కోరుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సీబీఐ

➢ మిగతా 2వ పేజిలో..

## జనం ఎక్కువగా ఖర్చు చేసేది వాటి కోసమా..?

**తాజా రిపోర్ట్‌లో షాకింగ్ విషయాలు..!**



**(తెలంగాణ పత్రిక స్టేట్ బ్యూరో)**
ప్రజలు జంక్ ఫుడ్ ఎక్కువగా తింటున్నారు.ఇటు పట్టణాలు, పల్లెల్లో కూడా కూల్ డ్రింక్స్,ప్యాకేజ్ ఫుడ్,ఇతర జంక్ ఫుడ్ కోసం ప్రతి నెల ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఒక్కో వ్యక్తి నెలలో చేసిన ఖర్చులపై తాజాగా కేంద్రం ఎకనామిక్ సర్వే రిపోర్ట్ ను విడుదల చేసింది.ఆ రిపోర్టులో పల్లెల్లో,పట్టణాల్లో సగటు మనిషి నెల ఖర్చు ఎలా ఉంది అనే

➢ మిగతా 2వ పేజిలో..

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ ఫలితాలు వచ్చేసాయ్..




## జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద హైటెన్షన్

**సమస్యలపై అధికారులను నిలదీసేందుకు వచ్చిన బీజేపీ నేతలు**

**హైదరాబాద్, జూన్16 తెలంగాణ పత్రిక :**
నగరంలోని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. బల్దియా కార్యాలయం ముందు బీజేప ఆందోళనకు దిగింది. నగర సమస్యలపై అధికారులను నిలదీసేందుకు కమలం నేతలు భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో జీహెచ్ఎంసీ ఆఫీస్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. వీధిదీపాలు, రోడ్ల సమస్యతో పాటు డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించాలంటూ బీజేపీ నిరసనకు దిగింది. దీంతో అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది. కమిషనర్ ఛాంబర్‌లోకి వెళ్లేందుకు యత్నించిన కార్పొరేటర్లు, బీజేపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బీజేపీ కార్పొరేటర్లకు మధ్య వాగ్వాదం చెలరేగింది. రామ్‌నగర్ కార్పోరేటర్లు గోడలు దూకి లోపలికి వెళ్లేందుకు యత్నించారు. వారిని

➢ మిగతా 2వ పేజిలో..

## రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులు

- కార్యాచరణ ప్రణాళికను వెంటనే సిద్ధం చేయండి
- అవసరాలు, నిధులపై నివేదిక ఇవ్వాలని సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,జూన్16**
తెలంగాణ రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలని.. ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను

➢ మిగతా 2వ పేజిలో..

### బిజెపి కార్యాలయం

## ముందు ధర్నా చేయండి

- నిధుల కోసం కిషన్ రెడ్డిని నిలదీయండి
- బిజెపి కార్పోరేటర్ల ధర్నాపై మంత్రి పొన్నం విమర్శలు




**హైదరాబాద్, జూన్16 తెలంగాణ పత్రిక :**
బిజెపి కార్పోరేటర్లు సమస్య పరిస్కారం కోసం వెళ్లి బిజెపి కార్యాలయం వద్ద ధర్నా చేయాలని హైదరాబాద్ లోని జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు నిర్వహించిన ధర్నాపై తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. నిధులను కూడా కిషన్ రెడ్డి వద్ద నిలదీయాలని అన్నారు. జీహెచ్ఎంసీ అభివృద్ధిపై బీజేపీ చేస్తున్న విమర్శలను మంత్రి ఖండించారు. ఈ విషయమై మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీజేపీ నేతలు

➢ మిగతా 2వ పేజిలో..

# కోర్టులో నలుగురు ఎమ్మెల్యేలు పిల్

మొదటిపేజీ తరువాయి.. సర్వే నెం.119, 122లో ఉన్న 27.18 ఎకరాల భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించారని న్యాయవాది కోర్టుకు వివరించారు. సర్వే నెంబర్‌ని మార్చి పోరంబోకు భూమిని ఆక్రమించారని పిల్‌లో ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. 2023లో రంగారెడ్డి కలెక్టర్ నిరభ్యంతర పత్రం జారీ చేయడంతో జీహెచ్ఎంసీ భవన నిర్మాణాలకు అనుమతి ఇచ్చిందని న్యాయవాది తెలిపారు. ప్రస్తుతం ఆ స్థలంలో 8 టవర్లలో ఒక్కో దాంట్లో 47 అంతస్థులు నిర్మిస్తున్నారని న్యాయవాది చెప్పారు. ఖాజాగూడ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు ఉన్నాయని చిక్కుడు ప్రభాకర్ న్యాయస్థానానికి వివరించారు. ఓ ప్రైవేట్ పాఠశాలకు 150మీటర్ల పరిధిలోనే రెడీమిక్స్ ప్లాంట్ ఏర్పాటు చేశారని న్యాయవాది తెలిపారు. దీనివల్ల పర్యావరణం కాలుష్యమై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకునేలా తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించాలని న్యాయస్థానాన్ని ఎమ్మెల్యేలు కోరారు. ఈ భూమికి సంబంధించి సీఎస్, ప్రతివాదులకు మరోసారి వినతిపత్రం ఇవ్వాలని పిటీషనర్లను సీజే ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను రెండు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది.

## రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులు

### కార్యాచరణ ప్రణాళికను వెంటనే సిద్ధం చేయండి

### అవపరాలు, నిధులపై నివేదిక ఇవ్వాలని సిఎం రేవంత్ ఆదేశం

వెంటనే తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీ ప్రతి కళాశాలను సందర్శించి అక్కడ ఏం అవసరాలు ఉన్నాయి. ఎంత మేర నిధులు కావాలి, తక్షణమే పూర్తి చేయాల్సిన పనులు, ప్రభుత్వపరంగా అందించాల్సిన సహాయం తదితర వివరాలతో నివేదికను సమర్పించాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఐసీసీసీలో సోమవారం ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ వైద్య మండలి ఎన్ఎంసీ రాష్ట్రంలోని వైద్య కళాశాలలకు సంబంధించి లేవనెత్తిన పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నియామకాలు, బోధన సిబ్బందికి ప్రమోషన్లు, వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రుల్లో పడకల పెంపు, ఆయా కళాశాలలకు అవసరమైన వైద్య పరికరాలు, ఖాళీల భర్తీ వీటన్నింటిపై సమగ్ర నివేదిక రూపొందించి అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేస్తామని సీఎం తెలిపారు. కేంద్ర ఆరోగ్య శాఖ నుంచి నిధులు, అనుమతులకు సంబంధించిన అంశాలుంటే వెంటనే తెలియజేయాలని కేంద్ర మంత్రి నడ్డా, ఆ శాఖ అధికారులను సంప్రదించి వాటిని పరిష్కరిస్తామని సీఎం పేర్కొన్నారు. నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ (జపాన్ భాష) ను ఒక ఆప్షనల్‌గా నేర్పించాలని, జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి డిమాండ్ ఉందని సీఎం తెలిపారు. ఈ విషయంలో మనకు మద్దతు ఇచ్చేందుకు జపాన్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం వెల్లడించారు. ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారిని పరీక్షించే వైద్యులు, ఆసుపత్రుల సమయాల పర్యవేక్షణకు ఒక యాప్‌ను వినియోగించే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. విద్యా, వైద్య రంగాలు ఎంతో కీలకమని, ప్రతి నెలా మూడో వారంలో ఈ రెండు శాఖలపై సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## హైదరాబాద్‌కు వస్తున్న విమానానికి బాంబు బెదిరింపు

### విచారణ చేపట్టిన అధికారులు

**హైదరాబాద్, జూన్16 తెలంగాణ పత్రిక** : జర్మనీ నుంచి హైదరాబాద్ వస్తున్న లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. లుఫ్తాన్సా ఎల్‌హెచ్ 752 విమానానికి ఈ బెదిరింపు కాల్ రావడంతో శంషాబాద్ విమానాశ్రయంలో ఫైలట్ ల్యాండ్ చేయలేదు. విమానం తిరిగి జర్మ నీకి ప్రయాణమైంది. కాగా శంషాబాద్ ఎయిర్ పోర్టుకు రావాల్సిన విమానం తిరిగి ఫ్రాంక్‌ఫర్ట్ విమానాశ్రయానికి వెళ్లింది. దీంతో జర్మనీ పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ సాగిస్తున్నారు. జర్మనీ నుంచి బయలుదేరిన విమానం దాదాపు 8, 9 గంటల తర్వాత శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోవాల్సి ఉంది. విమానంలో ఎక్కువ మంది హైదరాబాద్‌కు చెందిన ప్రయాణీకులు ఉన్నారు. అలాగే ముంబైకు చెందిన వారు కూడా ఉన్నారు. అయితే బాంబు బెదిరింపు కారణంతో లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ విమానానం తిరిగి ఫ్రాంక్‌ఫర్ట్‌కు వెళ్లింది. అక్కడ ఎయిర్ పోర్టు అధికారులు పరిశీలించిన తర్వాత బాంబు లేదని తేల్చారు. అదొక ఫేక్ కాల్‌గా గుర్తించారు. అయినా మరో 2, 3 గంటలు విమానాన్ని పూర్తిగా తనిఖీలు చేసిన తర్వాత బయలుదేరే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం విమానాశ్రయంలోనే ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. జర్మనీ నుంచి బయలుదేరిన సుమారు రెండు గంటల ప్రయాణం అనంతరం విమానానికి బాంబు బెదిరింపు కాల్ రావడంతో ఫైలట్ తిరిగి ఫ్లైట్‌ను ఫ్రాంక్‌ఫర్ట్‌కు మళ్లించారు. అనంతరం అధికారులు విమానాన్ని ఆధీనంలోకి తీసుకొని భద్రత చర్యలు చేపట్టారు. ఎల్‌హెచ్ 752 విమానం జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ ఎయిర్‌పోర్టు నుంచి అక్కడి కాలమానం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 2.14 గంటలకు బయలుదేరింది. షెడ్యూల్ ప్రకారం హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆదివారం అర్ధరాత్రి దాటాక చేరుకోవాల్సి ఉంది. అయితే బాంబు బెదిరింపు కారణంగా విమానాన్ని వెనక్కి మళ్లించారు. హైదరాబాద్‌లో విమానం ల్యాండింగ్‌కు అనుమతి రాకపోవడంతోనే ఫ్లైట్‌ను వెనక్కి మళ్లించినట్లు సమాచారం. ప్రస్తుతం ప్రయాణికులకు విమానాశ్రయంలోనే వసతి కల్పించినట్లు తెలియవచ్చింది.

## పబ్‌లపై ఎస్‌వోటీ పోలీసుల దాడులు

### ఇద్దరికి గంజాయి పాజిటివ్

**హైదరాబాద్, జూన్16 తెలంగాణ పత్రిక** : తెలంగాణను డ్రగ్ రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా పోలీసులు మెరుపుదాడులు చేస్తున్నారు. తాజాగా కోకాపేట్‌లోని పబ్‌లో అకస్మాత్తుగా తనిఖీలు చేపట్టారు ఎస్వోటీ పోలీసులు. డ్రగ్స్, గంజాయి వాడుతున్నట్లు సమాచారంతో ఎస్ఓటీ, నార్సింగి పోలీసులు సంయుక్తంగా పబ్‌లలో దాడులు నిర్వహించారు. కోకాపేటలోని రాబిట్ హోల్, మై క్యూప్స్, గండిపేటలోని టస్కా పబ్‌లలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అనుమానితులకు డ్రగ్స్ డిటెక్షన్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇద్దరికి గంజాయి పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. దీంతో నార్సింగ్ పోలీసులు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవల గచ్చిబౌలిలోని పలు పబ్బులపై కూడా ఎస్ఓటీ పోలీసులు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఎస్ఎల్ఎన్ టెర్మినల్ మాల్‌లోని పబ్బుల్లో డ్రగ్స్ తనిఖీలు నిర్వహించారు. క్లబ్ రోగ్, ఫ్రాట్ హౌస్ పబ్‌లో దాడులు జరిపిన ఎస్‌వోటీ పోలీసులు.. డ్రగ్స్ టెస్ట్‌లు నిర్వహించారు.

# బీఆర్ఎస్‌తో వందేళ్ల విధ్వంసం

మొదటిపేజీ తరువాయి.. పండుగ చేస్తామన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తున్నాం. మద్దతు ధరతో ధాన్యం కొంటున్నాం. సన్న వడ్లతో పేదల కడుపు నింపుతున్నాం. దేశంలో వరి పండించడంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. సర్పంచ్ లకు గత ప్రభుత్వమే బకాయి పడింది. గత ప్రభుత్వ బకాయిలు చెల్లిస్తున్నాం . రైతుల కోసం ఇప్పటి వరకు లక్ష కోట్లు ఖర్చు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రైతు భరోసా,రుణమాఫీ, రైతుల సమస్యలు,సన్నవడ్ల బోనస్ పై రైతులను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా సన్న బియ్యం,రైతు భరోసా,బోనస్ పై ఆనందం వ్యక్తం చేశారు. ఇవాళే రైతు భరోసా నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఎకరాల వారీగా కాకుండా అర్హులైన వారందరికీ ఒకేసారి రైతుభరోసా ఇస్తామన్నారు. ' 1 కోటి 49 లక్షల 35 వేల ఎకరాలకు రైతు భరోసా నిధులు వేస్తాం. పరిమితి లేకుండా అర్హులైన ప్రతిరైతుకు రైతుభరోసా ఇస్తున్నాం. ఎన్నికరాలు ఉన్నా అన్ని భూములకు సాయం అందజేస్తాం. 9 రోజుల్లోనే అందరికీ రైతుభరోసా పూర్తి చేస్తాం' అని భట్టి తెలిపారు. కాంగ్రెస్ కు వ్యవసాయానికి విడదీయరాని సంబంధం ఉందన్నారు. రైతుల కోసం కాంగ్రెస్ ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నాను. హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని అగ్రి వర్శిటీలో రైతు నేస్తం ప్రారంభం సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. కాంగ్రెస్ అంటేనే రుణమాఫీ,మద్దతు ధర, బోనస్,. కాంగ్రెస్ అంటేనే ఉచిత కరెంట్. కాంగ్రెస్ కు రైతులకు విడదీయరాని సంబంధం ఉంది. 1034 వేదికల్లో రైతు నేస్తం ప్రోగ్రాం. రైతుల కోసం ఎన్నో పథకాలు అమలు చేశాం. అధికారంలోకి రాగానే రైతుల రుణమాఫీ చేశాం. రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంట నష్టపోతే రైతులకు పరిహారం ఇవ్వలేదు. ఐదేళ్లలో రైతుల కోసం మూడున్నర లక్షల కోట్లు ఖర్చు చేస్తాం. ఆర్థిక పరమైన ఇబ్బందులున్నా ఒక్క పథకాన్ని ఆపలేదు. సీఎం రేవంత్ రైతు భరోసా నిధులు ఇక్కడి నుంచే రిలీజ్ చేస్తారు. ఎన్ని ఎకరాలున్నా వ్యవసాయ యోగ్యమైన భూములకు పూర్తి స్థాయిలో రైతు భరోసా ఇస్తామన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. 9 రోజుల్లో ప్రతి రైతులందరి ఖాతాలో డబ్బులు పడతాయని చెప్పారు.

# ఎన్నిసార్లైనా విచారణకు వస్తా

మొదటిపేజీ తరువాయి.. విచారణకు పిలిచినా వస్తానని చెప్పారు. తెలంగాణ కోసం ఇప్పటికే జైలుకు వెళ్లొచ్చానని, మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చినా భయపడేది తేల్చిచెప్పారు. ఏసీబీ విచారణకు హాజరయ్యేందకు తెలంగాణ భవన్ నుంచి బయల్దేరే ముందు కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'నిజం నిలకడ మీద తెలుస్తుందని, చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందని తెలిపారు. కాబట్టే ఏసీబీ విచారణకు ఎన్నిసార్లు పిలిచినా వస్తామని చెప్పారు. విచారణకు పిలవడం ఇది మూడోసారని.. మూడుసార్లు కాదు.. 30 సార్లు అయినా విచారణకు వస్తానని అన్నారు. మా మీద కేసులు బనాయించి మమ్మల్ని ఇబ్బంది పెట్టి, కమిషన్లు వేసి మమ్మల్ని వేధించినంత మాత్రాన ప్రజల తరఫున ప్రశ్నించకుండా బంద్ చేస్తామనుకుంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకం అజ్ఞానం అవుతుంది తప్పా ఇంకొకటి కానేకాదని ధ్వజమెత్తారు. కేసీఆర్, హరీశ్‌రావును కాళేశ్వరం కమిషన్ల ముందు కూర్చోబెట్టారు. వారిని కమిషన్ ముందు కూర్చోబెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నన్ను మళ్లీ ఏసీబీ విచారణకు పిలిచి రాక్షస ఆనందం పొందుతున్నారని, అవసరమైతే నన్ను అరెస్టు కూడా చేస్తారు కావచ్చు అని అనుమానం వ్యక్తంచేశారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో కూడా జైలుకు వెళ్లొచ్చా... ఫార్ములా ఈ రేసులో తెలంగాణను ప్రపంచంలో నంబర్ వన్ చేశామని గుర్తుచేశారు. మీరు ఇచ్చిన హామీలు, వాగ్దానాలు నెరవేర్చే వరకు మేము ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. మీరు ఇచ్చిన 420 హామీలు, దొంగ ఆరు గ్యారెంటీలు, మీరిచ్చిన డిక్లరేషన్లను అమలుచేయాల్సిందేనని డిమాండ్‌చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం వెళ్తోందని సంకేతాలు వస్తున్నాయని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పదని అన్నారు. ఏదో ఒక కమిషన్, ఎంక్వయిరీ అంటూ కాలయాపన చేస్తున్నాడు. కాంగ్రెస్, బీజేపీ దొంగనాటకాలు, దొంగ బాగోతం అంతా తెలంగాణ ప్రజలకు అంతా అర్థమయింది. ఒక కేసు కాదు ఇంకా వెయ్యి కేసులు పెట్టినా మిమ్మల్ని ప్రశ్నిస్తూనే ఉంటాం. మాలో ఒకరిద్దరినీ జైలులో పెట్టొచ్చు. కానీ లక్షలమంది కేసీఆర్ సైన్యాన్ని టచ్ చేసే ధైర్యం మీకు లేదని కేటీఆర్ అన్నారు.

## కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు

మొదటిపేజీ తరువాయి.. విచారణపై మొహం మార్చుకుందని వ్యాఖ్యానించారు. అలాగే బీసీ గణనపై మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం తర్వాత తొలిసారి బీసీ జనాభా సేకరణ జరుగుతోందని పేర్కొన్నారు. జనగణనలో వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. మోదీ 11 ఏళ్ల పాలనపై బీజేపీ చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలు విశేషంగా స్పందిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం సమయం తీసుకుంటోందని చెప్పారు. ఇప్పటికే ఎన్నికలు ఆలస్యం అయ్యాయని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో జరగాలే కానీ తూతూ మంత్రంగా కాకూడదని హితవు పలికారు. అన్ని స్థానాల్లో బీజేపీ స్వతంత్రంగా పోటీ చేస్తుందని చెప్పారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హైకోర్టులో బీజేపీ పిటిషన్ వేసిందని, అది పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం సీబీఐకి కేసు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తమ ఫోన్లను ట్యాప్ చేశారన్నది హైకోర్టుకు ఇచ్చిన ప్రభుత్వ నివేదికలో కూడా ఉందని వెల్లడించారు. అలాగే గోదావరి జలాల విషయంపై రాష్ట్రాల మధ్య సంప్రదింపులు జరిపి పరిష్కారం వెతుకుతామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రెండు ప్రభుత్వాలు కలిసి చర్చించుకోవాలన్నది ఆయన అభిప్రాయం. రెండు రాష్ట్రాల ప్రజలు 'మనవారే' అనే భావనతో కలిసి పనిచేయాలన్నారు. కేసీఆర్ గతంలో 'బేసిన్లు లేవు, భేషజాలు లేవు' అని అన్నారని, ఇప్పుడు మాత్రం ఆయనే మౌనంగా ఉన్నారని విమర్శించారు. మూడు టీఎంసీలు పోతున్నా, కేసీఆర్ తన ఫార్మ్‌హౌస్‌లో నిద్రిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలు ఆడుతున్నాయని, ప్రజలు ఈ రెండు పార్టీలను తిరస్కరించారని అన్నారు. ఇక కేసీఆర్ ప్రభుత్వం గతంలో మెడికల్ కాలేజీల కోసం దరఖాస్తు చేయలేదని, మౌలిక వసతుల లోపం కారణంగా కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. కొత్త ప్రభుత్వంపైనా ఇదే పరిస్థితి కొనసాగుతోందని విమర్శించారు. ఇక తాజాగా రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ఆయన పార్టీ కార్యకర్త. పార్టీ కోసం త్యాగాలు చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. అయినా, ఆయన చెప్పిన మాటలపై పార్టీ లోపల చర్చిస్తామని చెప్పారు. చివరిగా హింస ద్వారా మార్పు రాదని, ఆయుధాలను వదిలి పెట్టి శాంతి మార్గాన్ని అనుసరించాలని మావోలను కోరారు. ప్రజాస్వామ్యంలో మార్పు హింసతో కాదు, చర్చతో సాధ్యమవుతుందని అన్నారు.

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ ఫలితాలు వచ్చేసాయ్..

**హైదరాబాద్, జూన్16 తెలంగాణ పత్రిక**

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను అధికారులు సోమవారం విడుదల చేశారు. ఈ ఫలితాల్లో ఫస్టియర్ 67.4శాతం, సెకండియర్‌లో 50.82శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఫస్టియర్‌లో బాలికలు 73.88శాతం, బాలురు 61.75శాతం మంది పాసయ్యారు. ఇక సెకండియర్‌లో బాలికలు 54.47శాతం, బాలురు 48.54శాతం మంది పాసయ్యారు. మే 22 నుంచి 29 వరకు ఇంటర్ అడ్వాన్స్‌డ్ పరీక్షలను నిర్వహించగా, 4,13,880 మంది మంది పరీక్షలు రాశారు. ఈ సారి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో ఉత్తీర్ణత పెరిగింది. ఫస్టియర్, సెకండియర్ రెండింటిలోనూ ఉత్తీర్ణత శాతం పెరగడం గమనార్హం. ఈ సారి ఫస్టియర్లో 67.4శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. 2024లో 63.86శాతం, 2023లో 62.58శాతం విద్యార్థులు పాసయ్యారు. సెకండియర్‌లో ఈ సారి 50.82 శాతం పాసైతే.. 2024లో 43.77 శాతం, 2023లో 46.06 శాతం పాసయ్యారు. కోర్సుల వారిగా ఉత్తీర్ణత వివరాలను పరిశీలిస్తే ఎంపీసీలోనే అత్యధికులు పాసయ్యారు. ఎంపీసీ కోర్సులో ఫస్టియర్‌లో 78.26, సెకండియర్‌లో 59.06శాతం ఉత్తీర్ణులయ్యారు. బైపీపీ ఫస్టియర్‌లో 71.2శాతం, సెకండియర్ లో 54.5శాతం చొప్పున పాసయ్యారు. సీఈసీ ఫస్టియర్‌లో 37.72, సెకండియర్‌లో 38.02శాతం చొప్పున ఉత్తీర్ణత సాధించారు.

## రైతు భరోసా పథకం.. ఇంకో 5 రోజులు మాత్రమే గడువు..!

మొదటిపేజీ తరువాయి.. ఉంది.రైతులు తమ పట్టాదారు పాస్ బుక్, బ్యాంక్ ఖాతా వివరాలు, ఆధార్ కార్డు జిరాక్స్‌లతో సమీపంలోని వ్యవసాయ సహాయక అధికారి (ఏఈఓ) కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత, అర్హత ఉన్న రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయబడుతుంది.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గడువు ముగిసేలోపు దరఖాస్తు చేసుకోవాలని రైతులకు సూచన. ఈ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందడంతో పాటు వ్యవసాయ కార్యకలాపాలకు మరింత ఊతం లభిస్తుందని అధికారులు తెలిపారు.

## జనం ఎక్కువగా ఖర్చు చేసేది వాటి కోసమా..?

మొదటిపేజీ తరువాయి.. దానిపై ఈ అధ్యయనం జరిగింది. ఆ రిపోర్ట్ ఏం చెప్పిందంటే పల్లె ప్రాంతాల్లో ఒక్కో వ్యక్తి నెలకు సగటున 5435 రూపాయలు ఖర్చు చేయగా,అదే పట్టణంలో దాదాపు 8978 ఖర్చు చేస్తున్నట్టు సర్వేలో వెల్లడైంది.అయితే 2022 -23 లో పల్లెల్లో సగటు ఖర్చు 4802 రూపాయలకు పైగా ఉండగా,అది పట్టణంలో 8158గా ఉంది. మామూలుగా సిటీ లాంటి ప్రాంతాల్లో కూల్ డ్రింక్స్,జంక్ ఫుడ్ లాంటి పదార్థాల వినియోగం ఎక్కువగా ఉంటుంది.కానీ ఇప్పుడు ఇదే ట్రెండు గ్రామాలకు కూడా విస్తరించింది.గ్రామాలు,పట్టణాలు,నగరాలు అని తేడా లేకుండా ఎక్కువగా జంక్ ఫుడ్ పైనే ఖర్చు చేస్తున్నారని అధ్యయనం తెలిపింది.సిటీలో ఒక్కో వ్యక్తి సగటున జంక్ ఫుడ్ కోసం వెయ్యి రూపాయలకు పైగానే ఖర్చు చేస్తున్నారు.అది మొత్తం ఖర్చులో 12 శాతంగా ఉంది.మరి పల్లెల్లో ఒక్కో వ్యక్తి ఈ జంక్ ఫుడ్ కోసం దాదాపు రూ.500 రూపాయల వరకు ఖర్చు చేస్తున్నారు.ఇది మొత్తం ఖర్చులో 9% గా ఉంది. పట్టణంలో జంక్ ఫుడ్ తర్వాత ఎక్కువ ఖర్చు ఇంటి రెంట్ కోసం ఖర్చు చేస్తుండగా,గ్రామాల్లో మొత్తం ప్రయాణాల కోసం ఖర్చు చేస్తున్నారు.ప్రయాణాల తర్వాత గ్రామీణ ప్రజలు మందు,సిగరెట్, వంటి హానికరమైన పదార్థాలపైనే ఎక్కువ మొత్తంలో ఖర్చు చేస్తున్నారు.సగటున ఒక్కో వ్యక్తి వాటిపై దాదాపు 400 రూపాయల వరకు ఖర్చు చేస్తుండటం ఆందోళన కలిగించే విషయం.గ్రామాలతో పోలిస్తే పట్టణాల్లో పొగాకు మందుపై దాదాపు 300 రూపాయల వరకు ఖర్చు చేస్తున్నారని అధ్యయనం పేర్కొంది.

## బిజపి కార్యాలయం ముందు ధర్నా చేయండి

మొదటిపేజీ తరువాయి.. ధర్నా చేయాల్సింది జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు కాదు.. హైదరాబాద్ నగరం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేయాలని మండిపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి కేంద్రం నుండి ఒక్క రూపాయి కూడా తెచ్చేందుకు ప్రయత్నించకుండా బీజేపీ నాయకులు రాజకీయ స్టంట్లు వేయడం సరికాదని విమర్శించారు. నగర అభివృద్ధికి ప్రధాన అడ్డంకిగా కేంద్ర ప్రభుత్వం మారిందని, దీనికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వైఫల్యమే కారణమని తెలిపారు. జీహెచ్ఎంసీ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఈ విధమైన రాజకీయాలు చేయడం కన్నా, కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేస్తే మేము కూడా వస్తాం అని మంత్రి పిలుపునిచ్చారు. హైదరాబాద్ అభివృద్ధికి అందరం కలిసి నిధులు తీసుకురావాలన్న మంత్రి, ఈ విషయాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని అన్నారు. నగర అభివృద్ధి మా బాధ్యత. రాజకీయాలు దానికి అడ్డుకావద్దు అని హెచ్చరించారు. మొత్తంగా కేంద్రం నుండి నిధులు తీసుకురావడానికి బీజేపీ నాయకులు తమ సొంత నేత కిషన్ రెడ్డిపై ఒత్తిడి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

## జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద హైటెన్షన్

మొదటిపేజీ తరువాయి.. పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు , బీజేపీ నేతలకు మధ్య తోపులాట జరిగింది. జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసేందుకు వచ్చిన బీజేపీ కార్పొరేటర్లను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో జీహెచ్ఎంసీ ఆఫీస్ గేట్ ముందు కూర్చుని బీజేపీ నేతలు ఆందోళన చేస్తున్నారు. హైదరాబాద్‌లో వీధి దీపాలు, రోడ్లు సరిగా లేకపోవడం, నాలాల పూడిక తీయకపోవడం వంటి అనేక సమస్యలు నగర వాసులను వెంటాడుతున్నాయని, తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున బీజేపీ నేతలు జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను చెప్పేందుకు వస్తే గేట్లు మూసేసి రాకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నిస్తున్నారు. విశ్వనగరంగా చెబుతున్న హైదరాబాద్ ఇప్పుడు వీధి దీపాలు లేక అంధకారంలో ఉందన్నారు. వీధిదీపాలు లేని కారణంగా గల్లీల్లో, కాలనీల్లో గంజాయికి అడ్డాలుగా మారాయని తెలిపారు. యువత పక్కదారి పడుతోందని, మద్యం సేవించి మహిళలను ఇబ్బందిపెట్టే పరిస్థితి ఉందన్నారు. హైదరాబాద్‌లోనే ఇలా ఉంటే తెలంగాణ వ్యాప్తంగా పరిస్థితి ఎలా ఉందో అంటూ ఆ పార్టీ నేతలు నిలదీశారు. తప్పకుండా బల్దియా కమిషనర్‌ను కలుస్తామని.. తమను లోపలికి పంపించకపోతే కమిషనర్ బయటకు వచ్చే వరకు ఇక్కడే ఉండి ఆందోళన చేస్తామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు.

# సదాశివపేట పట్టణంలో ద మాస్టర్ మైండ్ ఈ టెక్నో విద్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సదాశివపేట,జూన్ 16,( తెలంగాణ పత్రిక )**



సోమవారం నాడు సదాశివపేట పట్టణంలో ద మాస్టర్ మైండ్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మరియు మాస్టర్ మైండ్ చైర్మన్ రాజు సంఘాని పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంఘాని రాజు మాస్టర్ మైండ్ చైర్మన్ మాట్లాడుతూ మాస్టర్ మైండ్ విద్యాసంస్థలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో దాదాపుగా 100 స్కూళ్లను గొప్పగా నడుపుతున్నామని అన్నారు. అతి తక్కువ సమయంలోనే 300 అడ్మిషన్లు రావడం చాలా సంతోషం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నవనీత సంతోష్, కూన వేణుగోపాలకృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతాగోపాల్, బిఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్, మరియు కౌన్సిలర్ సీనియర్ నాయకులు, మాస్టర్ మైండ్ టీచర్స్ మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 16**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రిగా నియామకమైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని వారి కార్యాలయం లో కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వెంట గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఉన్నారు.అనంతరం రాష్ట్రంలో విత్తనాల విషయంలో నాణ్యత పాటించాలని సీడ్ కంపెనీ వారికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.జగిత్యాల రూరల్ మండలం లక్ష్మి పూర్ సీడ్ ప్రాసెస్ యూనిట్ మంజూరై చాలా సంవత్సరాలు గడుస్తుంది అని,సీడ్ ప్రాసెస్ యూనిట్ పాత బకాయిలు మంజూరు చేసి,సీడ్ ప్రాసెస్ యూనిట్ ను త్వరిత గతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని,సంబంధిత అధికారులకు ఆదేశాలివ్వాలని కోరగా వ్యవసాయ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు.

# మిడ్ మానేర్ నిర్వాసితుల పెండింగ్ సమస్యలు తీర్చాలని ఎమ్మెల్యే కు వినతి పత్రం

**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్,16)**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక, నీలోజిపల్లి, వరదవెల్లి, గ్రామాలకు చెందిన నిర్వాసితులు ఈ రోజు చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను మర్యాద పూర్వకంగా కలసి మిడ్ మానేర్ నిర్వాసితుల పెండింగ్ సమస్యలు నెరవేర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ కు ముందు మాట ఇచ్చారు అలాగే మిడ్ మానేరు ఉద్యమంలో ఆమరణ నిరాహార దీక్ష వంటావార్పు నంది కమాన్ ముట్టడి నీలోజుపల్లి నుండి సిరిసిల్ల వరకు పది వేల మందితో పాదయాత్ర కొదురుపాక లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసినాము . అప్పుడు ఇప్పటి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇప్పటి వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,అప్పుడు నిర్వాసితుల కోసం ఉద్యమంలో పాల్గొని నిర్వాసితులకు సంఘీభావం తెలుపడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రతి కుటుంబానికి 5 లక్షల నాలుగు వేల రూపాయలు ఇస్తామని మాట ఇవ్వడం జరిగింది అర్హులైన నిర్వాసితులకు పట్టా ప్యాకేజీ ఇవ్వాలని 18 సంవత్సరాలు నిండిన అమ్మాయిలకు అబ్బాయిలకు రెండు లక్షలు ఇవ్వాలని అలాగే ఇంటి అడుగుజాగకు డబ్బులు ఇవ్వాలని పెండింగ్ సమస్యలన్నీ పూర్తి చేయాలని ఎమ్మెల్యే,ని కోరడం జరిగింది సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,తో మాట్లాడి ఈనెల 20 లేదా 21 తేదీన నిర్వాసితుల సమస్యల కోసం సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి మిడ్ మానేర్ నిర్వాసితుల పెండింగ్ సమస్యలు తీర్చేలా కృషి చేస్తానని తెలపడం జరిగింది.

# ఐ ఎఫ్ డబ్ల్యూ జే జాతీయ కౌన్సిల్ సభ్యునిగా చుంచు ఐలయ్య

**భీమదేవరపల్లి మండల ప్రతినిధి జూన్ 16 (తెలంగాణ పత్రిక)**



ఐ ఎఫ్ డబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సభ్యునిగా చుంచు ఐలయ్య నవతెలంగాణ విలేఖరి భీమదేవరపల్లి అనే నేను నియామకం అయ్యాను ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( ఐ ఎఫ్ డబ్ల్యూ జె ) అనుబంధ సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్( టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర స్థాయి సమావేశం ఇటీవల హనుమకొండ లో జరిగింది నన్ను ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్( ఐ ఎఫ్ డబ్ల్యూ జే) జాతీయ కౌన్సిల్ సభ్యునిగా నియమించారు ఏపీడబ్ల్యూజేఎఫ్ ఏర్పడిన నాటి నుండి వ్యవస్థాపక సభ్యునిగా కొనసాగుతూ జర్నలిస్టుల సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయడానికి నా వంతు బాధ్యతగా పనిచేస్తున్నాను గతంలో ఏపిడబ్ల్యూజేఎఫ్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా 8 సంవత్సరాలు పనిచేశాను తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా పనిచేస్తున్నాను నాపై నమ్మకంతో ఐ ఎఫ్ డబ్ల్యూ జే జాతీయ కౌన్సిల్ సభ్యునిగా నియమించిన టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య బసవ పున్నయ్య లకు రాష్ట్ర నాయకత్వానికి వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

# వేములవాడ అభివృద్ధికి నూతన దశ

**వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్.**

**రాజన్న ఆలయ విస్తరణ, రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం గత ప్రభుత్వ హామీలపై విమర్శలు.**

**వేములవాడ, జూన్,16, తెలంగాణ పత్రిక.**

వేములవాడ పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.రాజన్న సన్నిధిలో అభివృద్ధికి శ్రీకారం చుట్టాం. ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న రోడ్డు వెడల్పు పనులు ప్రారంభమయ్యాయి. 80 అడుగుల వెడల్పుతో రోడ్డు పనులు కొనసాగుతున్నాయి, అని వెల్లడించారు. రూ. 158 కోట్లతో బహుప్రధాన అభివృద్ధి పనులు. 2023 నవంబర్ 20న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో 8 మంది మంత్రుల సమక్షంలో వేములవాడ అభివృద్ధికి పెద్ద ఎత్తున శంకుస్థాపనలు జరిగినట్లు ఆయన గుర్తుచేశారు. వీటిలో ఆలయ విస్తరణకు 76 కోట్లు,పట్టణ రోడ్డు వెడల్పుకు 47 కోట్లు,అన్నసత్ర నిర్మాణానికి 35 కోట్లు, కేటాయించబడ్డాయి.2024-25 ఆర్థిక సంవత్సరంలో 50 కోట్లు, 2025-26 బడ్జెట్‌లో మరో 100 కోట్లు, కేటాయించబడ్డాయి.ఇది రాజన్న ఆలయంతో పాటు పట్టణ అభివృద్ధిని సమాంతరంగా తీసుకెళ్లే సంకల్పానికి నిదర్శనం, అని అన్నారు.

**శృంగేరి పీఠ సూచనలతో ఆలయ విస్తరణ**

వేములవాడ ఆలయాన్ని 4 ఎకరాల్లో విస్తరించడానికి శృంగేరి పీఠానికి నాలుగుసార్లు వెళ్లి సలహాలు తీసుకున్నాం. శాస్త్రీయంగా, ఆధ్యాత్మికంగా ఈ ప్రాజెక్ట్ ముందుకు వెళ్తోంది," అని వివరించారు.గత ప్రభుత్వంపై విమర్శలు, అభివృద్ధిపై వాస్తవత లేదంటూ ఆరోపణలు.గత ప్రభుత్వ హామీలపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. కేసీఆర్ రాజన్న తంతేల మీద ఇచ్చిన మాటలు నెరవేర్చలేదు. నా లగ్గం ఇక్కడే అయిందని, అత్తగారు కోదురుపాక అని ప్రజలను మభ్యపెట్టారు. 100 కోట్లు తక్షణమే విడుదల చేస్తానని చెప్పినా ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదు, అంటూ ధ్వజమెత్తారు.తెలంగాణ ఏర్పడక ముందు ఆలయం ఎలా ఉందో ఇప్పటికీ అలాగే ఉంది. ఒక్క ఇటుక కూడా పెట్టలేదు. బ్రోచర్లలో మాత్రమే అభివృద్ధిని చూపించారు. 3వ బ్రిడ్జి ఉండకపోయినా వీడియోల్లో చూపించారు, అంటూ ఎద్దేవా చేశారు.భూముల స్వాధీనం నష్టపరిహారం చెల్లింపు,రోడ్డు వెడల్పు కోసం భూములు కోల్పోతున్న వారికి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తున్నామని తెలిపారు.భూములు ఇచ్చిన వారి త్యాగాన్ని



ఎప్పటికీ మర్చిపోం, అన్నారు.వ్యాపారుల అభ్యున్నతికి ప్రభుత్వం అండ.పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా అభివృద్ధి జరుగుతోందని, గత కొన్ని సంవత్సరాలుగా వ్యాపారం చేస్తున్న దుకాణదారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. భక్తులు, పట్టణ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

**రేవంత్ మాటలకు నేడు రూపురేఖలు.**

అనాడు పిసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలకు నేడు అడుగులు పడుతున్నాయి. భవిష్యత్తులో వేములవాడను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తాం,అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# అవినీతికి పాల్పడుతున్న ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలి

**ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా వినతి పత్రం అందజేత**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 16**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో అవినీతి ఇందిరమ్మ గ్రామ కమిటీలను రద్దు చేయాలని అర్హులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని సోమవారం రోజున గంభీరావుపేట ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడే రమేష్ మాజీ మండల అధ్యక్షులు గంటా అశోక్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ పీఎం ఆవాస్ యోజన కింద ప్రతి రాష్ట్రానికి అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మాణం చేపట్టాలని ఉద్దేశంతోనే ప్రతి రాష్ట్రానికి కూడా పెద్ద ఎత్తున ఇండ్ల మంజూరు చేయడం జరిగినది అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ల పేరు మీద లక్షల రూపాయలు దండుకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం లాగే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో నడుస్తూ



ఇందిరమ్మ గ్రామ కమిటీలను నియమించారు ఈ గ్రామ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుండి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తూ కొన్ని ప్రార్థన మందిరాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నారు మండలంలో గరీబోళ్లు లేరా నిజమైన అర్హులు లేరా అర్హులను ఎందుకు గుర్తించలేకపోతున్నారని ఇందిరమ్మ ఇండ్లలో జరిగినటువంటి అవకతవకలను వెంటనే గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా గతంలో ట్రాక్టర్ ఇసుక 3,500 ఇస్తే ఇప్పుడు ఈ ప్రభుత్వము అర్హులకు పది ట్రాక్టర్ల ఉచితంగా ఇసుక ఇస్తామని చెప్పి ఒక్కో ట్రిప్పుకు 4000 రూపాయలు దండుకుంటున్నారు వీటన్నిటి మీద ప్రభుత్వ



యంత్రాంగం ఒక సమీక్ష నిర్వహించి నిజమేనా అర్హులని ఎంపిక చేసి అవినీతికి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో తెలియజేస్తూ వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వాజిది హుస్సేన్, సీనియర్ నాయకులు దేవేందర్ గౌడ్, డాక్టర్ సత్యనారాయణ గౌడ్, మల్లేష్, విగ్నేష్ ,దేవేందర్, నరసింహులు, పుల్యా శ్రీనివాస్, ప్రశాంత్, తోక స్వామి, దుర్గేష్, శ్రీధర్, దేవేందర్ యాదవ్, భాస్కర్, రాజేష్, నర్సింలు, శ్రీధర్ ప్రశాంత్ రావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# దేవాలయ 14వ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు...

**కరీంనగర్ టౌన్, జూన్ 16(తెలంగాణ పత్రిక)**

తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖఆంజనేయస్వామి, శ్రీరామ సాయి, శ్రీ సంతాన నాగేంద్ర స్వామి దేవాలయ 14వ వార్షికోత్సవ వేడుకలను 18 వ తేదీ బుధవారం రోజున అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమం , అన్న ప్రసాద వితరణ చేపట్టనున్నట్లు ఆలయ అధ్యక్షులు చిందం నరసయ్య తెలిపారు. శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలకు అశేష సంఖ్యలో తరలి వచ్చే భక్తుల కోసం ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంతో విశిష్టత, ప్రాముఖ్యత కలిగిన శ్రీ వెంకటేశ్వర కాలనీ శ్రీ పంచముఖఆంజనేయస్వామి .సమస్త భక్తుల పాలిట కొంగు బంగారం మారి శుభప్రదుడు గా నిలిచారు. ప్రధానంగా శ్రీరామ భక్తుడైన ఆంజనేయ స్వామి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మనకు ఎక్కువ భయం వేసిన ఏదైనా జరిగిన వెంటనే శ్రీ ఆంజనేయం, ప్రసన్న ఆంజనేయం అంటూ హనుమంతుని తలుచుకుంటాం. అంజన్నను స్మరిస్తే సకల, భూత , ప్రేత, పిశాచ భయాలు తొలగిపోతాయి. ముఖ్యంగా శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామినీ కొలిచేవారికి శివ, విష్ణు ఇంద్రు దేవతలను ఆరాధించిన ఫలితం దక్కుతుంది. ఎంతో



విశిష్టత కలిగిన శ్రీ పంచముఖ ఆంజనేయస్వామినీ నిష్ఠతో ఆరాధిస్తే అన్ని వ్యాధులు, పీడలు , బాధలు తొలగిపోతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు. పంచముఖాలలో ఉండే స్వామివారి ముఖానికి ఒక్కో గుణం ఉంటుంది. అయితే హనుమంతుడు ప్రధాన ముఖంగా ఉంటుంది. ఈ ముఖాన్ని చూస్తే ఇష్ట సిద్ధి కలుగుతుంది. నృసింహుహ ముఖం అభీష్ట సిద్ధి కలుగుతుంది. సమస్త కష్టాలను నాశనం చేసే శక్తి ఉంటుంది. కుడివైపు చివరన ఉండే వరాహ ముఖం దాన ప్రవృత్తిని, ఎడమవైపు చివరన ఉండే హయగ్రీవముఖం సర్వవిద్యలను కలుగజేస్తాయి. అందుకే పంచముఖ ఆంజనేయస్వామి దర్శనం అన్ని విధాల శుభమని పురాణాలు చెబుతున్నాయి. అలాగే శ్రీ పంచ ముఖ హనుమాన్ కి ఉన్న 10 చేతుల్లోని ఆయుధాలు భక్తులను సదా రక్షిస్తాయి. నాలుగు దిక్కులతో పాటు పైనుంచి వచ్చే విపత్తుల నుంచి భక్తులను కాపాడేందుకు స్వామి పంచముఖంగా దర్శనమిస్తారు. అందుకే శ్రీ వెంకటేశ్వర కాలనీలోని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి శుభప్రదుడుగా ,భక్తుల పాలిట కొంగు బంగారం గా నిలిచారు. అలాగే శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో కొలువుదీరిన శ్రీ పట్టాభి సీత రామచంద్రస్వామి, శ్రీ ఆదిత్యాది నవగ్రహ అధిపతి దేవతలు (సతీ సమేత నవగ్రహది దేవతలు) , శ్రీ శివాలయం, శ్రీ సంతాన నాగేంద్ర స్వామి (శ్రీ సుబ్రహ్మణ్యస్వామి), శ్రీ సాయిబాబాలను దర్శించుకోవడానికి నిత్యం ఎంతోమంది భక్తులు తరలి వస్తుండడంతో, ఇక్కడి ప్రాంతం ధార్మిక, ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతుంది. వేద పండితులు శ్రీ తిరునగిరి వెంకటాద్రి స్వామి, శ్రీ తిరునగిరి చక్రధర స్వామి ల ఆధ్వర్యంలో బుధవారం రోజున జరిగే వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు ప్రత్యేక పూజ, హోమ, అభిషేక కార్యక్రమాల్లో సమస్త భక్తులు పాల్గొని , తీర్థ అన్నప్రసాద లను స్వీకరించాలని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య విజ్ఞప్తి చేశారు.

# అంగన్వాడీ లో సామూహిక అక్షరాభ్యాసం

**వనపర్తిజిల్లా,చిన్నంబావి మండల తెలంగాణపత్రిక తేదీ జూన్16:**



అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా చిన్నంబావి మండలం చిన్న దగడ సెక్టార్ పరిధిలోని కొప్పునూర్ గ్రామంలో అంగన్వాడీ సెంటర్-3 పాఠశాలలో అంగన్వాడీ టీచర్లు సామూహిక అక్షరాబ్యాసం నిర్వహించారు రెండున్నర సంవత్సరాల నుంచి మూడు సంవత్సరాల వయస్సు గల పలువురు చిన్నారులకు వారి తల్లుల ఆధ్వర్యంలో అక్షరాలు దిద్దించారు. గ్రామంలోని ప్రతి తల్లిదండ్రులు రెండున్నర సంవత్సరాల నుంచి మూడు సంవత్సరాల వయస్సు గల పిల్లలను అంగన్వాడీ పాఠశాలకు పంపాలని ప్రయివేట్ పాఠశాలకు ధీటుగా ఇక్కడ పిల్లలకు మంచి భోదనతో పాటు వస్తువుల ప్రదర్శన, ఆట పాటలు నేర్పిస్తామని,మంచి పౌష్టికాహారం ఇస్తామని,ఐదేళ్లు పూర్తి అయితే అంగన్వాడీ నుంచి ఫ్రీ స్కూల్ సర్టిఫికెట్ అందచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు లక్ష్మి,డి.మణెమ్మ, ఖాజాభాను, ఎల్.మణెమ్మ, విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ని కలిసిన తెలంగాణ ముదిరాజ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 16 (తెలంగాణ పత్రిక)**



కొత్తగా యువజన, క్రీడలు, మత్స్యశాఖ మంత్రి పదవి చేపట్టిన వాకిటి శ్రీహరి ముదిరాజ్ ని తెలంగాణ ముదిరాజ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్(టిఎం జిఈఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. జంగయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ముదిరాజ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ కి సంబంధించిన సమస్యలను తీర్చడానికి సహకరిస్తాను అని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.జంగయ్య ముదిరాజ్,ఉపాధ్యక్షులు ధన్రాజ్ ముదిరాజ్,ట్రెజరర్ మహేశ్వర్ ముదిరాజ్,జాయింట్ సెక్రటరీ విష్ణువర్ధన్ ముదిరాజ్,కార్యవర్గ సభ్యులు బండారి ప్రసాద్ ముదిరాజ్,శివ ముదిరాజ్,వెంకటేష్ ముదిరాజ్,అశ్విన్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలసి రాజన్న ను దర్శించుకున్న ఎస్సి ఎస్టీ సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్



**వేములవాడ, జూన్,16, తెలంగాణ పత్రిక.**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తో పాటు వేములవాడ ఎమ్మెల్యే ప్రభు త్వ విప్ ఆది శ్రీనివాస్ రాజన్నను దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికినారు.స్వామి వారికి కోడెమొక్కు చెల్లించుకొన్న అనంతరం స్వామి వారికి అభిషేకం నిర్వహించారు.కల్యాణ మండపం లో మంత్రి ,విప్ లకు ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వదించిన అనంతరం ఆలయ ఈఓ రాధ బాయ్ శేష్ వస్త్రం అందించి లడ్డుప్రసాదం తో పాటుగా స్వామి వారి చిత్రపటం ను అందజేశారు.

## బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో తిప్పాపురంలో వికసిత భారత్ సంకల్ప సభ



**వేములవాడ, జూన్, 16, తెలంగాణ పత్రిక.**

బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో వికసిత భారత్ సంకల్ప సభ తిప్పాపురం లొ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ 11 ఏళ్ల మోడీ పాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూనే రైతాంగ అభివృద్ధి మరియు డిజిటల్ భారత్ వైపు ముందుకు తీసుకెళ్లడం ప్రసాద్ పథకం ద్వారా త్వరలో రాజన్న ఆలయ అభివృద్ధికి నిధులు కూడా మంజూరు చేయడం జరుగుతుంది మొన్నటికి మొన్న దేశ రక్షణ కొరకు మహిళల్ని సైతం ఆపరేషన్ సింధూరం ద్వారా నారి శక్తిని ప్రపంచానికి తెలియజేయడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మార్త సత్తయ్య మాట్లాడుతూ 11 సంవత్సరాల లో మోడీ గారి పాలనలో దేశం ఎన్నో విధాల అభివృద్ధి చెందింది ప్రజలందరికీ కూడా సంక్షేమ ఫలాలు అందాయని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తిప్పాపురం వార్డ్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## నూతన కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు.



**సంగారెడ్డి జూన్ 16 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన పి ప్రావీణను సంగారెడ్డి పట్టణ 9 వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు, లాడే బాలు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ను కలిసి పుస్తకాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు రాలేదని మనస్తాపంతో ఆత్మహత్యాయత్నం





**వర్ధన్నపేట, జూన్ 16 (తెలంగాణ పత్రిక)**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని పర్వతగిరి మండలం చెరువు కొమ్ము తండా లో ఇందిరమ్మ ఇల్లు రాలేదని దారవత్ సుమన్ తండ్రి ధర్మ అనే వ్యక్తి గ్రామంలోని మంచినీటి వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటా నని దాదాపు మూడు గంటల పాటు నిరసన తెలిపాడు. గతంలో తన ఇల్లు కాలిపోయిందని, తనకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కోరాడు. విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కడికి చేరి అతని నీ కిందికి దించి సముదాయించి నచ్చ చెప్పారు. స్థానికుల సమాచారం గత ప్రభుత్వం లో డబల్ బెడ్ రామ్ ఇల్లు ఇవ్వగా బెడ్ లెవెల్ వరకు నిర్మాణం పూర్తి చేశాడు అదే బెడ్ పై ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ చేయాలని నిరసన చేయడం మండల వ్యాప్తంగా చర్చనీ అంశంగా మారింది.

## పాఠశాలలో యోగావాక్ కార్యక్రమం.



**పోతంగల్ తెలంగాణ పత్రిక జూన్16.**

యోగ దశాబ్దిత్వంలో భాగంగా 21 రోజు సోమవారం నాడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పోతంగల్ గ్రామంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో యోగవాక్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థులతో వీధుల గుండా తిరుగుతూ యోగ వాక్ పై నినాదాలు చేస్తూ గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ మీడియం ప్రధానోపాధ్యాయురాలు విమల, ఆయుర్వేదిక్ డాక్టర్ రాధిక సూపర్వైజర్లు సుజాత సావిత్రి యోగ ఇన్స్ట్రక్టర్లు సతీష్ గౌడ్, జ్యోతి ఆశ వర్కర్లు, పాఠశాల ఉధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు..

## పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా నూరూ శాతం మొక్కలు నాటాలి.

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



**నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జూన్ 16 తెలంగాణ పత్రిక**

జిల్లాలో పచ్చదనం పెంపొందించేందుకు వన మహోత్సవంలో భాగంగా ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన వన మహోత్సవం జిల్లా స్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వన మహోత్సవంలో భాగంగా జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో విరివిగా పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది జిల్లాలో మొత్తం 69,55,268 మొక్కల నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ఇప్పటికే అన్ని శాఖలకు టార్గెట్లు కేటాయించామని, ప్రతి శాఖ లక్ష్యం మేరకు మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ హాస్పిటల్లు, పాఠశాలలు, కార్యాలయాలు, రహదారుల ఇరువైపులా, ఇరిగేషన్ కాలువల వెంబడి ఖాళీ ప్రదేశాలను గుర్తించి విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలు నాటేందుకు ముందస్తు చర్యలు తీసుకొని, సమీప నర్సరీల నుంచి అవసరమైన మొక్కలు సమకూర్చుకోవాలి అన్నారు. నాటిన ప్రతి మొక్కకు కంచె లేదా ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి వారం బుధవారం, శుక్రవారం రోజుల్లో మన ఊరూ - మన పచ్చదనం ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో భాగంగా 8089 ఇళ్లకు ఆమోదం లభించిందని తెలిపారు. త్వరితగతిన మార్కౌట్ పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు వందశాతం యూనిఫాంలు పంపిణీ చేయాలని, ప్రతి విద్యార్థి యూనిఫాంలోనే స్కూల్కి హాజరు కావాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, డ్రై డే యాక్టివిటీలు నిరంతరం చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, జిల్లా అటవీ సంరక్షణ అధికారి నాగిని బాను, ఆర్డీఓ రత్న కళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ శుభ కార్యాలయంలో పాల్గొనీ ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు దాసరి శ్రీను



**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 16)**

నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామంలో జరిగిన రామయ్య గౌతమి దంపతుల ఆహ్వానం మేరకు వారి కుమారుల వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను తో పాటు రిటైర్డ్ ఉపాధ్యాయులు మంగయ్య కరాటే వేణు నూకమల్ల శ్రీను కుమ్మరి ఎల్లయ్య కుమ్మరి రామయ్య తదితరులు పాల్గొన్నారు.నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామంలో జరిగిన రామయ్య గౌతమి దంపతుల ఆహ్వానం మేరకు వారి కుమారుల వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను తో పాటు రిటైర్డ్ ఉపాధ్యాయులు మంగయ్య కరాటే వేణు నూకమల్ల శ్రీను కుమ్మరి ఎల్లయ్య కుమ్మరి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ విల్ విజిట్ వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు.



**కోదాడ : జూన్ 16 ( తెలంగాణ పత్రిక ప్రతినిది )**

ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గుడ్ విల్ విజిట్ వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్స్ కోదాడ వారి ఆధ్వర్యంలో భాగంగా హుజూర్నగర్ రోడ్ సూర్య ల్యాబ్ ఎదురుగా ఉన్నటువంటి కె సి గుప్తా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం క్లబ్ కోశాధికారి శ్రీకాకుళపు బ్రహ్మానందం సహాయంతో ఐఎన్ పి రామకృష్ణ సమక్షంలో అజాద్ నగర్ ప్రైమరీ ఎం.ఆర్.సి స్కూల్ కు వాటర్ ట్యాంక్ ను బహుకరించారు. అనంతరం స్కూల్ లో ఉన్న పేద విద్యార్థులకు క్లబ్ ఉపాధ్యక్షులు మట్టపల్లి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆర్థిక సహాయం చేశారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ కార్యాలయం ఎదుట ఉచిత షుగర్ పరీక్షల క్యాంపును ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే శనగల రాధాకృష్ణ ఆశ్రమం లో మనోవికులాంగులకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అధ్యక్షులు స్వామి పుల్లయ్య, కార్యదర్శి తోట రమేష్ బాబు, కోశాధికారి శ్రీకాకుళ బ్రహ్మానందం, ఉపాధ్యక్షుడు మట్టపల్లి శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు బొడ్ల మదన్, మోహన్, ఎం. లింగయ్య, ఎస్. నర్సిహ్మారావు, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వి. వెంకట గురుమూర్తి, ఐపీసీ లు చల్ల విజయ్ శేఖర్, వంగవీటి లోకేష్, జెడ్ సి. వంగవీటి లోకేష్, ఆర్ సి. బెలిదె భరత్, ఆర్ ఎస్ బి. సైదారావు, డిపిఓ. బండారు శ్రీనివాస్ రావు, డిస్టిక్ ఇన్చార్జ్ చల్లా లక్ష్మీ నర్సయ్య,రాయపూడి వెంకటనారాయణ తదితరులు సభ్యులు పెద్దలు పాల్గొన్నారు.

## ఫిర్యాది సమస్య తక్షణ పరిష్కారానికి యస్.హెచ్.ఓ లకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్

**ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదిదారుల నుండి ఫిర్యాదుల స్వీకరించిన..**



**సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక )జూన్ 16**

ఈ రోజు తేది: 16.06.2025 సోమవారం నాడు సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ గారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను ఓపిగకగా విని, వారి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాది సమస్య తక్షణ పరిష్కారం కోసం సంబంధిత యస్.హెచ్.ఓ. లకు ఫోన్ ద్వారా మాట్లాడి, వారి సమస్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. చట్టప్రకారం కేసులను పరిష్కరించాల్సిందిగా యస్.హెచ్.ఓ. లకు సూచనలు చేయడం జరిగింది. జిల్లా ప్రజలు తమ సమస్యకు పరిష్కారం దొరకని సందర్భంలో నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా స్వచ్ఛంధంగా జిల్లా పోలీసు కార్యాలయ సేవలను వినియోగించుకోవాలని, సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించేందుకు, పోలీసు శాఖ ప్రజలకు మరింత దగ్గరయ్యేలా ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలసిందిగా ఎస్పీ గారు సూచించారు.

## స్వర్గీయ కంచ కట్టయ్య యాది సభలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య






**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 16 (తెలంగాణ పత్రిక)**

సైన్స్ మనిషి స్వర్గీయ కంచ కట్టయ్య యాది సభ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.సోమవారం రోజు వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో కంచ కట్టయ్య యాది సభను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీర్ల అయిలయ్య పాల్గొని కంచ అయిలయ్య తో కలసి,కంచ కట్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఏర్పటు చేసిన సభలో పాల్గొన్నారు.కంచ కట్టయ్య రాసిన నేను హిందువునా అనే పుస్తకం రాష్ట్రంతో పాటు దేశంలో ఒక చర్చగా మారిందని, కంచ కట్టయ్య,కంచ అయిలయ్య ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడుతరని అన్నారు.మూఢ నమ్మకాలు వద్దు సైన్స్ ముద్దు అనే దిశగా ప్రయాణించి అందరికి ఆదర్శంగా ఉన్నారని పేర్కొన్నారు.విద్యార్థుల కోసం ఆయన పేరు మీద పాటశాలను ఏర్పాటు చేసి ఎంతో మంది విద్యార్థులకు సైన్స్ పైన,ఇంగ్లీషు పైన మంచి అవగాహన కల్పించి ఉన్నత స్థాయి కి తీసుకొని వెళ్ళటం చాలా గొప్పగా ఉందన్నారు.ఈ సందర్భంలో కంచ కట్టయ్య మరణించడం చాలా బాధాకరమన్నారు.కంచ కట్టయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## నూతన కలెక్టర్ ను కలిసిన రాష్ట్ర సహకార్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,

**రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్**



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 16:**

ఇటీవల నిజామాబాద్ జిల్లాకు నూతనంగా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన టీ.వినయ్ కృష్ణ రెడ్డిని ఈ రోజు కలెక్టర్ కార్యాలయం నందు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది.వీరితో పాటు,రాష్ట్ర ఎన్ఎస్ యూఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్,సిరికొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవి,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి,కౌశిక్ పాల్గొన్నారు.

## కరీంనగర్ ప్రభుత్వ వైద్య వృత్తిలో అత్యున్నత ఘనత జనరల్ సర్జన్ వైద్య సేవలు

**డా.జితేందర్ కు ఉత్తమ బెస్ట్ డాక్టర్ అవార్డ్**




**కొడిమ్యాల, జూన్ 16.తెలంగాణ పత్రిక**

కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన డాక్టర్ పర్లపల్లి జితేందర్ కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్య వృత్తిలో ఉంటూ 10 సంవత్సరాలనుండి దాదాపు 6000 కు పైగా సర్జరీలు విజయవంతంగా పూర్తి చేసి ఎంతో మంది ప్రాణాలను కాపాడినందుకు గవర్నమెంట్ ఆసుపత్రి వారి తరుపున అత్యున్నత ఘనత కనబరచిన సర్జన్ డా,,పి. జితేంధర్ జనరల్ సర్జన్ వైద్య సేవలు గుర్తించి ఆదివారం హైదరాబాద్ లో సుమన్ టివి సంస్థ ఆధ్వర్యంలో ప్రకటించారు.కరీంనగర్ జిల్లా కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో జనరల్ సర్జన్ అసోసియేట్ ప్రొఫెసర్ గా వైద్య రంగంలో నిరుపమాన వైద్య సేవలు అందించినందుకు ఆదివారం హైదరాబాదులో సుమన్ టీవీ ఛానల్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో.డా. పర్లపల్లి జితేందర్ కు బెస్ట్ డాక్టర్ అవార్డ్ సుమన్ టి వి సంస్థ ప్రకటించింది.ది బెస్ట్ డాక్టర్ అవార్డును ఎం ఎల్ సి అద్దంకి దయాకర్ చేతుల మీదుగా అందుకున్నారు.కొడిమ్యాల గ్రామానికి చెందిన డా. పి. జితేంధర్ ను కొడిమ్యాల గ్రామ ప్రజలు మండలప్రజలు, నాయకులు. వివిధ సంస్థలు హృదయపూర్వక అభినందనలు తెలియ చేశారు.

## ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు.

**కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి -**




**కోదాడ : జూన్ 16 ( తెలంగాణ పత్రిక ప్రతినిది )**

కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి జన్మదినం పురస్కరించుకొని ముందుగా సోమవారం నాడు కోదాడ క్యాంపు కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించి, స్వీట్స్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి, యం యస్ విద్యా సంస్థల సీ ఈ వో యస్ యస్ రావు.ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, పద్మావతి ఆధ్వర్యంలో నియోజక వర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుందని అన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, వేగంగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు ఆదేశాలు**



**నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జూన్ 16 తెలంగాణ పత్రిక**

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పూర్తిగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల స్థితిపై శాఖల వారీగా సమీక్షించారు. అలాగే వానకాలం నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో శానిటేషన్ చర్యల అమలులో ఎటువంటి నిర్లక్ష్యం జరగకూడదన్నారు. రైతులకు విత్తనాలు, ఎరువుల సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని అన్ని శాఖలూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరం: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జూన్ 16 తెలంగాణ పత్రిక**

నిర్మల్ జిల్లా కలెక్టరుగా అభిలాష అభినవ్ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అధికారుల సమక్షంలో కలెక్టర్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలన్నారు. ప్రజలకు ప్రభావవంతమైన సేవలందించడమే మన లక్ష్యంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల కోసమే ఉచిత వైద్య శిబిరాలు



**ములుగు (మంగపేట) జూన్16 (తెలంగాణ పత్రిక)**

ములుగు జిల్లాలో నిరుపేదల కోసమే ఉచిత మెగా వైద్య శిబి రాలు ఏర్పాటు చేస్తున్నట్లు బి ఆర్ ఎస్ ములుగు నియో జకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలో భూక్య జంపన్నఆధ్వర్యంలో జంపన్న ఆఫీస్ యందు 18వ విడతలో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ వైద్య శిబి రానికి వివిధ మండలాల నుండి వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు హాజరు అయ్యి కంటి లోపాలను పరీక్షించుకున్నారు.. దాదాపు 231 మంది ప్రజలు ఓపి చూపించుకోగా అందులో 55 మంది ప్రజలు కంటి ఆపరేషన్ కు ఎంపిక అయ్యారు.. వారికి ఆపరేషన్ నిమిత్తం హైదరాబాదులోని శంకర కంటి హాస్పటల్ కు పంపడం జరిగింది..అలాగే ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలు భూక్య జంపన్న ని కొనియాడుతూ నిండు మనసుతో ఆశీర్వదిం చారు.భూక్య జంపన్న మాట్లాడుతూ నిరుపేదలకు ఇలాంటి క్యాంపు ల ద్వారా ఉచిత వైద్యం అందించడం నాకు ఎంతో మనశ్శాంతిని ఇచ్చింది. అలాగే ఈ పెద్దల ఆశీర్వాదం నాకు ఎల్లప్పుడూ ఉండేలా కోరుకుంటున్నానని అన్నారు. తదు పరి క్యాంపులు మండలాలలో త్వరలోనే నిర్వహిస్తామని తెలియజేశారు..

## హెగ్డోలిలో రచ్చబండ కార్యక్రమం.



**పోతంగల్ తెలంగాణ పత్రిక జూన్ 16.**

బాన్సువాడ నియోజకవర్గంలోని పోతంగల్ మండల పరిధిలోని హెగ్డోలి గ్రామంలో ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో రైతులతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఓబీసీ మోర్చ కన్వీనర్ నాగం సాయిలు మాట్లాడుతూ.... ప్రధానమంత్రి 11 సంవత్సరాల్లో ఎన్నో కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కిసాన్ సమ్మాన్ నిధి యోజన ద్వారా 6000 రూపాయలు సంవత్సరానికి పెట్టుబడి కొరకు ఇస్తున్నారని గుర్తు చేశారు. ఎరువుల పైన సబ్సిడీ ఇస్తూ రైతులకు మంచి గిట్టు బాటు ధర కల్పింస్తున్నారని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.ఈ కార్య క్రమంలో బాన్సువాడ నియోజకవర్గ ఓబీసీ మోర్చా కన్వీనర్ నాగం సాయిలు పోతంగల్ మండల అధ్యక్షులు కల్లూరి హనుమాండ్లు(భజరంగ్) సీనియర్ నాయ కులు వెంకటేశ్వర్లు శంకర్, వెంకట్, రామ్ పటేల్ రైతులు పాల్గొన్నారు....

# వ్యాయామం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం .

**వ్యాయామం శక్తిని పెంచుతుంది.**

**దశల వారిగా ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించి**

**ఇచ్చే బాధ్యత మాది .మంత్రి ధనసరసీతక్క.**





**ఏటూరునాగారం(ములుగు) జూన్16 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు, ఆందోళనలనునివారించవచ్చనీ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని తోపు కుంట లో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ సెంటర్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లా కేంద్రం లో రెండు ఓపెన్ జిమ్ సెంటర్లు లు ఉన్నాయని జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని, ఆత్మగౌరవాన్ని మెరుగుపరుస్తుందని, వ్యాయామం అధిక బరువు పెరగకుండా నిరోధించడంలో, బరువు తగ్గకుండా ఉండటానికిసహాయపడుతుందని అన్నారు.ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు పొంది డబ్బు సంపాదించడమే ముఖ్యం కాదని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ప్రతి మండలంలో ఒక జిమ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా లో ఇళ్లు లేని నిరుపేదలకు మొదటి విడత గా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందచేయడం జరిగినదని అన్నారు. ఇళ్ళు లేని నిరుపేదలు ఆందోళన చెందవద్దనీ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవారికి సొంత ఇంటి నిర్మాణం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని,రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల మంజూరు నిర్మాణాలుకొనసాగుతున్నాయని, దశలవారీగా ప్రతి ఒక్కరికి సొంత ఇంటిని నిర్మించి ఇవ్వడం కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి సీతక్క తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంక్షేమ పథకాలు సన్న బియ్యం, రైతు బంధు, రైతు భరోసా, బోనస్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, తదితర పేదల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి.

**ప్రజావాణి ఫిర్యాదులు- 63.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**







**ఏటూరునాగారం(ములుగు)జూన్16 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు.ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 63 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 30, భూ సమస్యలు 17, ఉపాధి కల్పనకు 06, పెన్షన్ 01, ఇతర శాఖలకు సంబంధించినవి 09 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ఎంపిఒ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను పర్యవేక్షించిన ప్రణవ్.

**- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రణవ్..**

**- ధర్మరాజ్ పల్లి గ్రామంలో లబ్ధిదారుల సంతోషం,భావోద్వేగం.**

**- ప్రతీ గడపకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు..**





**హుజురాబాద్ జూన్ 16 (తెలంగాణ పత్రిక)**

పదేళ్ల తర్వాత గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదింటి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని,అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం నాడు హుజురాబాద్ మండల పరిధిలోని పెద్దపాపయ్యపల్లి గ్రామంలో 27 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా 20 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేశారు.తదుపరి పైలెట్ ప్రాజెక్టుగా ధర్మరాజ్ పల్లిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు.ఇళ్లను పరిశీలిస్తున్న క్రమంలో లబ్ధిదారులు ఒకింత భావోద్వేగానికి గురయ్యారు.పదేళ్లుగా గుడిసేలో నివసిస్తూ వర్షాకాలంలో అనేక ఇబ్బందులు పడ్డామని ఇప్పుడు ప్రభుత్వం ఇళ్ళు ఇచ్చి ఆదుకుందని అన్నారు.గతంలో పెద్ద పాపయ్యపల్లి గ్రామంలో గుండేటి సరిత అనే మహిళ ఇళ్లు అకాల వర్షానికి కూలగా ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని మాట ఇవ్వగా ఇచ్చిన మాట ప్రకారం పట్టాను అందజేశారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని గ్రామానికి 98 ఇళ్లు మంజూరు చేసి రెండవ విడత డబ్బులు కూడా లబ్ధిదారుల ఖాతాలో జమ చేశామని ఇది కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారి పట్ల ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు.పదేళ్లుగా ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వని వారు ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు.భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ప్రవేశపెట్టే ఏ పథకం అయినా ప్రజలకు చేరువలో తీసుకొస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల నాయకులు,గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆఫ్ భువనగిరి వారి సేవలు అభినందనీయం

**వాసవియన్ గార్లపాటి సంతోష్ కుమార్**



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 16 (తెలంగాణ పత్రిక)**

వాసవి క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ వారి క్యాలెండర్ కార్యక్రమాలు నిర్వహించుటలో వాసవి క్లబ్ ఆఫ్ భువనగిరి ముందంజలో ఉందని వాసవియన్ గోల్డెన్ స్టార్ గార్లపాటి సంతోష్ కుమార్ అన్నారు.సోమవారం భువనగిరి పట్టణ శివారులోని శబరి నగర్ లోని అయ్యప్ప స్వామి ఆలయంలో గరుకు స్థంభం ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.డాన్ టు డస్క్ ప్రోగ్రాంలో భాగంగా" సేవ సౌరబాలు " వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాను సారంగా క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ లో భాగంగా 1 గరుకు స్థంభం ప్రతిష్టాపన 2 వెల్కమ్ బోర్డు 3 నిప్పిడ్ కిట్ 4 గొడుగు (చెప్పులు కుట్టే వారికి) 5 రైతుకు ( పాల కాన్) 6.మూడు కే సి జి యఫ్ ( 3 మూడు ఐకాన్ టికెట్స్ ) కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా వాసవియన్ గోల్డెన్ స్టార్ మిరియాల వెంకటేశ్వర్లు,మరో గౌరవ అతిథి వాసవియన్ కే సి జి ఎఫ్ పసుమర్తి శ్రీనివాస్ భువనగిరి వాసవి క్లబ్ అధ్యక్షుడు జీడిగం లక్ష్మయ్య , కార్యదర్శి సుగ్గుల చంద్రశేఖర్ కోశాధికారి కొడితాల కరుణాసాగర్ ,వాసవియన్ మంచాల ప్రభాకర్ ఐపిసి,వి యన్ తాటిపల్లి రవీందర్ ఆర్ సి వాసవియన్ పోకల సోమన్న ,జోన్ చైర్మన్ గార్లపాటి నాగరాజు ఆర్ ఎస్, చేన్నసాయి కుమార్ రేస్,వైస్ ప్రెసిడెంట్ పద్మాల ప్రభాకర్,సోమ బనారస్ , బల్లి సోమశేఖర్,బుస రమేష్ , అవార్ నాగేందర్,నాగిళ్ల సంతోష్ ,పబ్బ వెంకట రామకృష్ణ ,సోమ కృష్ణమూర్తి ,చంద్రాల సత్యనారాయణ మరియు సముద్రాల సాయి వివేక్ మరియు ఆలయ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోశాల ఇన్చార్జి చీకటిమల్ల రాములు గురు స్వామి,క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ల వ్యవస్థాపకుడు, స్వాతంత్ర సమరయోధుడు కె సి గుప్తా విగ్రహానికి ఘన నివాళి.

**వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుళ్ళ రామకృష్ణ -**



**కోదాడ : జూన్ 16 ( తెలంగాణ పత్రిక ప్రతినిది )**

వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో కోదాడ లోని కె సి గుప్తా విగ్రహానికి వాసవి క్లబ్ ల ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుళ్ల రామకృష్ణ ,వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు లు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రామకృష్ణ మాట్లాడుతూ వాసవి క్లబ్ ల వ్యవస్థాపకుడు మరియు స్వాతంత్ర సమరయోధుడు కె సి గుప్తా అని ఆ మహనీయుని ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సెక్రెటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఐ ఈ సీ వంగవీటి వెంకట గురుమూర్తి,ఆర్ సి బెలిదే భరత్ కుమార్, ఐపీసి లు జగిని ప్రసాద్, చల్లా విజయ శేఖర్, వంగవీటి లోకేష్, డి ఐ చల్లా లక్ష్మీనరసయ్య, డిపిఓ ఇమ్మడి సతీష్ బాబు,జడ్ సి వంగవీటి నాగరాజు,ఆర్ యస్ బోనాల సైదారావు,ఉపాధ్యక్షులు చిత్తలూరి బాస్కర్, గుడుగుంట్ల సాయి,ఆర్య వైశ్య నాయకులు రాయపూడి వెంకటనారాయణ, చల్లా అశోక్,పలువురు వాసవి యూత్ క్లబ్ అధికారులు, వాసవి సీనియర్ సిటిజన్ అధికారులు,పలువురు వాసవి సభ్యులు పాల్గొన్నారు.

# ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రవేశాలకు విద్యార్థులకు ఆహ్వానం




**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 16 (తెలంగాణ పత్రిక)**
ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో 2025 సంవత్సరం ప్రవేశానికి సంబంధించిన దోస్త్ వివరాలను ప్రధానాచార్యులు ప్రొఫెసర్ రాజారాం పత్రికా ప్రకటన ద్వారా తెలియచేశారు.ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కళాశాల అభివృద్ధి కి సహాయ సహకారాలు అందిస్తున్నారనీ,స్కాలర్ షిప్ వంటి సౌకర్యాలు ఇచ్చే విషయంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందనే విషయాన్ని విద్యార్థులు,ప్రజలు గుర్తించాలని ప్రిన్సిపాల్ విజ్ఞప్తి చేశారు. కళాశాలలో డిగ్రీ కోర్సులు ఎంపీసీ, ఎంపీసీఎస్,బిజెడ్ సి,డైరీసైన్స్,బి.కామ్( సి ఏ),బి.ఏ గ్రూపుల్లో నిర్వహించబడతాయని ఆయన తెలియజేశారు.కంప్యూటర్ ల్యాబ్ వంటి సౌకర్యాలతో పాటు పీహెచ్డీ కలిగి,15,20 ఏళ్ళ అనుభవం కలిగిన అధ్యాపకుల సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు.ఆన్ లైన్ డిగ్రీ ప్రవేశాలకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఈనెల 19 చివరి తేదీ గా గుర్తించాలన్నారు.మీసేవా కేంద్రాల్లో గానీ,ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో గానీ రిజిస్టర్ చేసుకోవచ్చు అని తెలియచేశారు.రిజిస్ట్రేషన్ కొరకు కావాల్సినవి ఆధార్ కార్డు,ఎస్ఎస్సి మెమో,ఇంటర్ మెమో,కలర్ ఫొటో, నూతన ఆదాయ ధృవీకరణ పత్రం,ఆధార్ నంబర్ తో జత చేసిన ఫోన్.విద్యార్థులు పై విషయాలను గమనించి కళాశాల ఎంపికలో ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు మొదటి ప్రాధాన్యత ఇవ్వవలసిందిగా ప్రిన్సిపాల్ సూచించారు.

# జొన్నల పైసల్ రైతుల ఖాతాలో పడేదేప్పుడు అని రైతుల ఆవేదన.



**తెలంగాణ పత్రిక జూన్ 16**
రాయికొడ్ రైతులు పండించిన జొన్నలను సీసీఐకి వేయడం జరిగింది. సకాలంలో రైతుల ఖాతాల్లో డబ్బులు రాకపోవడంతో రైతులు ఆవేదం చెందుతున్నారు.. డబ్బులు లేక పంట సాగు చేయడానికి ఎరువు సంచులు విత్తనాలు తెచ్చుకోవడానికి డబ్బులు లేక చాలా ఇబ్బంది అవుతుందని రైతులు ప్రభుత్వం వెంటనే రైతుల డబ్బులు వేయాలని తెలంగాణ పత్రిక ద్వారా ఆవేదన చెప్పడం జరిగింది.

# భీమ్ ఆర్మీ అసెంబ్లీ అధ్యక్షుడుగా భగత్ ప్రవీణ్




**తెలంగాణ పత్రిక- బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ- జూన్ 16 :-**
అదిలాబాద్ జిల్లా కేంద్రంలో భీమ్ ఆర్మీ కార్యాలయం యందు అదిలాబాద్ జిల్లా భీమార్మీ అధ్యక్షులు షేక్ షకీల్ భగత్ ప్రవీణ్ కి నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా భగత్ ప్రవీణ్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షనే ధ్యేయంగా ఆజాద్ చంద్రశేఖర్ స్థాపించినటువంటి భీమ్ ఆర్మీ సంస్థ యందు తనపైన నమ్మకం తో బోథ్ అసెంబ్లీ అధ్యక్షులు గా నియమించినందుకు షకీల్ కి ధన్యవాదములు తెలుపుతూ రాజ్యాంగ పరిరక్షణ కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ రాజ్యాధికారం కోసం హక్కుల కోసం అంతరం పోరాడుతూ అంబేద్కర్ ఆశయాలే ధ్యేయంగా ముందుకు సాగుతూ భీమ్ ఆర్మీ ని బలోపేతం చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్, భీమ్ ఆర్మీ వార్డ్ అధ్యక్షులు రాహుల్, భీమ్ ఆర్మీ మైనారిటీ యూత్ ప్రెసిడెంట్ జావిద్ ఖాన్, షారుక్, అర్బజ్, కేశవ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 63 ఫిర్యాదులు

**ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులకు సూచించారు.**



**సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక) జూన్ 16**
ఐ సి సి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 63 ఫిర్యాదులు అందాయని కలెక్టర్ తెలిపారు.అందులో రెవెన్యూ 15 ,పోరా సరఫరాల శాఖ 2 , మార్క్ ఫెడ్ 1, సర్వే ల్యాండ్ 9, పంచాయతీ & పి.టి. విభాగం 4, పంచాయతీ రాజ్ 2 , డి ఆర్ డి ఓ 4, మున్సిపల్ 9, వెల్ఫేర్ డిపార్ట్మెంట్ 10, విద్యాశాఖ 2 జిల్లా యువజన సంక్షేమ శాఖ 1, వ్యవసాయ శాఖ 4, ఉన్నాయన్నారు. మొత్తం 63 అందాయని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య , అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అదనపు కలెక్టర్ మాధురి డి ఆర్ ఓ పద్మజ రాణి ఆర్ డి ఓ లు ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి లో అందిన ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఆందోళన చెందవద్దు.

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు.**
**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్**

**వర్ధన్నపేట, జూన్ 16 (తెలంగాణ పత్రిక)**
పర్వతగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు రాలేదని ఏ ఒక్కరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఈ ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు నిరంతరం పేదవారికి చందే విధంగా మా ప్రభుత్వం పని చేస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా మేము పథకాలు ఇస్తున్నామని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి ఈ ప్రాంత ప్రజలు మోసపోవద్దని మేము అర్హులైనా ప్రతి ఒక్కరికి రైతురునమాఫీ, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బరోస, సన్న బియ్యంఅనేక సంక్షేమ పథకాలు పేద వర్గాలకు అందే విధంగా మా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఇది దొంగ దొరల ప్రభుత్వం కాదు మాయమాటలు చెప్పిన మభ్యపెట్టే ప్రభుత్వం కాదు ప్రజా సంక్షేమమే ఏకైక ఎజెండాగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారి ఆర్థిక ఎదుగుదల కోసం పని చేస్తున్న ప్రభుత్వం. పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడం కోసం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం. ఎన్నికల సమయంలో టిఆర్ఎస్ పార్టీ లక్షలకు ఇల్లు అని చెప్పి డబుల్ బెడ్ రూమ్ అని చెప్పి బాత్రూం కూడా కట్టి ఇవ్వ లేదు తర్వాత మూడు లక్షలు అని చెప్పి 3 రూపాయలు కూడా ఇవ్వలేని నాయకుల మాటలు నమ్మి అంధోలన చెందవధు అని అన్నారు. మా ప్రభుత్వంలో దళారీ వ్యవస్థ లేకుండా ప్రజల వద్దకు పాలన దరఖాస్తు ఫారం కూడా ప్రభుత్వమే అందించే విధంగా మేం పని చేస్తా ఉంటే ఎంతమంది నాయకులు పేద ప్రజలను ఆశ తీసు కొని వారిని తప్పుదోవ పట్టించే చేస్తున్నారు అలాంటి నాయకులు భరతం పట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని శ్రీనివాస్ నాయక్ తెలిపారు



# ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ హనుమంతరావు





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 16 (తెలంగాణ పత్రిక)**
వివిధ ప్రాంతాల ప్రజల సమస్యల నుండి వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 59 అర్జీలను,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి,జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అర్జీలను స్వీకరించారు.సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 37,జిల్లా పంచాయతీ శాఖ 8, ట్రాన్స్కో 3, జిల్లా పరిషత్ 2, జిల్లా సంక్షేమ శాఖ 2, ఆర్.టి.సి , మున్సిపాలిటీ,ఈ.డి. యం, సర్వే ల్యాండ్స్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ,ఎస్సీ కార్పొరేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు,శానిటేషన్,సీజనల్ వ్యాధులు,మిషన్ భగీరథ, అంగన్వాడీ, భూ భారతి,విద్య సంస్థలు, సంబంధిత శాఖల అధికారులందరూ తమ శాఖల పనుల పై దృష్టి సారించాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా,వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.గ్రామాలలో ఉన్న మంచి నీటి ట్యాంకర్లను ఎప్పటికపుడు శుభ్రపరచలన్నారు అంగన్వాడీ కేంద్రాలు,పాఠశాల తరగతి గదులలో ప్రతి రోజు శానిటేషన్ కొనసాగించాలన్నారు.డ్రైనేజ్ పైపులు లీకేజీ కాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు.పాఠశాలలో త్రాగు నీరు,విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలన్నారు. మండలాల్లో జరుగుతున్న రెవెన్యూ భూ భారతి సదస్సులు ప్రజలు వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రక్తదాత సుఖీభవ అవార్డు అందుకున్న పోలీస్ కానిస్టేబుల్, కన్నె రాజు




**వరంగల్,(ములుగు)జూన్ 16 (తెలంగాణ పత్రిక)**
వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే సందర్భంగా 15 జూన్, 2025 ఆదివారం రోజున టౌన్ హాల్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ - నెల్లూరు వ్యవస్థాపక అధ్యక్షులు కె. మురళి మోహన్ రాజు ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో అత్యధికంగా రక్తదానం చేసిన వారికి, అదేవిధంగా రక్తదానం పై అవగాహన కల్పిస్తూ, అత్యధికంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసిన రక్తదాతలకు “ రక్తదాత సుఖీభవ అవార్డు - 2025 పేరుతో అవార్డులు ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో, వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సిటీ ఆర్మ్డ్ రిజర్వు ఏ.ఆర్ 2009 బ్యాచ్ (వరంగల్ సిటీ గార్డ్)లో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా, ఖానాపురం మండలం, రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి - రమనీల దంపతుల పెద్ద కుమారుడు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు). నేను 2005వ సంవత్సరం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఖానాపురం లో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ చదువుకుంటున్న రోజులలో తేదీ. 28/08/2005 రోజున ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్ లో మొట్ట మొదటి సారి రక్తదానం చేయడం జరిగింది. రక్తం దొరకకుండా ఎవరు ఇబ్బంది పడొద్దు. ఎవరు కూడా రక్తం దొరకకుండా చనిపోకూడదు అనే ముఖ్య ఉద్దేశంతో “ రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ” నేను ఈ రక్తదాన చైతన్య కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది. 2005 సంవత్సరం నుండి నేను ఇప్పటి వరకు 37సార్లు (ఓ పాజిటివ్) రక్తదానం చేయడం జరిగింది. 2005 సంవత్సరం నుండి యువతకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా నేను 5 రాష్ట్రాలు (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, హర్యానా) రాష్ట్రాలలో (వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా) 1,00, 000 మందికి పైగా యువత కు రక్తదానం పై అవగాహన కల్పించడం జరిగింది. గత 20 సంవత్సరాలుగా వివిధ అత్యవసర సమయంలో ఉన్నవారికి 18,154 మందికి, రక్తదాతల సహకారంతో ఉచితంగా రక్తాన్ని అందించడం జరిగింది. అత్యవసర సమయంలో ఉన్న వారికోసం మరియు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇప్పటి వరకు 71 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. కరోన (కోవిడ్ - 19) అత్యవసర సమయంలో ప్లాస్మాదానం పై అవగాహన కల్పించి 235 మందికి ప్లాస్మా అందించడం జరిగింది. .ఇందులో భాగంగా రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ గత 20 సంవత్సరాలుగా రక్తదానం పై యువతకు అవగాహన కల్పిస్తున్న వరంగల్ పోలీస్ కానిస్టేబుల్, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) అవార్డుకి ఎంపిక అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇచ్చిన అందే శ్రీనివాసులు, షేక్ రియాజ్ భాష, కరెస్పాండెంట్ చిల్లర శశిధర్, లయన్ డాక్టర్ ఎస్. రామచంద్రరావు, డాక్టర్ నటరాజన్, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కె. మురళి మోహన్ రాజు చేతుల మీదుగా “రక్తదాత సుఖీభవ అవార్డు - 2025” శాలువా, పూలమాల, మొమెంటో, కిరీటదారణతో ఘనంగా సత్కరించారు. ఈ అవార్డును రక్తదాతలకు అంకితం అందిస్తూ, అదేవిధంగా ఈ సందర్భంగా నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ నన్ను ప్రోత్సహిస్తున్న నా యొక్క కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, వరంగల్ పోలీస్ శాఖకు, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులకు, రక్తదాతలకు నా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

# అంగన్వాడి కేంద్రంలో బాలింతలకు సామూహిక శ్రీమంతాలు.



**సంగారెడ్డి జూన్ 16 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......**
సంగారెడ్డి మండలం నాగపూర్ గ్రామంలో గర్భవతులైన ప్రతి మహిళ పోషకాహారం తీసుకుని డాక్టర్ల సూచనల మేరకు నడుచుకోవాలని అంగన్వాడి టీచర్ మంజుల తెలిపారు. సోమవారం సంగారెడ్డి మండల పరిధిలోని నాగపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రం లో గ్రామంలోని బాలింతలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ మంజుల మాట్లాడుతూ, ప్రతి గర్భవతి పోషకాహారం విలువలు కలిగినటువంటి ఆహారాన్ని తీసుకోవడం వలన పుట్టబోయే బిడ్డ పటిష్టంగా ఉంటుందని అలాగే డాక్టర్లు సూచన మేరకు మనము నడుచుకోవాలని లేనట్లయితే మనకు ఇబ్బందికరమైన పరిస్థితులు వస్తాయని ఆమె తెలిపారు. ప్రతి బాలింతలు మరియు గర్భవతులు అందరూ కలిసి డాక్టర్ల సూచన మేరకు నడుచుకోవాలని ఆమె తెలపడం జరిగినది. ఈ సందర్భంగా గర్భవతులకు చీరలు, సారెలు అందించారు ఈ కార్యక్రమంలో గ్రామ బాలింతలు మహిళలు గర్భవతులు పాల్గొన్నారు.

# ఈనెల 18న జగిత్యాలలో టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలు

**మాజీ మంత్రి జీవన్ రెడ్డిని ఆహ్వానించిన నేతలు**



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 17**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా 3 వ మహాసభలు ఈనెల 18న జరుగనున్నాయని జగిత్యాల జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ సమన్వయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ మేరకు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డిని జగిత్యాలలోని ఆయన నివాసంలో నాయకులు సోమవారం కలిసి మహాసభలో పాల్గొనాలని ఆహ్వానపత్రికను అందించారు.రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య తో పాటు ఇతర రాష్ట్ర బాధ్యులు, జగిత్యాల జిల్లాలోని సభ్యులు పాల్గొంటారని వారు జీవన్ రెడ్డి కీ వివరించారు.అలాగే ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జగిత్యాల మాజీ మున్సిపల్ ఛైర్మెన్లు తాటిపర్తి విజయలక్ష్మి, గిరి నాగభూషణం, భోగ శ్రావణి, ఆడువాల జ్యోతి లను మహాసభలకు ఆహ్వానిస్తామని టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు పేర్కొన్నారు.దేవిశ్రీ గార్డెన్లో బుధవారం ఉదయం 11 గంటలకు మహాసభ ప్రారంభమవుతుందని ప్రాథమిక సభ్యులు సకాలంలో హాజరు కావాలని జిల్లాపూర్వ అధ్యక్షులు ఎన్. జైపాల్, జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు ధ్యావర సంజీవ రాజు, ఎన్నం కిషన్ రెడ్డి, ఆముద లింగారెడ్డి, రేణికుంట శ్రీనివాస్, రాగం రమేష్ లు కోరారు.

# బిసిలను మరోసారి మోసం చెయ్యాలని చూస్తున్న ప్రభుత్వం

## - గుంజపడుగు హరిప్రసాద్

**బిసి కుల సంఘాల ఐక్యవేదికరాష్ట్ర అధ్యక్షుడు**



**కరీంనగర్ టౌన్, జూన్ 16(తెలంగాణ పత్రిక)**

విద్యా, ఉపాధి, ఉద్యోగం, రాజకీయ రంగాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన బిల్లు ఇప్పుడు స్థానిక సంస్థలలో అమలు పరిచిన తరువాతనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని బిసి కుల సంఘాలు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ప్రభుత్వం ఆగమేఘాల మీద కుల గణనచేసి బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టితే అన్ని రాజకీయ పార్టీలు బిల్లుకు ఆమోదం తెలిపినాయి కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం బిల్లును గవర్నర్ కు పంపి ముఖ్యమంత్రి చేతులు దులుపుకున్నారని వారు అన్నారు.అసెంబ్లీలో బిల్లును అమోదించిన వెంటనే ఢిల్లీ వెళ్లి హడావుడి చేసిన ప్రభుత్వ పెద్దలు ఇప్పటివరకు గవర్నర్ ఆమోడానికి వారు చూపిన చొరవ ఎమిటో ప్రజలకు సమాధానం చెప్పాలి.వారు ప్రభుత్వం లోకి రాకముందు మేము అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే కుల గణన నిర్వహిస్తాం.కమిషన్ నివేదిక అధారంగా స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేష న్లను 28శాతం నుంచి 42శాతానికి పెంచి 23,973మంది బీసీలకు రాజకీయ ప్రాతి నిధ్యం కల్పిస్తాం. స్థానిక సంస్థల్లో బీసీ రిజజర్వేషన్స్ లో ఉపవర్గీకరణ అమలు చేస్తాం అని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించింది.కానీ అశాస్త్రీయ పద్ధతిలో కులగణనను నిర్వహించి ఆ తర్వాత బీసీలకు విద్యా, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లను కల్పిస్తాం అని ఉత్తరకుమారా మాటలు గాలి ముటాలుగా మిగిలిపోయాయి అని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లులకు గవర్నర్ ఆమోదం కోసం కాంగ్రెస్ పార్టీ కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కానీ ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదు మూడు నేలలు గడిచిన ఆ ఊసిత్తని పరిస్థితి కనబడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల బిల్లులను ఆటకెక్కించే ఉద్దేశమే తప్ప మరేమీ లేదని బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# రచ్చ బండ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు




**గజ్వేల్ ప్రతినిధి, జూన్ 16,(తెలంగాణ పత్రిక):**

వికసిత్ భారత్ పదకొండు సంవత్సరాల పాలన పూర్తి చేసిన సందర్భంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవ నేని రఘునందన్ రావు, జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు కుకునూరుపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాకూరి కుమార్ స్వామి ఆధ్వర్యంలో సోమవారం గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండలం మేదినీ పూర్ గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గీతా సెల్ కో కన్వీనర్ రాగుల కిరణ్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలనలో దేశ ప్రజల సంక్షేమం కోసం చేసిన కార్యక్రమాలు గ్రామస్తులు వివరించారు.అనంతరం అనుముల సంపత్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ దూర దృష్టితో మూడు నెలల బియ్యం ఏకకాలంలో ఇవ్వడం ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. సబ్కా సాత్ సబ్కా వికాస్ అనే నినాదంతో మోడీ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి గ్రామంలో అందే విధంగా కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జనరల్ సెక్రెటరీ కృష్ణమూర్తి, మండల జనరల్ సెక్రెటరీలు దాసరి స్వామి, పాపగౌని సదానంద గౌడ్, ఉపాధ్యక్షులు బోనాల రాజు, బూత్ అధ్యక్షులు నంగి కనుకయ్య, మేదినిపూర్ మాజీ సర్పంచ్ బోయిన రాములు కార్యకర్తలు బూరుగు యాదగిరి, శేఖర్, బూరుగు నారాయణ, బోయిన నర్సింలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలి..

**- పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, వస్తువుల అమ్మకాలపై విద్యాశాఖ కఠినంగా వ్యవహరించాలి.**

**- పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి.శ్రీకాంత్.**



**దుబ్బాక ప్రతినిధి, జూన్16 (తెలంగాణ పత్రిక):**

దుబ్బాక మండలంలోని ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చెయ్యాలని పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, ఇతరవస్తువుల అమ్మకాల పై విద్యాశాఖ కఠినంగా వ్యవహరించాలనీ కోరుతూ సోమవారం పీ.డీ.ఎస్.యు ఆధ్వర్యంలో దుబ్బాక మండల విద్యాశాఖ అధికారి జోగు ప్రభుదాస్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి.శ్రీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేస్తామని ప్రకటించినప్పటికి నేటికీ అమలు పరచకపోవడంలో ఆంతర్యం ఏంటో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేటు పాఠశాలలో పేద విద్యార్థులకు 25శాతం ఉచిత అడ్మిషన్లు ఇవ్వాలని అన్నారు. చట్టాన్ని అమలు చేయాల్సిన విద్యాశాఖ అధికారులే దాన్ని తీవ్రంగా ఉల్లంఘిస్తూ ఇష్టం వచ్చిన విధంగా అనుమతులు ఇస్తూ విద్యా వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే దుబ్బాక మండలంలో ఉన్న నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలల పై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించి అనుమతులకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పాఠశాలలను సీజ్ చేయాలని కోరారు. పాఠశాలల్లో యూనిఫామ్స్, టై,బెల్ట్, షూస్, బ్యాగ్స్, పాఠ్య పుస్తకాలు అమ్మకుండా విద్యాశాఖ కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు గాలి, వెలుతురు, క్రీడ మైదానాలు లేకుండా కమర్షియల్ బిల్డింగులలో నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలల్లో ఈ విద్యాసంవత్సరం అడ్మిషన్లు తీసుకోకుండా చర్యలు తీసుకోవాలని, తప్పుడు పద్ధతుల్లో ఫైర్ సేఫ్టీ, మున్సిపల్ అనుమతులు తీసుకున్న పాఠశాలల పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కోరారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార గణేష్, బన్నీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన సైబర్ క్రైమ్ బాధితులు

**ఆదిలాబాద్ జిల్లాలో ఈనెల 10 కేసులలో బాధితులకు తిరిగి డబ్బులు అందజేత.**

**సైబర్ క్రైమ్ గురైన వెంటనే 1930 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ను సంప్రదించాలి.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**



**తెలంగాణ పత్రిక- బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ- జూన్ జూన్ :-**

సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే నేషనల్ సైబర్ హెల్ప్ లైన్ 1930 కి లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లా నందు సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయి జిల్లా పోలీసు యంత్రాంగం సహాయం పొంది తిరిగి డబ్బులను అందుకున్నటువంటి బాధితులు సోమవారం రోజు స్థానిక ఎస్పీ కార్యాలయానికి విచ్చేసి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ కి శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఐదుగురు బాధితులు విచ్చేసిన కారణం సైబర్ క్రైమ్ ద్వారా వారికి వెంటనే సకాలంలో సహాయం చేసి మోసగాళ్ల చేత మోసపోయిన బాధితులకు సత్వర న్యాయం అందజేసి పోలీసులు ప్రజల రక్షణకై వారి సహాయార్థమై ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ న్యాయం అందించడానికి ఇదే నిదర్శనం అని తెలిపారు. దాదాపు అయిదుగురు బాధితులు జిల్లా ఎస్పీ కి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. సైబర్ క్రైమ్ బాధితులు వెంటనే 1930కి సంప్రదించడం వల్ల మోసపోయిన డబ్బు తిరిగి వచ్చే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు. గత నెల రోజులలో జిల్లా పోలీసు యంత్రాంగం దాదాపు పది కేసుల లో కోర్టు ద్వారా అందరి బాధితుల మొత్తం లక్ష రూపాయల వరకు తిరిగి అందించడం జరిగిందని తెలిపారు. సైబర్ క్రైమ్ ద్వారా మోసపోయి పోలీసు యంత్రాంగం కృషి ద్వారా డబ్బులు తిరిగి వారి అకౌంటులకు చేరిన తర్వాత జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేసిన వారి వివరాలు, వారు మోసపోయినటువంటి విధానం, వారికి తిరిగి వచ్చినటువంటి డబ్బు .యాపాలగూడ కు చెందిన నర్సింగ్ గత సంవత్సరం సైబర్ క్రైమ్ నేరగాళ్ల ద్వారా బ్యాంకు అకౌంట్ కేవైసీ అప్డేట్ అంటూ ఒక లింక్ ని పంపడం ద్వారా, దాని ఆధారంగా బ్యాంకు వివరాలను తెలియజేయడంతో రూ 16,901/- రూపాయలను పోగొట్టుకోవడం జరిగింది, వాటి మొత్తాన్ని జిల్లా సైబర్ క్రైమ్ బ్యూరో సిబ్బంది తిరిగి అందించడం జరిగింది. జైనథ్ మండలానికి చెందిన లింగారెడ్డి google నందు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కస్టమర్ కేర్ సర్వీస్ నెంబర్లు సెర్చ్ చేసి ఫేక్ నెంబర్ ద్వారా సైబర్ నెరగాళ్లకు వివరాలను తెలియజేయడంతో అతని అకౌంట్ నుండి 2,15,000/- పోగొట్టుకోవడంతో వెంటనే సైబర్ క్రైమ్ 1930 జైనథ్ పోలీసుల సహాయంతో 1,30,000/- రూపాయలను తిరిగి తన అకౌంట్ కు పొందడం జరిగిందని తెలిపారు. మహాలక్ష్మి వాళ్ళకి చెందిన జీ రమేష్ ఇన్వెస్టెంట్ ఫ్రాడ్ పేరుతో వాట్సప్ నందు గ్రూపులను క్రియేట్ చేస్తే డబ్బు అత్యాశ చూపి బాధితుని వద్ద నుండి సైబర్ నేరగాళ్లు 1,59,000/- వసూలు చేయగా బాధితుడు తిరిగి దాదాపు 60000 రూపాయలను తిరిగి పొందడం జరుగుతుందని తెలిపారు. మావల చెందిన మిథాలీ అనే మహిళ ఇన్స్టాగ్రామ్ నందు సోషల్ మీడియాలో ఫేక్ స్నేహితుని అకౌంట్ ద్వారా సహాయం కోరిన వెంటనే 25 వేల రూపాయలను పంపడంతో అది ఫేక్ అకౌంట్ అని తెలిసి దానిని సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయగా తనకు మోసపోయిన మొత్తాన్ని తిరిగి అందజేయడం జరిగింది. ఉట్నూర్ కి చెందిన ప్రభుత్వ ఉద్యోగికి సైబర్ నేరగాళ్లు స్టాక్ మార్కెట్ నందు ఇన్స్టాగ్రామ్ లో టెలిగ్రామ్ లో ఎక్కువ డబ్బులను అత్యాశ చూపి అతని వద్ద నుండి దాదాపు మూడు లక్షల రూపాయలను వసూలు చేయడంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్ క్రైమ్ నందు ఫిర్యాదు చేయగా దాదాపు 50 వేల రూపాయలను కోర్టు ద్వారా తిరిగి తనకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్రావు, సైబర్ క్రైమ్ ఇంచార్జ్ బి ఏసు దాస్, సిబ్బంది కె సాయి శివ, అబ్దుల్ ఆహాద్, వై సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్ పోస్టర్ ఆవిష్కరణ ... జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.

**సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక,,,)జూన్ 16**

సంగారెడ్డి జిల్లా ఐసీసీ సమావేశ మందిరంలో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (సా.ప్రా. సంస్థ), హైదరాబాద్ వారు హకీంపేట / ఆర్.ఎస్.ఎస్, కరీంనగర్ / ఆర్.ఎస్.ఎస్ మరియు ఆదిలాబాద్లో ఉన్న తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్స్లో 4వ తరగతిలో ప్రవేశాల కొరకు బాలబాలికల ఎంపిక నిర్వహించనున్నట్లు తెలిపారు హకీంపేట: బాలురకు 20, బాలికలకు 20, కరీంనగర్: బాలురకు 20, బాలికలకు 20,ఆదిలాబాద్: బాలురకు 20, బాలికలకు 20 ,మొత్తం సీట్లు 120 అందుబాటులో ఉన్నట్లు తెలిపారు . మండల స్థాయి ఎంపికలు 16 జూన్ నుండి 19 జూన్ 2025 వరకు ఎంపికల షెడ్యూల్ జరుగుతాయని పేర్కొన్నారు . జిల్లా స్థాయి ఎంపికలు ఈ నెల 25 , 26 తేదీలలో ఉదయం 9:00 గంటలకు డా. బి.ఆర్. అంబేద్కర్ స్టేడియం సంగారెడ్డి లో ప్రారంభం అవుతాయని తెలిపారు. అర్హతలు 4వ తరగతి ప్రవేశానికి 01.09.2016 నుండి 31.08. 2017 మధ్య జన్మించిన విద్యార్థులు అర్హులు. రాష్ట్ర స్థాయి ఎంపికలు: జిల్లాలో ఎంపికైన 20 బాలురు, 20 బాలికలు హకీంపేటలో జరిగే రాష్ట్ర స్థాయి ఎంపికల్లో జూలై 3 మరియు 4, 2025న పాల్గొంటారు. వెంట తీసుకురావలసిన పత్రాలు:1. పుట్టిన తేది మరియు చదువుతున్న పాఠశాల నుండి సర్టిఫికెట్ 2. 4వ తరగతి బోనఫైడ్ 3. ఆధార్ కార్డ్ 4. పాస్ పోర్ట్ సైజు 5 ఫొటోలు 5. 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్ 6. కమ్యూనిటీ సర్టిఫికెట్. ఎంపిక విధానం: వైద్య పరీక్షలు అనంతరం, క్రింది 9 శారీరక సామర్థ్య పరీక్షలలో విద్యార్థులను ఎంపిక చేస్తారు: ఎత్తు, బరువు 30 మీ. ఫ్లయింగ్ స్టార్ట్ పరుగులు ,స్టాండింగ్ బ్రాడ్ జంప్ 800 మీటర్ల పరుగు, మెడిసిన్ బాల్ త్రో వర్టికల్ జంప్ ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ 6X10 మీటర్ల షటిల్ రన్. ఆన్లైన్ రిజిస్ట్రేషన్: 07-06-2025 నుండి ఆన్లైన్ నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుంది. విద్యార్థులు తమ మొబైల్ ద్వారా tgss.telangana.gov.in వెబ్సైట్లో తమ వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు . ఇతర సమాచారం కొరకు జిల్లా యువజన మరియు క్రీడా శాఖ కార్యాలయం, సంగారెడ్డి , ఫోన్ నెం.: 7981798957 ను సంప్రదించాలని తెలిపారు .ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్,మాధురి, డిఆర్ఓ పద్మజరాణి, జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి ఖాసిం బేగ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# పటిష్టవంతంగా మున్నూరు కాపు సంస్థాగత ఎన్నికలు

**(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 16)**

ఈ రోజు ఖమ్మం త్రీ టౌన్ ప్రాంతంలోని ఆర్.జె.సి కృష్ణ నివాసంలో మూడో పట్టణ మున్నూరు కాపుల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో త్రీ టౌన్ పట్టణమునకు చెందిన 13 డివిజన్ల అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగినది. వీరికి రాష్ట్ర అధ్యక్షుడుని ఎన్నుకునే అవకాశం కలదు. దీనిలో భాగంగా 3 టౌన్ ప్రాంతంలోని మున్నూరు కాపు ప్రముఖులు ఆర్.జె.సి కృష్ణ, కొత్త సీతారాములు, మెంతుల శ్రీశైలం, తాలూరు హనుమంతరావు, కనకం జనార్ధన్, గీత వెంకన్న, తోట వీరభద్రం, మాటేటి నాగేశ్వరరావు, కనకం భద్రయ్య, సముద్రాల శ్రీను, జంగిలి రమణ, ఎస్వి రమణ, కుమ్మరికుంట్ల వెంకట రమణ, మూలగుండ్ల శ్రీహరి, గుండాల అప్పారావు, కిషన్ మొదలగు వారు హాజరైనారు. ఈ సందర్భంగా రాబోయే కాలం లో మున్నూరు కాపులు ఖమ్మం జిల్లాలో శక్తివంతంగా తయారు కావాలని దానిలో భాగంగా డివిజన్ నుండి రాష్ట్ర స్థాయి వరకు కొత్త కమిటీలను తయారు చేసుకోవాలని ప్రత్యేకంగా స్థానిక సంస్థల్లో అత్యధికంగా గెలుచుకొని మున్నూరు కాపుల శక్తిని తెలియజేయాలని నిర్ణయించుకున్నారు. 17వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: పగడాల మోహన్ రావు, సెక్రటరి: సుంకర పుల్లారావు, 27వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: మూగల శ్రీనివాస్, సెక్రటరి: ముత్యం రామకృష్ణ, 26వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: దేవరపల్లి ప్రసాద్, సెక్రటరి: సముద్రాల శ్రీను, 29వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: మొగిలిసెట్టి అశోక్, సెక్రటరి: దేవరపల్లి సాయి ప్రసాద్ 30వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: నూనె నందు, సెక్రటరి: అరవపల్లి వేణుగోపాల్, 31వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: యర్రా మల్లిఖార్జున్, సెక్రటరి: ఆవుల శ్రీను, 32వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: కుమ్మరికుంట్ల సత్యనారాయణ, సెక్రటరి: రాగవరపు ప్రసాద్ 33వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: మార్తా నరసింహారావు, సెక్రటరి: అల్లం వీరభద్రం 34వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: కోయల వీరభద్రం, సెక్రటరి: తోట రంగారావు 35వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: మలిసెట్టి నగేష్, సెక్రటరీ: వెన్నా పందు 36వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: వెనిగెల్ల బాస్కర్, సెక్రటరి: బండి వెంకటేశ్వర్లు 46వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: వేముల సత్యనారాయణ, సెక్రటరి: బబ్బూరి చైతన్య 47వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: మాటేటి రామారావు, సెక్రటరి: నాలం గోపి 48వ డివిజన్ నుండి ప్రెసిడెంట్: షాబాసు వెంకట రమణ, సెక్రటరి: ఆకుల సత్యనారాయణ

# పిల్లలు బడిలో ఉండాలి పనిలో కాదు.

## కె.భవ్య, జూనియర్ సివిల్ జడ్జి

**కోదాడ : జూన్ 16 ( తెలంగాణ పత్రిక ప్రతినిది )**

బడి ఈడూ పిల్లలు పనిలో ఉండకూడదని బడిలో ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి కె.భవ్య అన్నారు. సోమవారం ఉదయం కోదాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బాల కార్మిక నిర్మూలన అనే అంశంపై నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆమె మాట్లాతూ పిల్లల రక్షణకు ప్రభుత్వాలు అనేక చట్టాలు తెచ్చాయని అందులో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టం ఒకటన్నారు. పిల్లలను పనిలో పెట్టుకుంటే యాజమానులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని,పిల్లలను పనిలో పెట్టుకున్నవారికి లేబర్ అధికారులు జరిమానాలు విధిస్తారన్నారు.పిల్లలు ఏదైనా ప్రమాదంలో వుండే 1098 హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయాలన్నారు.పిల్లలు సెల్ ఫోన్స్ కు దూరంగా ఉండాలి,వాటికి బానిసలు కావద్దాన్నారు.తరగతి గదిలో పాఠాలు వింటూ మీ సీనియర్స్ ను మంచి ఉన్నతస్థాయి ఉద్యోగులను చూసి ఉపాధ్యాయులు చెప్పే విషయాల ద్వారా ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలని ఆమె కోరారు. పొక్సో చట్టం బాలకార్మిక నిర్మూలన చట్టం బాల్య వివాహాల నియంత్రణ చట్టం, విద్యా హక్కు చట్టం,బాలల హక్కుల రక్షణ చట్టాలు అనేకం ఉన్నాయని,మీరు చట్టపరిధిలో చట్టాలకు లోబడి నడుచుకుంటే భవిష్యత్ బాగుంటుందన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ లీగల్ అవేర్ నెస్ పోగ్రాం లో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సిహెచ్. సత్యనారాయణ, అడిషనల్ పి.పి. సిలివేరు వెంకటేశ్వర్లు,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శేషారత్నం,హైస్కూలు ఇంచార్జీ హెడ్ మాస్టర్ డి. మార్కండేయులు, న్యాయవాదులు గట్ల నర్సింహారావు, హేమలత, మంద వెంకటేశ్వర్లు, సెగ్గెం. వెంకటాచలం,దొడ్డ శ్రీధర్, మండల లీగల్ సర్వీస్ సిబ్బంది,పారా లీగల్ వాలంటీర్లు,ఉపాధ్యాయులు బడుగుల సైదులు, ఖాజామియా, ఎం.బ్రహ్మం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర క్రీడల శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 16**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో పశుసంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రిగా నియమితులైన వాకిటి శ్రీహరి బాధ్యతలు స్వీకరించి,ఈ రోజు డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం లో తనకు కేటాయించిన చాంబర్ లో ప్రత్యేక పూజలు చేసి బాధ్యతలు స్వీకరించిన రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.



# అమాయక రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలను విక్రయించే వారిపై ఉక్కు పాదం మోపాలి.

## - నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.





భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూన్ 16 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లా ఎస్పీ కార్యాలయలోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు.ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.వర్షాకాలంలో అధిక వర్షాలు సంభవించినపుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసే విధంగా ముందస్తుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని ఇన్స్పెక్టర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మేడ్చల్ లో బిజెపి నాయకుల సంకల్ప సభ...



## - మోడీ ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి శైలజ హరినాథ్



మేడ్చల్ జూన్ 16 (తెలంగాణ పత్రిక):- దేశ ప్రధాని నరేంద్ర మోదీ 11 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో బిజెపి నాయకులతో సంకల్ప సభ నిర్వహించడం జరిగిందని. ఈ సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ మాట్లాడుతూ 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం దేశ ప్రజలకు అందించిన విజయాలు రామ మందిర నిర్మాణం, ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్ మరియు దేశ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవీందర్ గౌడ్ విచ్చేసి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, జగన్ గౌడ్, ప్రధాన కార్యదర్శిలు కానుకంటి వంశీ విజయ్ వంజరి, జకట ప్రేమ్ దాస్, ఉపాధ్యక్షులు మైసరి రాజు, సర్వేశ్వర రెడ్డి, రాగం అర్జున్, బొజ్జ రాఘవ రెడ్డి, రతన్ రాథోడ్,బొజ్జ వంశీ రెడ్డి, అవినాష్ చారీ,దోసదీ రామచంద్ర రెడ్డి,కిస్టాపూర్ అర్జున్,దగ్గు రాజు,డీ.సాయి,కొండం ఆంజనేయులు ముదిరాజ్,బండి విష్ణు గౌడ్,హేమలత రెడ్డి,అనిత,సాకరబోయిన వెంకటేష్,మామిళ్ళ నర్సింగ్ రావు,పురుషోత్తం,మహేష్ గౌలికర్,మహేష్,పోతూ హరిబాబు రెడ్డి,గోపు నాగరాజ్,జకట బాబు రాజు తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరి చాకలి గట్టు వద్ద గంజాయి సేవిస్తూ నలుగురు యువకులు పట్టివేత

కోదాడ : జూన్ 16 ( తెలంగాణ పత్రిక ప్రతినిది ) కోదాడ పట్టణంలోని రూరల్ సీఐ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో డిఎస్పి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నిందితుల వివరములు తెలుపుతూ1.కనగాల సతీష్ తండ్రి హనుమంతరావు, వ (21) నివాసం ఖానాపురం గ్రామము, అనంతగిరి మండలం,2. షేక్ సైదాబాబు తండ్రి సైదా, వ 22 సం కులం: దూదేకుల, వృత్తి: విద్యార్థి(బి కామ్), నివాసం అనంతగిరి 3. బడేటి వెంకటేష్ తండ్రి కృష్ణ,19 సం, తెల్లబెల్లి గ్రామము, నడిగూడెం మండలం, ప్రస్తుతము: అనంతగిరి గ్రామము. 4. చెవుల శ్రీకాంత్ తండ్రి హనుమంత రావు, వ 24 సం అనంతగిరి గ్రామం. స్వాధీనము చేసుకున్న ఆస్తి వివరములు:గంజాయి మొత్తం 1.900 కిలోలు విలువ సుమారు రూ 47,500 రూ,సోమవారం అనంతగిరి గ్రామ శివారులో గల చాకలి గట్టు వద్ద నలుగురు వ్యక్తులు గంజా తీసుకుంటున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై వారి సిబ్బంది తో వెళ్ళగా నేరస్థుల వద్ద మొత్తం కేజీ1.900 గ్రాముల గంజా దొరకడంతో పంచుల సమక్షంలో పై తెలిపిన నేరస్థుల యొక్క ఒప్పుకోలు మరియు స్వాదీన పంచనామా నిర్వహించి మొదటి నేరస్తుని వద్ద నుండి 1, కేజీ గంజాయి, ఒక ఫోన్, రెండవ వ్యక్తి వద్ద నుండి 300 గ్రాముల గంజాయి, మూడవ వ్యక్తి వద్ద నుండి 300 గ్రాముల గంజాయి, ఒక ఫోన్ మరియు నాల్గవ వ్యక్తి వద్ద నుండి 300 గ్రాముల గంజాయి ఒక ఫోన్ ను స్వాదీన పరుచుకోవడం జరిగిందన్నారు. పట్టుబడిన నేరస్తులు ఒకరికొకరు స్నేహితులు గత కొంతకాలముగా వీరు రహస్యంగా గంజాయి కొనుగోలు చేసి, సేవించడం అవసరం నిమిత్తం లాభం చూస్కొని అమ్మడం చేస్తున్నారు. ఈ క్రమంలో వీరికి ఒకరి ద్వారా మరోకరికి గంజాయి కి సంబందించి పాత నేరస్థుడైన మిర్యాలగూడెం గ్రామానికి చెందిన బాను ప్రకాష్ అను వ్యక్తి పరిచయం అయి. అతని ద్వారా గంజాయిని వీరు నలుగురు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 8 వ తేదీన ఖానాపురం గ్రామానికి చెందిన కనగాల సతీష్ కు, భాను ప్రకాష్ ఫోన్ చేసి తాను గంజాయి కొనుగోలు నిమిత్తం ఒరిస్సా మల్కానగిరి లో ఉన్నానని, తిరుగు ప్రయాణంలో కలుస్తానని చెప్పడం ఈ క్రమంలో తేదీ 11 న వారు ఎప్పుడూ కలుసుకొనే అనంతగిరి గ్రామ శివారులో గల చాకలి గట్టు మీద కలుసుకొని, బాను ప్రకాష్ వద్ద నుండి మొదటి వ్యక్తి కేజీ గంజాయిని రూ.10,000 లకు, మిగిలిన ముగ్గురు తలా 300 గ్రాముల గంజాయిని తలా రూ. 3000 లకు కొనుగోలు చేసి, అక్కడే గట్టు వద్ద గల రాళ్ళ మద్యలో దాచి పెట్టి



మిగిలిన గంజాయిని తీసుకొని అదే రోజు భాను ప్రకాష్ మోటార్ సైకల్ పై తిరిగి వెళ్ళి పోవడం జరిగింది. మద్యాహ్న ప్రస్తుతం భానుప్రకాశ్ పరారీలో ఉన్నాడు. ఇట్టి స్పెషల్ టాస్క్ లో కోదాడ రూరల్ సిఐ జి. రజితా రెడ్డి,సారధ్యంలో అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్,అనంతగిరి పోలీస్ సిబ్బంది, కానిస్టేబుల్ నిరంజన్, సతీష్, శ్రీను నరసింహ లు పాల్గొని కేసును చేదించినందుకు డిఎస్పి శ్రీధర్ రెడ్డి అభినందించారు.

# గుర్తింపులేని బడికి నోటీసులు అంటించిన విద్యాశాఖ అధికారులు

**-ముచ్చెమటలు పట్టించిన ఏబివిపి నాయకులు..**
**-విద్యార్థులతో ఆటలాడితే వదిలిపెట్టబోమని హెచ్చరిక..**

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 16 ( తెలంగాణ పత్రిక ) గతకొద్ది రోజులుగా జిల్లాలో చర్చనీయాంశంగా మారిన లక్ష్య, ఐడియల్ పాఠశాల వివాదానికి విద్యాశాఖ అధికారులు తాత్కాలికంగా ముగింపు పలికారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విద్యార్థి (ఏబివిపి) నాయకులు పట్టువదలని విక్రమార్కుల్లా అనుమతిలేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని చేసిన పోరాటంతో దిగివచ్చిన విద్యాశాఖ అధికారులు సోమవారం పాఠశాలకు నోటీసులు అంటించారు. ఈ సందర్భంగా ఏబివిపి విభాగ్ కన్వీనర్ కోడి అజయ్ మాట్లాడుతూ, లక్ష్య పాఠశాలకు అనుమతి లేకపోవడంతో సంస్థ యాజమాన్యం స్థానికంగా ఐడియల్ పేరుగల పాఠశాలతో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. అయితే ఐడియల్ పాఠశాల ప్రంగణం మార్పు కాకముందే అడ్మిషన్లు తీసుకోవడం వివాదానికి దారితీసిందని అజయ్ తెలిపారు. పాఠశాలకు అనుమతులు లేకపోవడంతో విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. అయితే అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఐడియల్ పేరుతో వెలిసిన పాఠశాల యాజమాన్యం విద్యార్థుల నుండి అడ్మిషన్లు స్వీకరించిందన్నారు. దీంతో విద్యాశాఖ అధికారులకు సమాచారమివ్వగా సిబ్బంది వచ్చి పాఠశాలకు నోటీసులు అంటించినారని తెలిపారు. ఇదిలా ఉండగా నోటీసులు అంటించిన సిద్యాశాఖ సిబ్బందిని విలేకరులు వివరణ కోరగా మాట్లాడకుండా వెళ్ళిపోయారు. పాఠశాలకు సీజ్ వేయకుండా కేవలం నోటీసులు అంటించడం పట్ల విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే చూస్తూ




ఊరుకోబోమని అజయ్ హెచ్చరించారు. ఆయన వెంట విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్, జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, నాయకులు ఎద్దిరాజు అజయ్, ఆకుల వంశీ, పూసాల మోహన్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## చూడటానికే డ్రైనేజీ కాలువ అనేలా మున్సిపాలిటీ పనితీరు




కోదాడ : జూన్ 16 ( తెలంగాణ పత్రిక ప్రతినిది ) కోదాడ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 17. వ వార్డు తిలక్ నగర్ వీధిలో డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులు పూర్తి అయ్యి అందులో చెత్త చేదారాలతో మట్టి పిచ్చి చెట్లతో కూరుకుపోయి కానరాకుండా డ్రైనేజీ కాలువ ఉన్న కానీ పట్టించుకోకుండా ఎక్కడి కొంగలి అక్కడే అన్నట్టు వ్యవహరిస్తున్న మునిసిపాలిటీ పనితీరు రానున్నది వర్షాకాల దృష్ట్యా ఆలోచించి కాలువలో పేరుకుపోయిన మట్టిని చెత్తతో నిండి ఉన్న అడ్డుకట్టను తొలగించి మురికి నీటిని సాపిగా వెళ్లే విధంగా చేయాలని మున్సిపల్ అధికారులను స్థానిక వార్డు ప్రజలు కోరుతున్నారు.

## ముస్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో "రైతు నేస్తం" కార్యక్రమం




ముస్తాబాద్ ప్రతినిధి జూన్ 16 (తెలంగాణ పత్రిక ) ముస్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో "రైతు నేస్తం" కార్యక్రమం నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక విధానాలపై అవగాహన మరియు పరికరాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాదు నుండి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్రస్థాయి వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో మాట్లాడి సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల అధికారులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా కాట ప్రభాకర్ జన్మదిన వేడుకలో పాల్గొన్న టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్




నర్సంపేట జూన్ 16 తెలంగాణ పత్రిక నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన ప్రియతమ నాయకులు పెద్దలు దొంతి మాధవరెడ్డి విధేయుడు మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న కాట ప్రభాకర్ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ..ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, 17వ వార్డు అధ్యక్షులు అప్పాల శ్రీకాంత్, 19వ వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండి రాజేష్, చెన్నబోయిన సాయి శ్రావణ్ దాస్, తదితరులు పాల్గొన్నారు..

## మైక్రో ప్లాస్టిక్ కణాలతో పురుషుల్లో సంతానలేమి..!

ప్రపంచవ్యాప్తంగా అనేక జంటలను వేధిస్తున్న సంతానలేమి సమస్యకు మరో కొత్త కారణం వెలుగులోకి వచ్చింది. ప్రతి ఆరుగురిలో ఒకరు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతుండగా, తాజాగా పురుషుల వృషణాల్లో మైక్రోప్లాస్టిక్స్ చేరడం సంతానోత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఇటీవలి అధ్యయనం తేల్చింది.న్యూ మెక్సికో యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు 23 మంది పురుషులు, 47 కుక్కల వృషణాల నుంచి కణజాలాలను సేకరించి విశ్లేషించారు. ఈ పరిశోధనలో అన్ని నమూనాల్లోనూ మైక్రోప్లాస్టిక్ కాలుష్యం

# రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు







పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 16 ( తెలంగాణ పత్రిక ) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతునేస్తం కార్యక్రమం ప్రారంభించారు. ప్రొఫెసర్? జయశంకర్? వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియం నుంచి మరో 1034 రైతువేదికల్లో రైతునేస్తాన్ని సీఎం రేవంత్ రెడ్డి మొదలుపెట్టారు. రైతునేస్తం ద్వారా రైతులకు ఎన్నో విషయాలు తెలుస్తున్నాయని, వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమ నేపథ్యంలో 1031 రైతు వేదికల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సుల్తానాబాద్ మండలం, కనుకుల గ్రామంలో రైతు వేదిక లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ అధికారులతో కలిసి పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే విజయ రమణ రావు వీక్షించారు. వర్షాకాలం సీజన్ నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న రైతుభరోసా పథకంపై అభిప్రాయాలను తెలుసుకునేందుకు తమ అభిప్రాయాలు తెలియజేశారుఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులు,ఆదిరెడ్డి తహసీల్దార్ భాషిరుద్దున్ సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినిపల ప్రకాష్ రావు, చిలుక సతీష్,దనాయక్ దామోదర్ రావు, మీసా సత్యనారాయణ, రాంరెడ్డి, సంపత్, అంజయ్య, సాయి, శ్రీనివాస్, మొగిలి, రాజేష్,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వసతి గృహం నూతన వార్డెన్ గా దస్తయ్య



తెలంగాణ పత్రిక ప్రతినిధి రవికుమార్ ప్రతినిధి జూన్ 16 పుల్కల్ మండల కేంద్రంలోని ఎస్సీ వసతి గృహం నూతన వార్డెన్ గా జె. దస్తయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు వార్డెన్ గా పనిచేసిన మాణయ్య హత్నూర మండలంలోని తుర్కల ఖానాపూర్ హాస్టల్ కు బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వార్డెన్ దస్తయ్య మాట్లాడుతూ.. వసతి గృహంలో ప్రవేశం పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 3వ తరగతి నుండి 10వ తరగతి చదివే విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వసతి గృహంలో 4 జతల దుస్తులు, బెడ్ షీట్, నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్, నెలవారి సబ్బుల బిల్లు, స్వెటర్లు, స్కూల్ బ్యాగులు, స్కూల్ షూస్, స్పోర్ట్స్ షూస్, మంకీ క్యాప్, సాక్సులు వంటి సౌకర్యాలు అందించడం జరుగుతుందన్నారు. 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు విద్యార్థులకు కాస్మోటిక్ బిల్లు 175 రూపాయలు మరియు 8వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు కాస్మోటిక్ బిల్లు 275 రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా ట్యూషన్ చెప్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సంయోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఏటూరునాగారం (ములుగు) జూన్16 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:రైతు నేస్తం కార్యక్రమం లో భాగంగా 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమాన్ని సోమవారం హైదరాబాద్ లో లాంఛనంగా ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు



జిల్లాలోని మల్లంపల్లి మండలం కేంద్రంలోని రైతు వేధిక నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారి, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**- ఇసుక అక్రమ రవాణాపై ఐదుగురు వ్యక్తులపై ఎక్సైజ్ కోర్టు మేజిస్ట్రేట్ పనిష్మెంట్..**

**- ఎనిమిది వేల రూపాయలతో పాటు స్వచ్ఛభారత్ చేయించిన మెజిస్ట్రేట్..**

చిగురుమామిడి,జూన్16 (తెలంగాణ పత్రిక):మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి ఇసుక అక్రమ రవాణా చేసిన ఐదుగురు వ్యక్తులపై కరీంనగర్ ఎక్సైజ్ మేజిస్ట్రేట్ ఒక్కొక్కరికి 8 వేల రూపాయలతో పాటు స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద సోమవారం చిగురుమామిడి మండలంలోని ప్రభుత్వ హైస్కూల్లో స్వచ్ఛభారత్ బల్ల మధు,బురికి ప్రభాకర్,పల్లం నరసయ్య,పైసా అజయ్, అంబిగల్ల వీరమ్మ లకు పనిష్మెంట్ కింద ఒక్కొక్కరు రెండు మొక్కలు చొప్పున చిగురుమామిడి ప్రభుత్వ హైస్కూల్లో మొక్కలు నాటారు ఇట్టి



కార్యక్రమం స్థానిక ఎస్సై సందబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది ఇసుక అక్రమ రవాణా చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు చేపడతామని ఎస్సై తెలిపారు.

## బొమ్మెన భూషణ్రావుపేట్ గ్రామ రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ మంజూరు



కథలాపూర్ తెలంగాణ పత్రిక జూన్ 16కథలాపూర్ మండలంలోని బొమ్మెన ,భూషన్రావుపేట గ్రామాలలో రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ లు కొత్తగా మంజూరైనవని తెలుపుటకు సంతోషిస్తున్నాము. అనగా 16-06-2025 సోమవారం మధ్యాహ్నం 4 గంటలకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వానాకాలం రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం జరిగింది.ఇట్టి కార్యక్రమ%శీ% కథలాపూర్,భూషణ్రావుపేట, బొమ్మెనరైతు వేదికలలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం జరిగిందికథలాపూర్ రైతు వేదికలో నోడల్ ఆఫీసర్ డిపిఒ మదన్ మోహన్ , ఎంపీడీవో ఎం.శంకర్ , ఎఎంసి చైర్మన్ నారాయణ గారు,బొమ్మెన రైతు వేదికలో నోడల్ ఆఫీసర్ ఎంపీడీవో భూషన్రావుపేట రైతు వేదిక నోడల్ ఆఫీసర్ మండల వ్యవసాయ అధికారి కె.యోగిత , ఏఈఓలుశేఖర్, సంధ్య, మౌనిక, సుష్మశ్రీ, నవిత మరియు రైతులు పాల్గొన్నారు

## స్వర్గీయులు డాక్టర్ దొడ్డమోహన్రావు కు మౌనం పాటించి సంస్మరణ సభ నిర్వహించిన





**- వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దివ్వెల మోహన్ రావు**

నర్సంపేట జూన్ 16 తెలంగాణపత్రిక నర్సంపేట ప్రభత్వ వైద్య కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ డాక్టర్.దివ్వెల మోహనదాస్, సూపరిండెంట్ డాక్టర్. కిషన్ ఆధ్వర్యంలో కళాశాలలో పని చేయుచున్న అన్ని హెడ్ హాఫ్ డిపార్టుమెంటు ప్రొఫసర్స్ అసిస్టెంట్ ప్రొఫసర్స్, సిబ్బందితో కలసి దివి 14-6-2025 రోజున దివంగతులైన స్వర్గీయ డాక్టర్.దొడ్డ మోహనరావు ఆత్మకు శాంతి చేకూరాలని 2నిముషాలు మౌనం పాటించి సంస్మరణ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్. దివ్వెల మోహనదాస్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల స్థల దాత, మంచికి మారు పేరు, సహనశీలి, మానవత్వం మూర్తీభ వించిన మహోన్నత వ్యక్తి గా సమాజ సేవ పరమవాదిగా భావించి, అనేక గొప్ప దాన ధర్మాలు చేసి, అందరి హృదయలలో సుస్తీర స్థానం పొంది, మనఅందరికి ఆదర్శంగా నిలిచారు. అదేవిదంగా అడగగానే ఆపరేషన్ థియేటర్ పరికారాలు ఇప్పించారాని అతని ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

నంగునూరు, జూన్ 16 (తెలంగాణ పత్రిక)బీ ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నాగరాజుపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు నాగరాజుపల్లి గ్రామానికి చెందిన ముక్కెర రాజయ్య అనే వ్యక్తి వ్యవసాయ పనుల నిమిత్తం తన బావి దగ్గరకు వెళ్ళాడు. ఈ క్రమంలో తాను కాలు జారి బావిలో పడిపోయినట్లు ఆనవాళ్లను గుర్తించారు. వ్యవసాయ బావిలో మృతుడి చెప్పులు అలాగే బావిలో జారినట్లుగా ఆనవాలు ఉండడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు బావిలో జారిపడినట్లుగా గుర్తించారు. దీంతో రాజగోపాల్ పేట ఎస్సై ఎండీ ఆసిఫ్ పోలీస్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని బావిలో గాలింపు చర్యలు చేపట్టారు. దాదాపు రెండు గంటల గాలింపు చర్యల అనంతరం ముక్కెర రాజయ్య మృతదేహాన్ని బావిలో గుర్తించారు. మృతునికి భార్య సత్తవ్వ, ముగ్గురు కూతుర్లు రమ్య, కోమల, అనితతో పాటు కుమారుడు అనిల్ ఉన్నారు. ముక్కెర



రాజయ్య ప్రమాదవశాత్తు మృతి చెందడంతో నాగరాజుపల్లి గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. కాగా మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు రాజగోపాల్ పేట పోలీసులు.

## ముల్కనూర్ సొసైటీ కార్యవర్గ సభ్యుర్యాలిగా నామినేషన్ పత్రాలు సమర్పించిన కాశిరెడ్డి వసంత

భీమదేవరపల్లి మండల ప్రతినిధి జూన్ 16 (తెలంగాణ పత్రిక) ఐదు కార్యవర్గ స్థానాల భర్తీకై నామినేషన్ల ప్రక్రియ ప్రారంభంమండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన కాశిరెడ్డి వసంత ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ కార్యవర్గ సభ్యురాలి పదవికై నామినేషన్ ఎన్నికల అధికారికి సోమవారం సమర్పించారు. గత సొసైటీ కార్యవర్గ సభ్యుడు కడారి ఆదామ్ పదవీకాలం పూర్తి కావడంతో, సొసైటీ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మహిళా విభాగంలో కాశిరెడ్డి వసంతకు అవకాశాన్ని కల్పించారు. కాగా ఐదు కార్యవర్గ స్థానాలకు గాను 11 మంది నామినేషన్ పత్రాలు సమర్పించారు.




## ఇసుక కార్యకలాపాలపై కాన్ఫరెన్స్ హాల్‌లో అవగాహన నిర్వహించిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి

ఏటూరునాగారం(ములుగు) జూన్16 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్.ఇసుక కార్యకలాపాలను నిర్వహించడంపై వివరించబడింది. వారి అన్ని ప్రశ్నలను పరిష్కరించారు మరియు ఐటీడీఏ మరియు టి ఎస్ ఎమ్ డి సి రెండూ ఈ ప్రక్రియ అంతటా పూర్తి మద్దతును హామీ ఇచ్చాయి.ఎనిమిది సంఘాలకు వ్యాపారాన్ని ఎలా నిర్వహించాలోవివరించబడింది, ప్రభుత్వ శిక్షణకు టిజి ఎమ్ డీసీ సిబ్బంది గిరిజన సంఘాలతో సమన్వయంతో పూర్తి శిక్షణ ఇవ్వబడుతుంది, సజావుగా మరియు ప్రభావవంతంగా క్షేత్రస్థాయి అమలును నిర్ధారించడానికి.ఇసుక రీచ్‌లను స్వతంత్రంగా మరియు స్థిరంగా నిర్వహించడానికి గిరిజన సంఘాలకు అధికారం ఇచ్చే దిశగా ఈ చొరవ ఒక ముఖ్యమైన అడుగు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జె. వసంత్ రావు, డిప్యూటీ తహశీల్దార్లు ఎ. అనిల్ మరియు కిషోర్ కుమార్, టీజీఎండీసీ సిబ్బంది మరియు ఇసుక సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా పంట పొలాల్లో విద్యుత్ తీగల

**- ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు.**

శివంపేట/తెలంగాణ పత్రిక 16శివంపేట మండలం రత్నాపూర్ గ్రామంలో దొడ్ల సాయిలు, మంగలి శ్రీను, మంగలి దుర్గయ్య,బంజా బుచ్చయ్య, బంజా శంకర్, బంజ వీరప్ప, విష్ణు, ఆవుసుల విజయ్,ఆవుసుల అంజయ్య, పంట పొలాలలో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు 30సంవత్సరాల ముందు వేసినవే ఉన్నాయని తెలిపారు. చెట్ల కొమ్మల నుండి విద్యుత్



తీగలు ఉన్నాయని పలుమార్లు చెప్పిన పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు. వర్షాకాలంలో రైతులకు పొలాల వద్దకు వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వెళ్లాల్సి వస్తుంది. కావున ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించకుంటే పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు ఉంటాయని రైతులు తెలిపారు. రైతుల పక్షాన తాను పోరాటానికి సిద్ధంగా ఉన్నానని తెలిపిన బిజెపి రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ కొండల్ రావు అన్నారు.

# దేశ ఆర్థిక రంగాన్ని మెరుగుపరచడానికి సంస్కరణలు

తుర్కపల్లి, జూన్ 16 ( తెలంగాణ పత్రిక) దేశ ఆర్థిక రంగాన్ని మెరుగుపరచడానికి బిజెపి ప్రభుత్వం ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేసిందని జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు మహేష్ గౌడ్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో రచ్చబండ కార్యక్రమాన్ని మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు చిలుకూరి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదకొండు సంవత్సరాల పాలన కాలంలో ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా ఉండాలని, జెన్ధన్ యోజన పథకం ద్వారా జీరో అకౌంట్ ఇప్పియడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బానోతు శంకర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు యాటపెంటయ్య, రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి నరేందర్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, మాజీ మండలాధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, కందుకూరి చలమయ్య, పాముల



రామచంద్రం, గొర్ల రామచంద్రం, బీనారం కనకయ్య, ఆకుల భాస్కర్, ఆకుల శీను, మోత్కుపల్లి బిక్షపతి ,మేకల పాండు యాదవ్, రాము నాయక్, రేణిగుంట భాస్కర్, కందుకూరి వేణు, దుడుక బాబు పాల్గొన్నారు.

# జై గణేష భక్తి సమితి తెలంగాణ స్టేట్ పబ్లిసిటీ సెక్రటరీ అండ్ ఖమ్మం ఇంచార్జి గా మైలవరపు మణికంఠ నియామకం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 16) ఖమ్మం త్రీ టౌన్ ప్రాంతం గాంధీనగర్ కు చెందిన మైలవరపు మణికంఠ ను జై గణేష భక్తి సమితి తెలంగాణ స్టేట్ పబ్లిసిటీ సెక్రటరీ మరియు ఖమ్మం ఇంచార్జిగా నియమిస్తూ గౌరవ అధ్యక్షులు ఎమ్మెల్సీ దయానంద గుప్త , వైస్ చైర్మన్ నవీన్ ముదిరాజ్ నియమిస్తూ నియామక పత్రాన్ని జారీ చేశారు . జై గణేష భక్తి సమితి తెలంగాణ రాష్ట్ర పబ్లిసిటీ సెక్రటరీ మరియు ఖమ్మం ఇంచార్జ్ గా నన్ను ( మైలవరపు మణికంఠ ) నియమించినందుకు జె.జీ.బీ.ఎస్.టీ వ్యవస్థాపకులు , తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు , జాతీయ వ్యవస్థాపకులు జైన్ కుమార్ , జాతీయ ప్రధాన కార్యదర్శి సి.జగదీష్ , రాష్ట్ర వైస్ చైర్మన్ తల్లూరి నవీన్ ముదిరాజ్ , తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భువనేశ్వరి దేవి , మహేష్ చారి , లయన్ విజయ రంగారావు , తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎల్ రవికాంత్ , రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రవణ్ కుమార్ లకు జే.జి.బి.ఎస్.టి.



వ్యవస్థాపక అధ్యక్షులు , చైర్మన్లుకు , రాష్ట్ర టీమ్కు అందరికీ ధన్యవాదలు తెలిపారు . ఈ సందర్భంగా మణికంఠ మాట్లాడుతూ తెలంగాణ జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని పూజించండి పర్యావరణా కాపాడాలని తెలియజేశారు .

# పోలీస్ కానిస్టేబుళ్ల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ ప్రారంభం






కరీంనగర్ టౌన్, జూన్ 16(తెలంగాణ పత్రిక)గతంలో వెలువడిన పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్లలో ఎంపికై వివిధ కారణాలచే శిక్షణకు వెళ్లలేని 91 మందికి గాను 9 నెలల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ స్థానిక కరీంనగర్‌లోని పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో సోమవారం నాడు ఘనంగా ప్రారంభమైంది.ఈ శిక్షణకు ఎంపికైన వారిలో వివిధ విభాగాలకు చెందిన వారు ఉన్నారు.సివిల్ - 25, ఏఆర్ - 11, టీజీఎస్పీ - 52, ఎస్పీఎఫ్ - 01, ఐటీ అండ్ సీ - 02.ఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన పోలీస్ కమీషనర్‌కు పీటీసీ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించిన పోలీస్ కమీషనర్, పీటీసీ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం ఎస్సీటీ పీసీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, దేశంలోనే తెలంగాణ పోలీసులు మొదటి స్థానంలో నిలిచారని గుర్తుచేశారు. పోలీస్ శాఖలో ఎంపికవడం అదృష్టమన్నారు. పోలీసు అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, సమాజానికి సేవ చేసేందుకు లభించిన మంచి అవకాశమని అన్నారు. 9 నెలల పాటు అందించే ఈ శిక్షణను ఎంతో క్రమశిక్షణతో నేర్చుకోవాలని ఆయన సూచించారు. శిక్షణలో నేర్చుకునే అంశాలే రేపు సర్వీసులో ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ శిక్షణలో రెండు సెమిస్టర్లుగా చట్టాలపై అవగాహనతో పాటు ఆయుధాలపై పట్టు సాధించేలా శిక్షణ అందిస్తారని వివరించారు. ముఖ్యంగా పోలీసులు వినియోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, సైబర్ నేరాలను అరికట్టేందుకు తీసుకునే చర్యలపై కూడా శిక్షణ అందిస్తారని, వాటిని సమర్థవంతంగా అందిపుచ్చుకోవాలని పోలీస్ కమీషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అడిషనల్ ఎస్పీ ఎం. పిచ్చయ్య, వైస్ ప్రిన్సిపాల్ బి. మోహన్ (డీఎస్పీ), డీఎస్పీలు మల్లికార్జున్, మహేష్ బాబు, శ్రీనివాస్, విజయపాల్ రెడ్డి, గంగాధర్, శివరామయ్య తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉల్గేరా మౌలానా దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

తెలంగాణ పత్రిక జూన్ 16 మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాయికోడ్ మండల్ ఉల్గేరా గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ సీనియర్ లీడర్ మౌలానా దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన గ్రామస్తులు బి ఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.



# కేటీఆర్ కు సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



చిగురుమామిడి,జూన్16 (తెలంగాణ పత్రిక):ఫార్ములా - కేసు విచారణకు హాజరవుతున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు చిగురుమామిడి మండల బిఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలియజేస్తూ హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ తో కలిసి రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి సోమవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ కి చేరుకున్నారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విచారణలు,కమిషన్ల వలన రాజకీయ వేధింపుల వలన వెనక్కి తగ్గేది ఉండదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల అమలు మోసాన్ని ఎండబెట్టడంలో ఇవేమి బిఆర్ఎస్ పార్టీ ని ఆపలేవని ఎన్ని కుట్రలు చేసినా భారత రాష్ట్ర సమితి కాంగ్రెస్ పార్టీ 420 హామీలతో,డిక్లరేషన్ల పేరుతో ప్రజలకు చేసిన దగాను ఎండగడుతూనే ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి మండల నాయకులు బెజ్జంకి లక్ష్మణ్,సన్నీళ్ల వెంకటేశం, సర్వర్ పాషా,ముక్కెర సదానందం,సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### - మండల బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు గజ్జెల రాజశేఖర్ గౌడ్

ఇల్లంతకుంట జూన్ 16 తెలంగాణ పత్రిక రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి, స్థానిక సంస్థలు నిర్వహించాలని మండల బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు గజ్జెల రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్వరలో జరగనున్న గ్రామపంచాయతీల, మండల, జిల్లా పరిషత్లు ఎన్నికల్లో బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించేలా చట్టపరమైన రిజర్వేషన్ విధానాన్ని అమలు చేయాలని, శతాబ్దాల క్రితమే కుల గణన వచ్చిందని, ప్రస్తుతం రాజకీయ పార్టీలు వారికి అనుగుణంగా బీసీలను పావులాగా వాడుకుంటున్నారని ఆరోపించారు. బీసీలకు



అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

# రైతు నేస్తం, రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్రసెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి

జహీరాబాద్ ప్రతినిధి జూన్ 16( తెలంగాణ పత్రిక) రైతు నేస్తం కార్యక్రమం' 1031 రైతు వేదికలకు విడియో కాన్ఫరెన్స్ అనుసంధానము ప్రారంభోత్సవం మరియు రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని సోమవారం రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రారంభించారు ఈకార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ పట్టణ సమీపంలోని రంజోల్ గ్రామ రైతు వేదికలో రైతు నేస్తం విడియో కాన్ఫరెన్స్ అనుసంధానము ప్రారంభోత్సవం మరియు రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు రైతు నేస్తం కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డ సందేశాన్ని విడియో కాన్ఫరెన్స్ అనుసంధానము ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈకార్యక్రమంలో ఎడిఎ భిక్షపతి జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ రాములు సీనియర్



నాయకులు శ్రీకాంత్ రెడ్డి ప్రతాప్‌రెడ్డి సుభాష్‌రెడ్డి రంగా అరుణ్‌కుమార్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్‌రెడ్డి భీమశంకర్ అక్బర్ ఇమామ్‌పటేల్ సంజీవరెడ్డి మరియు వ్యవసాయ శాఖ అధికారులు రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు

# టీ వై జె ఎఫ్ జర్నలిస్టు పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ

### - టీ వై జె ఎఫ్ఐ జహీరాబాద్ అధ్యక్షులు అనిల్ కుమార్

జహీరాబాద్ ప్రతినిధి జూన్ 16( తెలంగాణ పత్రిక)నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో నూటికి నూరు శాతం ఫీజు రాయితీని కల్పించాలని ( టీ వై జె ఎఫ్) తెలంగాణ యూత్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తనుగుల జితేందర్ రావు ఆదేశాల మేరకు జహీరాబాద్ అధ్యక్షులు అనిల్ కుమార్ ఉపాధ్యక్షుడు నగేష్ ఆధ్వర్యంలో సోమవారం నాడు సంగారెడ్డిలో డిఈఓ వెంకటేశ్వర్లు ను కలిసి వినతి పత్రం సమర్పించారు టీ వై జె ఎఫ్ జహీరాబాద్ అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి తమ సంఘం పాటుపడుతుందని వివరించారు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు ఈ క్రమంలో



చాలామంది జర్నలిస్టులు తమ కుటుంబాన్ని కూడా పట్టించుకోవడంలేదని అన్నారు పేద మధ్యతరగతి వర్గాల వారే ఎక్కువమంది జర్నలిస్టులు ఉన్నారని చెప్పారు ప్రైవేట్ విద్యాసంస్థల్లో వారి పిల్లలకు ఫీజు రాయితీ కల్పించడం ద్వారా ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు

# వివో ప్రతి నిధులకు సేర్ప్ ప్రాజెక్ట్ అంశాల పై శిక్షణ

నర్సంపేట జూన్ 16 (తెలంగాణపత్రిక) గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అద్వర్యం లో ప్రశాంతి మండల సమాఖ్య కార్యాలయం లో ఈ ఆర్థిక సంవత్సరం కొత్తగా ఎన్నికైన గ్రామ సంఘం ప్రతినిధులకు సేర్ప్ ప్రాజెక్ట్ అంశాలపై, నాయకత్వం పైన, ఆర్థిక లావా దేవిల పైన, వివో నిర్వహణ పైన రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మండల ప్రాజెక్ట్ మేనేజర్ గుజ్జుల రాజ్ కుమార్ తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లా సమాఖ్య నుండి సిర్పిలుగా వచ్చిన రజిత, సౌందర్యల ద్వారా ప్రతినిధులకు శిక్షణ అందించారు. ఈ కార్యక్రమం లో మండల సమాఖ్య నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు ఇనుముల సరిత, కార్యదర్శి ఓరుగంటి హిమారాణి, కోశాధికారి ఎద్దు జ్యోతి తో పాటు వివిధ గ్రామాల వివో అధ్యక్షా, కార్యదర్శి, కోశాదికారులకు శిక్షణ



అందించారు. సిసిలు పద్మ, బాబు, సంధ్యారాణి యం యస్ ఏ అరుణ, ఆపరేటర్ రంజిత్ మొదలగువారు పాల్గొన్నారు.

# కేటీఆర్ మద్దతుగా హైదరాబాద్ తెలంగాణ భవన్ కి చేరుకున్న ఎమ్మెల్యే మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్

జహీరాబాద్ ప్రతినిధి జూన్ 16(తెలంగాణ పత్రిక)రాష్ట్ర మాజి మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ఆదేశాల మేరకు ఈరోజు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ ఫార్ములా కేసులో సిబిఐ ఎదుట హాజరవుతున్న సందర్భంగా వారికి మద్దతుగా హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ కి చేరుకున్న శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు జహీరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు ఈ సంధర్భంగా మ్మెల్యే మాట్లాడుతూ పరిపాలనలో విఫలమైన కాంగ్రెస్ పార్టీ కావాలనే ప్రతిపక్ష నేతలను తప్పుడు కేసుల్లో ఇరికించి విచారణ పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఫార్ములా - ఈ రేస కేసులో మళ్లీ కేటీఆర్ గారికి ఏసీబీ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారుఎమ్మెల్యే గారితో పాటు గా జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశం న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ నాల్కల్ మండల మాజీ జడ్పిటిసి స్వప్న భాస్కర్ పాక్స్ చైర్మన్ మచ్చేందర్



నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బండి మోహన్ మాజీ పట్టణ అధ్యక్షులు మోహియుద్దీన్ మాజీ ఆలయ చైర్మన్ నరసింహా గౌడ్,మొగుడంపల్లి మండల పార్టీ జనరల్ సెక్రెటరీ గోపాల్ జహీరాబాద్ మండల బీసీల అధ్యక్షులు అమిత్ కుమార్ మాజీ సర్పంచ్ లు బస్వరజ్ ప్రభు పటేల్ నాయకులు ప్రవీణ్ కుమార్ అశోక్ పాటిల్ రాథోడ్ భీమ్రావు నాయక్ వసీం తదితరులు

# పోయిన సెల్ ఫోన్ ను బాధితునికి అప్పగించిన ఎస్సై

**- పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన బాధితుడు**

నర్సంపేట జూన్ 16 (తెలంగాణపత్రిక)దుగ్గొండి మండలం పొనకల్ గ్రామానికి చెందిన కొత్తకొండ రవి వర్మ మొబైల్ మిస్ట్ కాగా సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా వెతికి వారికి అప్పగించిన దుగ్గొండి ఎస్సై ఆర్ రణధీర్. పోయిన సెల్ ఫోన్ ను అప్పగించడంతో ఎస్సై కి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన కొత్త కొండ రవి కుటుంబ సభ్యులు. అలాగే ప్రజల నుండి పోలీసులకు వెల్లువెత్తుతున్న అభినందనలు. ఎస్సై ఆర్ రణధీర్ మాట్లాడుతూ సెల్ ఫోన్ పోయిన లేదా దొంగిలించబడిన మీరు వెంటనే మీ నెట్వర్క్ ప్రొవైడర్ కు తెలియజేయాలి తద్వారా వారు దానిని బ్లాక్ చేయవచ్చు ఇతరులు దానిని ఉపయోగించకుండా ఆపవచ్చు కేంద్ర ప్రభుత్వం సి ఇ ఐ ఆర్ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అనే వెబ్సైట్ను రూపొందించబడింది .ఈ వెబ్సైట్లో పోగొట్టుకున్న సెల్ఫోన్లో వివరాలను నమోదు చేయడం ద్వారా పోలీసులు సులభతరంగా



స్వాధీనం చేయవచ్చు ఫోన్లను యజమానులకు తిరిగి అప్పగించే అవకాశం ఉందని. ప్రజలు సీ ఈ ఐ ఆర్ అనే యాప్ ను వినియోగించాలని ఎస్ఐ ఆర్ రణధీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాకేష్ రంజిత్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# చేగుంట మండలం చందయిపేట గ్రామంలో శ్రీ దుర్గ భవాని జాతరకు విచ్చేసి.సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి

మెదక్ జిల్లా చేగుంట మండల్ 16 తెలంగాణ పత్రిక అమ్మవారి ఆశీస్సులు పొందిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి మరియు వారితోపాటు నర్సపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మాజీ ఫ్యాక్స్ చైర్మన్ వెంగళరావు, పద్మ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మోజామిల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ బీసీ సెల్ అధ్యక్షుడు అన్నమాంజనేయులు కిసాన్ సెల్ అధ్యక్షుడు చౌదరి శ్రీనివాస్ ట్రెజరర్ బాల్ రెడ్డి దుబ్బాక అసెంబ్లీ యువజన కాంగ్రెస్ కార్యదర్శి సాయి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు పబ్బ నగేష్, అంజ గౌడ్, మహుమద్ అలి, సంద్రుగు శ్రీకాంత్, బాస రాజ్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**

ఇబ్రహీంపట్నం జూన్ 16 (తెలంగాణ పత్రిక):-వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి వైద్యాధికారులకు సూచించారు.రాష్ట్రంలో వర్షాలు కురుస్తుండడంతో విష జ్వరాలు ప్రభలే అవకాశం ఉన్నందున సరిపడా మందులను నిలువ చేసుకొని సిద్ధంగా ఉండాలని ప్రజలకు 24 గంటల వైద్య సదుపాయం కల్పించాలని అన్నారు.



# ఘనంగా ఎఫ్.ఎల్.ఎన్ మరియు ఎల్.ఐ.పి దినోత్సవం నిర్వహణ

ఎన్.శంకర్,మండల విద్యాధికారి,సదాశివపేట మండలం.సోమవారం రోజున బడిబాట కార్యక్రమంలో భాగంగా నందికంది ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలలో ఎఫ్.ఎల్.ఎన్ మరియు ఎల్.ఐ.పి దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్. శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఎంఓ వెంకటేశం మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా నేడు ఎఫ్.ఎల్.ఎన్ మరియు ఎల్.ఐ.పి దినోత్సవం పురస్కరించుకొనిగత విద్యాసంవత్సరంలో విద్యార్థుల యొక్క తరగతి వారీగా ఆశించిన అభ్యసన ఫలితాలు, సబ్జెక్టు వారిగా ప్రదర్శించారని,అన్ని తరగతులలో విద్యార్థుల ద్వారా తయారుచేసిన చార్టులు మరియు టి.ఎల్.ఎమ్ ప్రదర్శించారని,ఎఫ్.ఎల్.ఎన్ ఆడియో సాంగ్ ప్లే చేస్తూ విద్యార్థులను అహ్లాదభరిత వాతావరణంలో క్విజ్ పోటీలు నిర్వహించారని తెలిపారు.ఎం.ఈ.ఓ మాట్లాడుతూ పాఠశాలలో గల విద్యార్థుల ప్రగతి ప్రదర్శన,వారి కృత్యాలను తల్లిదండ్రుల ముందు



ప్రదర్శించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్.ఎంలు వినయ్ కుమార్,రాజశ్రీ,హెచ్.ఎం బసవయ్య,సిఆర్పిలు ఝాన్సీరాణి,రాజేశ్వర్,టీచర్స్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# రైతు భరోసాకు రైతుల నుండి దరఖాస్తుల ఆహ్వానం..

**- మండల వ్యవసాయ అధికారి గణేష్..**

వీణవంక ప్రతినిధి, జూన్ 16( తెలంగాణ పత్రిక)తెలంగాణ ప్రభుత్వం వానాకాలం (ఖరీఫ్)-2025లో కొత్తగా పట్టాలు పొందిన రైతులు (కటాఫ్ తేదీ .05.06.2025 వరకు ధరణి/భూ భారతి లో నమోదైన పట్టాలు)రైతు భరోసా కొరకు దరఖాస్తులు చేసుకోవచ్చు .ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రైతులు కింద ఇచ్చిన డాక్యుమెంట్స్ సంభందిత ఏ ఈ ఓ కు సమర్పించగలరు.రైతు భరోసా అప్లికేషన్ ఫారం, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ (గమనిక :గతంలో నమోదు అయిన రైతులు కొత్తగా ఎటువంటి దరఖాస్తులు ఇవ్వవలసిన అవసరం లేదు) చివరి తేదీ ఈ నెల 18 వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవచ్చని,




వ్యవసాయ అధికారులు ఓ ప్రకటనలో తెలియజేశారు.


# పేకాట స్థావరం పై దాడి..నలుగురిపై కేసు నమోదు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 16 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్సై ప్రేమానందం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ మండల కేంద్రంలోని నర్సింగాపురం స్వామి తండ్రి సత్తయ్య ఇంట్లో పేకాట ఆడుతున్నారని నమ్మదగ్గ సమాచారంతో వారి ఇంటిపై దాడి చేయగా నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతు పట్టుబడ్డారు నర్సింగాపురం స్వామి తండ్రి సత్తయ్య ఎండి అమీర్ తండ్రి హైమద్, పెంటం శంకర్ తండ్రి పోచయ్య, నాగారపు రాజు తండ్రి మల్లయ్య వారి నుండి 8200 నగదు పేకాట ముక్కలు మూడు సెల్ ఫోన్లు రెండు బైకులు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు ఎవరైనా మండలంలో పేకాట ఆడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎస్సై ఎస్ ప్రేమానందం హెచ్చరించారు



# ఐఐటి.నీట్ ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన స్ఫూర్తి కళాశాల విద్యార్థులు






మేడ్చల్ జూన్ 16 (తెలంగాణ పత్రిక):- జాతీయ స్థాయిలో నిర్వహించే ఐఐటి, నీట్ ప్రవేశ పరీక్షల్లో మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి సత్తా చాటారు. 2024 - 25 విద్యా సంవత్సరంలో స్ఫూర్తి జూనియర్ కళాశాల నుండి ఇంటర్మీడియట్ ఎంపీసీ పూర్తి చేసి ఐఐటి జేఈఈ మెయిన్స్ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 826 ర్యాంకుతో మేడ్చల్ మండలం రాజ బొల్లారం తండా గ్రామానికి చెందిన కరంతోడ్ బబ్లు నాయక్ ఐఐటి ఖరగ్ పూర్ లో మొదటి ప్రయత్నంలోనే సీటు సాధించారు. స్ఫూర్తి జూనియర్ కళాశాలలో బైపిసి గ్రూప్ పూర్తిచేసుకుని నీట్ ప్రవేశ పరీక్షల్లో శ్రీ వైష్ణవి, ఎస్. వైష్ణవి, శ్రీనిధి, విష్ణువర్ధన్ రెడ్డి లు ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచిర్యాంకులను సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి ర్యాంకులను సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం సోమవారం ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కమలాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ దేవరాజ్ లు మాట్లాడుతూ మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్షల్లో ఐఐటి తో పాటు నీట్ ప్రవేశ పరీక్షల్లో మంచి ర్యాంకులను సాధించడం అభినందనీయమని అన్నారు. కళాశాల యాజమాన్య సభ్యుల కృషితో అధ్యాపకుల ఉత్తమ బోధనతో విద్యార్థుల పట్టుదలతో ఇలాంటి గొప్ప ర్యాంకులను సాధించినట్లు తెలిపారు. మేడ్చల్ పట్టణంలో ఇలాంటి ర్యాంకులు సాధించడం స్ఫూర్తి కళాశాలకే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు మంజుల ప్రకాష్, గణేష్, రామ్ శంకర్, సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజులు ఉచిత యోగ శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోండి...

**- ఎస్ ఆర్ కె వి ప్రధానా చార్యులు బండిరాజల శంకర్**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 21 (తెలంగాణ పత్రిక ) ఈ నెల 21 తేది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 18,19,20 తేదీలలో మూడు రోజులు ఉచిత యోగ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు వివేకానంద యోగా కేంద్రం,ఆలేరు నిర్వాహకులు బండిరాజుల



శంకర్ అన్నారు.17.06.2025 సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభ సమావేశం ఉంటుందని, 18 నుండి 20 వరకు ప్రతిరోజు ఉదయం ఆరు గంటల నుండి ఏడున్నర గంటల వరకు తరగతులు ఉంటాయని శంకర్ తెలిపారు.ఆసక్తి ఉన్న స్త్రీలు, పురుషులు మరియు 12 సంవత్సరాలు నిండిన బాలబాలికలు మంగళవారం సాయంత్రం జరిగే ప్రారంభ సమావేశానికి తప్పక రావాలని, ఈ సదవకాశాన్ని అందరు వినియోగించుకోవాలని బండిరాజుల కోరినారు.

# విద్యుత్ సిబ్బందిపై దోమకొండ ఎంపీడీవో ఆగ్రహం

కామారెడ్డి ,జూన్ 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో జన పోసాల మధ్య గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ ఎలాంటి కంచె లేకపోవడంతో గ్రామపంచాయతీ సిబ్బంది సోమవారం విద్యుత్ షాక్కు గురైన విషయాన్ని తెలుసుకొని మండల కేంద్రంలో అన్ని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఎంపీడీవో సోమవారం సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనావాసాల మధ్య ఉండే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశిస్తూ సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు



# రైతు వేదికలల్లో రైతునేస్తం కార్యక్రమం ప్రారంభం

వీణవంక ప్రతినిధి,జూన్ 16( తెలంగాణ పత్రిక) తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతునేస్తం కార్యక్రమాన్ని రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనుసంధానము చేస్తూ, సోమవారంప్రారంభించారు.మండలంలోని వీణవంక, వల్భాపూర్, చల్లూరు గ్రామాలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్రెడ్డి రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ, కార్యక్రమానికి ఆయా రైతు వేదికల పరిదిలోని రైతులు హాజరై సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీక్షించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రజిత, మండల వ్యవసాయాధికారి గణేష్, ఆస్ఐలు రవి, నర్సయ్య, ఏఈఓలు రాకేశ్, అచ్యుత్, గౌతమి, శ్రావణ్, రైతులు పాల్గొన్నారు.



# సైదోని గడ్డ తండా ప్రజల సమస్యలు పరిష్కరిస్తా ఎంపీ ఈటల రాజేందర్





మేడ్చల్ జూన్16(తెలంగాణ పత్రిక):- ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని సైదోని గడ్డ తండాల సమస్యలు పరిష్కరిస్తానని మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని సైదోని గడ్డ తండాను ఎంపీ ఈటల రాజేందర్ సోమవారం సందర్శించారు. గ్రామంలో పర్యటిస్తూ తాండలోని అంగన్వాడి కేంద్రాలను డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నగరానికి కూత వేటు దూరంలో ఉండి రోడ్డు మీద నుండి లోపల రావడానికి స్ట్రీట్ లైట్లు లేక తండా ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. అనేక సంవత్సరాలుగా ఈ గ్రామంలోని మురికి నీళ్లను పంట పొలాలకు తరలిస్తున్నారని, ఆ నీళ్ల పారుతుంటే దుర్గంతో వరి కోసే సమయంలో వరి కోత మిషిన్లు కూడా రావడం లేదని తండా వాసులు వాపోయారు. మురికి కాల్వల సమస్య తీర్చాలని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారని పేర్కొన్నారు. ఈ సమస్యల ను త్వరలో పరిష్కరిస్తానని తెలిపారు. అంతకుముందు ఎంపీ ఈటల రాజేందర్ సైదోని గడ్డ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నందా రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి, మాజీ రూరల్ అధ్యక్షుడు విక్రం రెడ్డి, సీనియర్ నాయకులు నా రెడ్డి నందరెడ్డి ఎల్లంపేట మున్సిపల్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, మాజీఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్, నాయకులు మోహన్ రెడ్డి హైమావతి షామీర్పేట్ మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, నరసింహారెడ్డి, జాకట ప్రేమ్ దాస్, వంశీ రెడ్డి, రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొడిత్యాల కృష్ణమూర్తి ఫ్యామిలీని పరామర్శించిన టిఆర్ఎస్ పార్టీ కవిత




తెలంగాణ పత్రిక జూన్ 16 జగిత్యాల జిల్లా ప్రతినిధి గత నెలలో మే 1 కోడిత్యాల కృష్ణమూర్తి బి ఆర్ ఎస్ కార్యకర్త బస్సు ఆక్సిడెంట్ తో చనిపోయిన కారణం గా ఈ రోజు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరామర్శించారు. యాక్సిడెంట్లు గల పూర్తి వివరాలు తెలుసుకుంటారని చెప్పాను వారి వెంట జగిత్యాల జిల్లా తొలి జడ్పీటీసీ దావా వసంత సురేష్ 48 వార్డ్ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ మరియు టిఆర్ఎస్ యూత్ టౌన్ సెక్రటరీ 47 వార్డ్ కాంటెస్ట్ కౌన్సిలర్ కోటగిరి సుమన్... కోటగిరి మోహన్ మరియు టిఆర్ఎస్ ఎస్కే అలీమ్ అక్బర్ వెంకటేష్ మైల రాజు టిఆర్ఎస్ మహిళా ప్రెసిడెంట్ రజియా బేగం ఎండి సమీనా టి ఆర్ నగర్ టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం..

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 16 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న యువతి యువకుల నుండి ప్రభుత్వ మరియు ప్రైవేటు పారిశ్రామిక శిక్షణ సంస్థలలో (%ఴ×% ) 2025-2026,2027 మొదటి విడత ప్రవేశానికి గాను దరఖాస్తులు(అడ్మిషన్లు) ప్రారంభించబడినవి చివరి తేదీ :21.06.2025. కావున విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు,ఎస్ ఎస్ సి,కుల ధ్రువీకరణ పత్రం,బోనఫైడ్ సర్టిఫికెట్లు మొదటి తరగతి నుండి పదవ తరగతి వరకు మొదలగునవి ఆన్లైన్ లో అప్లోడ్ చేసుకోవాలని బి.హరికృష్ణ ప్రిన్సిపాల్/కన్వీనర్ ప్రభుత్వ ఐటిఐ ఆలేరు వారు తెలిపారు.ఈ అడ్మిషన్లు ఆన్లైన్ పద్ధతిన జరుపబడును వెబ్సైట్ అడ్రస్ %ట్ట్రీజూ://ఠఱ. వశ్రీఖఅస్త్రుఖఝ.స్త్రశీజ.ఱఅ%సంప్రదించవలసిన మొబైల్ నెంబర్:: 9866843920 .

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు భూమి పూజ



గొల్లపల్లి జూన్ 16తెలంగాణ పత్రిక తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం గొల్లపల్లి మండలం లోని రాఘవపట్నం గ్రామంలో, సోమవారం ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు ఈకార్యక్రమంలో కాసారపు ప్రవీణ్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఊట్కూరి సురేందర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కోలకాని జలంధర్, చిట్యాల శ్రీకాంత్ ,బోయపోతు రాజేశం, కొలకని అశోక్, కొలకని మల్లయ్య,ఇండ్ల లచ్చయ్య ,కుంబాల లచ్చిరెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచాయతీ కార్యదర్శి నరేష్, పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు రెవెన్యూ సదస్సు

దుబ్బాక ప్రతినిధి, జూన్16(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండలం రాజక్కపేట గ్రామం, మధిర గ్రామం ఎల్లాపూర్ లో నేడు రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు సోమవారం దుబ్బాక తహశీల్దార్ సంజీవ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ అవకాశం రెండు గ్రామాల ప్రజలు వారి సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

# నెరవేరనున్న పేదల సొంతింటి కల...







- పేదల సొంతింటి కళ నెరవేరుస్తున్న కాంగ్రేస్ ప్రభుత్వం
- ఇల్లు లేకుండా ఎలాంటి నిరుపేద ఉండకూడదనే మా పార్టీ లక్ష్యం
- అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు.
- నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేశాం.
- అదనంగా 1000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం
- అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం.
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 16 ( తెలంగాణ పత్రిక ) ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదింటి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని, అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యేచింతకుంట విజయరమణ రావు అన్నారు.పెద్దపల్లి మండలం నిట్టూర్, తుర్కలమద్దికుంటపలు గ్రామాల్లో సోమవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి ఇండ్లకు ముగ్గు పోసి ఇంటి నిర్మాణాల పనులను ప్రారంభించారు.అనంతరం తుర్కమద్దికుంట గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా పిల్లలకు దుస్తువులు అందజేసి పిల్లలకు అక్షరాభ్యాసం చేపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ప్రవేశపెట్టే ఏ పథకం అయినా ప్రజలకు చేరువలోకి తీసుకొస్తానని అన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన అనతికాలంలోనే పేదలకు తగిన న్యాయం చేసిందన్నారు. ఇవే కాక ఎన్నో ప్రజారంజక పథకాలతో పేదలకు సాయం అయితుందన్నారు.పార్టీలు రాజకీయాలకతీతంగా పేదలసంక్షేమం కోసం కృషి చేస్తానని బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరు పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. కక్ష సాధింపు చర్యలకు తమ ప్రభుత్వం దూరంగా ఉంటుందని గత ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారుల పేర్లు మార్చకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రూ 6 కోట్లకు పైగా ఖర్చు పెట్టి వసతులు కల్పించి అందించామని అన్నారు.రైతన్నలకు 21 వేలకోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.గతంలో ఎన్నికల ముందు హడావుడిగా పూర్తికాని ఇండ్లకు, కరెంట్ స్ట్రీట్ లైట్ రోడ్లు, త్రాగు నీరు, డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌలిక సదుపాయాలు లేకుండానే లబ్ధిదారులను ఎంపిక చేశారని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులు కల్పించి 466 ఇండ్లు పంపిణీ చేశామని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ. 38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామస్థులు పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో తదితరులు ఎమ్మెల్యే ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప,ఎనగందుల ప్రదీప్,అరె సంతోష్,బండారు రామూర్తి, కాలబోనా మహందర్,సంధవేనా రాజేందర్, యెడల్లు శెంకర్, కట్కూరి సుధాకర్ రెడ్డి,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాల నరేష్ కోలా అనిల్, గర్నేనేని సంపత్ రావు, నారాయణ, ఆంజనేయ రావు,అర్కూటీ సంతోష్,రాజేశం, వీరన్న,రాజయ్య,మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శాఖ మహాసభల్లో నూతన కమిటీ ఎన్నుకోలు



కార్మికుల, ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుంది %-% నర్రా గిరి,ఎయిర్‌పోర్ట్ కాలనీలో కమిటీ ఎన్నికలు %-% అన్నెపు ప్రభు, హరి ఏకగ్రీవ ఎన్నికశంషాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని ఎయిర్‌పోర్ట్ కాలనీలో సోమవారం నాడు సిపిఐ పార్టీ శాఖ మహాసభ ఘనంగా నిర్వహించబడింది. ఈ మహాసభ సందర్భంగా నూతన శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో అన్నెపు ప్రభు శాఖ కార్యదర్శిగా, హరి సహాయక కార్యదర్శిగా పదవీ బాధ్యతలు చేపట్టారు.సభకు శంషాబాద్ మండల కార్యదర్శి, బి ఓ సి రాష్ట్ర కమిటీ సభ్యుడు నర్రా గిరి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు, బి ఓ సి రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నెపు ప్రభు, బి ఓ సి మండల కార్యదర్శి రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కార్మికుల సమస్యలు రోజురోజుకీ తీవ్రమవుతున్నాయని, నిరుద్యోగ సమస్యపై ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.నర్రా గిరి మాట్లాడుతూ “కార్మికుల, ప్రజల హక్కుల కోసం వామపక్ష పార్టీలు నిరంతరం పోరాడుతున్నాయి. ప్రైవేటీకరణ పెరుగుతున్న ఈ సమయంలో, వాస్తవ సమస్యలపై ప్రజా ఉద్యమాలు ఒక్కటే మార్గం,” అని పేర్కొన్నారు.ఆర్. యాదగిరి మాట్లాడుతూ “శాశ్వత ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం ఉంది. కార్మికుల హక్కులు క్షీణిస్తున్నాయి. ప్రభుత్వాలు కార్మికులకు దూరంగా వ్యవహరిస్తున్నాయి. పోరాటమే పరిష్కారం,” అని తెలిపారు.నూతనంగా శాఖ కార్యదర్శిగా ఎన్నికైన అన్నెపు ప్రభు మాట్లాడుతూ %-% “పార్టీపై ప్రజల్లో నమ్మకం పెంచేలా పనిచేస్తాం. శంషాబాద్ ప్రాంత సమస్యలపై పోరాటానికి సిద్ధంగా ఉన్నాం. బలమైన శాఖగా పనిచేయాలన్న సంకల్పంతో ముందడుగు,వేస్తున్నాం,”అన్నారు.సమావేశంలో కాలనీల మౌలిక సదుపాయాలు, నీటి సరఫరా లోపాలు, డ్రైనేజ్ సమస్యలు, వృద్ధుల పెన్షన్లు, యువత నిరుద్యోగం వంటి అంశాలపై తీవ్రంగా చర్చ



జరిపారు. అలాగే పార్టీ బలోపేతం, రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రత్యామ్నాయ రాజకీయాలపై వ్యూహరచన జరిగింది.మహాసభ ముగింపులో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేయగా, హాజరైన నేతలు వారిని అభినందించారు. ప్రతి కార్యకర్త ప్రజలతో కలసి పని చేసి, ప్రజా నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు.

# గ్రామ గ్రామన్న పట్నాలలో బీసీ సంఘాలు ఏర్పాటు...

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూన్ 16,శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్, ఆధ్వర్యంలో కొండాపూర్ డివిజన్ కమిటీ నిర్మాణం క్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. బిసీ కులాల బీసీ సంఘాల ఐకమత్యం కొరకు రాజ్యాధికార సాధనలో భాగంగా గ్రామ గ్రామాన పట్టణాల్లోనూ ప్రతి కాలనీలో బిసి సంఘాలు కమిటీలు ఏర్పాటు చేసే క్రమంలో కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ బీసీ ఆఫీసులో కొండాపూర్డివిజన్ బీసీ మహిళా సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది, శ్రీమతి విజయలక్ష్మి ని కొండాపూర్ డివిజన్ అధ్యక్షురాలిగా నియామాకం జరిగింది.రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుండి గ్రామీణ ప్రాంతమైన పల్లెటూర్ల వరకు బీసీ కమిటీలు సంఘాలు ఏర్పాటు చేద్దామని బీసీ ఐక్యవేదిక బీసీ ఫెడరేషన్ ముందుకు వచ్చింది. కొండాపూర్ డివిజన్ బీసీ కార్యకర్తలు నాయకుల ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరీ రామచందర్ యాదవ్ బృందం పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి బి కృష్ణ, మియాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శేర్లింగంపల్లి ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, మరియు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు యాదగిరి యాదవ్ ప్రసంగించడం జరిగింది. వారి సందేశంలో బీసీ లందరూ ఐకమత్యంతో అధికారం సాధించాలని గల్లీ నుండి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వరకు ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఉద్యమించి గట్టిగా పోరాటం చేయాల్సిన అవసరం ఏర్పడిందిఅని అందరూ ఐకమత్యంతో అధికారం సాధించుకొని మన కార్పొరేటర్ మన ఎమ్మెల్యే మన ముఖ్యమంత్రి ఇలా అధికారం హస్తగతమైతే పేదరికం పోవడమే కాకుండా విద్యా వైద్యం తో పాటు తో పాటు అన్ని సమస్యలు తీరుతాయని పేర్కొన్నారు రాష్ట్ర బీసీ



ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మాట్లాడుతూ కొండాపూర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలుగా విజయలక్ష్మి ని శుభాకాంక్షలు తెలియజేశారు, బీసీలు ఏకం కావాలని మనకు అనేక సమస్యలు ఉన్నాయి విద్య వైద్యం ఉపాధి మరియు రాజకీయ ఆర్థిక సామాజిక సమస్యలు తీరటానికి పోరాటం చేయాలని ఏకమై అందరు కలిసి రావాలని మన ఐకమత్యం బలమని బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బేరి రామచంద్ర యాదవ్ తన ప్రసంగంలో మహిళలందరూ ఏకం కావాలని ప్రతి కాలనీలో సంఘాలు ఏర్పాటు చేయాలని కాలనీ లోఎలాంటి సమస్యలు ఉన్న కుటుంబాల పరంగా బీసీల అందరికీ మేమున్నామని ప్రభుత్వం బీసీలది అయితే అన్ని సమస్యలు తీరుతాయని గ్రామ స్థాయి నుండి హైదరాబాద్ పట్టణం వరకు బీసీ సంఘాలు ఏర్పాటు చేస్తామని అధికారమే అంతిమ లక్ష్యంగా బీసీలందరిని ఏకం చేస్తామని బీసీ సీఎం అయ్యే వరకు నిద్రపోమని ఇందులో భాగంగా మహిళలు యువత మరియు బిసి లందరూ ఏకమై ఐకమత్యంతో పోరాటంలో పాల్గొనాలని, అధికారం బహుజనులకు వచ్చేవరకు పోరాడుదామని అందరు సహకరించాలని కోరడం జరిగింది. ఓటు ఆయుధం మన ఓటు మనవాళ్ళకి వేసుకుని గెలిపించుకుందాం. స్థానిక ఎన్నికల్లో మన సత్తా చూపెడదామని పేర్కంటున్నారు బేరిరామ్ చంద్ర యాదవ్ తో పాటు ఆర్కే సాయన్న ముదిరాజ్ ,అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్,బి కృష్ణ ,నర్సింగ్ ముదిరాజ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు యాదగిరి యాదవ్ సాయిలు మహిళా కోఆర్డినేటర్ లలితారాణి నూతనంగా నియమితులైన విజయలక్ష్మి మహిళా సంఘాలు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు,

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143


# నమ్ముకున్నోళ్ళకే నరకం చూపిస్తున్న కౌలు దారుడు

- అన్యాయం ముందు న్యాయం విలవిల
- అన్యాయాన్ని అందలమెక్కిస్తున్న అధికారులు
- భూమి కొనుగోలుకు సాక్షులు వీరే ప్రస్తుతం దాడులు చేసేది వీరే
- రైతు కుటుంబంపై విచక్షణరహితంగా భౌతిక దాడులు..
- మహిళా రైతుపై భౌతిక దాడి చేస్తే చర్యలు ఉండవా..?
- మహిళల రక్షణ పట్ల కొత్త చట్టాలు తెస్తున్న ప్రభుత్వం... తుంగలో తొక్కుతున్న అధికారులు..
- పలుమార్లు కేసులు పెట్టిన బాధితులు- పట్టించుకోని అధికారులు
- కోర్టు ఆదేశాలను ధిక్కరించి... నిర్లక్ష్యపు ధోరణిలో పోలీసులు..?
- ప్రాణాలు తీసిన దిక్కులేని స్థితిలో బాధిత రైతు కుటుంబం..
- కోర్టు ఉత్తర్వుల ప్రకారం భూమి కొనుగోలు రిజిస్ట్రేషన్, భూమి అగ్రిమెంటు ప్రకారం న్యాయం చేయాలని బాధిత రైతు కుటుంబం ఆవేదన..
- ఇరువురి ఫిర్యాదుల మేరకు కేసు నమోదు.. సివిల్ కేసుల పట్ల నాకు ఎలాంటి సంబంధం లేదు.. ఎస్సై రాజేష్ రెడ్డి..





నర్సంపేట జూన్ (తెలంగాణపత్రిక)తన వ్యవసాయ భూమిని మరో వ్యక్తికి అమ్ముకొని కౌలుదారు అవతారమెత్తిన ఒక వ్యక్తి పక్కనే ఉన్న ఒక రైతు కుటుంబానికి చుక్కలు చూపిస్తున్నాడు.తన సొంత భూమి ఉన్నప్పుడు పక్కనే ఉన్న రైతుతో సన్నిహితంగా ఉంటూ పక్కలో ఇప్పుడు బల్లెంల మారాడు.తనకున్న వ్యవసాయ భూమిని మరొక వ్యక్తికి అమ్ముకొని అదే భూమిని కౌలుకు చేస్తూ పక్కనే ఉన్న రైతు కుటుంబంపై భౌతికదాడులకు తెగబడుతున్నాడు. కౌలుదారు కొనుగోలు చేసిన వ్యక్తి ఆయనను పక్కనే ఉన్న రైతు కుటుంబంపై ఒసిగొలుపుతూ అంటిఅంటకుండా వ్యవహరిస్తున్నాడు.నిత్యం కౌలుడారుడు చేసే దౌర్జన్యాలు,భౌతిక దాడుల పట్ల పోలీస్ స్టేషన్ వెళ్తే పట్టించుకోవడం మాట దేవుడెరుగు గాని బాధిత రైతు కుటుంబాన్ని బైండోవర్ చేసి ముప్పుతిప్పలు పెడుతున్న పరిస్థితి నెలకొన్నది.కోర్టు ఉత్తర్వులు తెచ్చిన కూడా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు.ఈ వ్యవహారం మొత్తం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలో జరుగుతున్నది.పూర్తి వివరాల్లోకి వెళ్ళితే.... చెన్నారావుపేట ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఒక రైతు కుటుంబ సభ్యులు సామల శాంత సాంబయ్య దంపతులు అదే గ్రామం నుండి ముదిగొండ వైపు వెళ్లే కంకర రోడ్డుకు సుమారు 3 ఎకరాల వ్యవసాయ భూమిని గత రెండు దశాబ్దాల క్రితం కొనుగోలు చేసి వ్యవసాయం చేసుకుంటున్నారు.రోడ్డుకు ఉన్న వీరి భూమి కింది మొదటి బాగాన చీమల కర్ణాకర్ సంబంధించిన ఎకరం వ్యవసాయ భూమి ఉన్నది.అలాగే కర్ణాకర్ కింద భాగాన కావటి ముత్యాలు అనే రైతు ఎకరం భూమి ఉన్నది.ఈ ముగ్గురు రైతులు సాంబయ్య,కర్ణాకర్,ముత్యాలు వ్యవసాయ భూములకు నీటి సౌకర్యం కోసం పొత్తుల భావి సాంబయ్య,కర్ణాకర్ ల భూముల్లో ఉన్నది. ఐతే కావటి ముత్యాలు తన అవసరా నిమిత్తం ఆ ఎకరం అమ్మకానికి నిర్ణయించుకున్నాడు.ముందుగా చీమల కర్ణాకర్ అనే రైతును భూమి అమ్మకం పట్ల తెలుపగా నేను కొనుగోలు చేయనని తేల్చి చెప్పేశారు.అనంతరం సామల శాంత సాంబయ్య రైతును అమ్మకం పట్ల అడుగగా వారు కొనుగోలు చేసేందుకు ఒప్పుకున్నారు.గ్రామ పెద్దల సమక్షంలో ఎకరాకు రూ.7 లక్షల 60 వేలకు మాట్లాడుకొని బయాన ఇచ్చి అగ్రిమెంట్ రాసుకున్నారు.మరల కొద్ది రోజుల తర్వాత చీమల కర్ణాకర్ ఆ భూమిని నేను కూడా తీసుకుంటామని పెద్దనుషుల సమక్షంలో మాట్లాడుకున్నారు.అనంతరం ముత్యాలుకు సంబంధించిన సర్వే నంబర్ 399 గల ఎకరం భూమి సామల శాంత సాంబయ్య,చీమల కర్ణాకర్ అదే రేటు ప్రకారంగా ఒక్కొక్కరు 20 గంటల చొప్పున కొనుగోలు చేసుకున్నారు.ఐతే కర్ణాకర్ అనే వ్యక్తి ఇందులో 20 గుంటలు అందులో 20 గుంటలు భూమి ఉండడం వల్ల విత్తనం నాటినప్పుడు గాని నాగడి దునినప్పుడు గాని ఇబ్బంది అవుతుందని ఇద్దరి భూమి సమాన ఒకె విధంగా ఉండేందుకు గాను కర్ణాకర్ కు సంబంధించిన 20 గంటల భూమిని సామల సాంబయ్యకు కలిపి .. ముత్యాలు వద్ద ఇద్దరి పొత్తుల కొనుగోలు చేసిన భూమిని కర్ణాకర్ కు కలిపే విధంగా పెద్దమనుషుల సమక్షంలో 2018లో నిర్ణయం చేసుకున్నారు అట్టి భూమిని సాంబయ్య పేరు మీద కర్ణాకర్ రిజిస్ట్రేషన్ కూడా చేపించారు. ముత్యాల దగ్గర కొనుగోలు చేసిన ఎకరం భూమిని చీమల కర్ణాకర్ పేరుమీద రిజిస్ట్రేషన్ చేసుకొని వ్యవసాయం చేసుకుంటున్నారు.ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేసే క్రమంలో డాక్యుమెంట్ ప్రకారం సర్వే నంబర్ 399 తో చేర్చి వారి ఒప్పందంలో భాగంగా కర్ణాకర్ కు గల 20 గంటల భూమిని సాంబయ్యకు మారుస్తూ తూర్పున భూమి కొనుగోలు చేసిన సాంబయ్య భూమి ,ఉత్తరము రెడ్డబోయిన సాయిలు,పడమర చీమల కర్ణాకర్,దక్షణం వైపు వాగు ఉన్నట్లుగా హద్దులు నిర్ణయిస్తూ భూమిని సాంబయ్యకు రిజిస్ట్రేషన్ చేస్తూ కర్ణాకర్ సాక్షిగా ఉన్నారు.మొత్తం భూమిని వారివారి ఒప్పందాల ప్రకారం కావటి ముత్యాలు వద్ద ఇద్దరి పొత్తుల కొనుగోలు చేసిన ఒక ఎకరం భూమిని కర్ణాకర్ తన భూమితో కలిపి 1 ఎకరం 20 గంటల భూమిని సాగుచేసుకుంటున్నాడు.అలాగే సామల సాంబయ్య తన 3 ఎకరాల భూమితో పాటు అగ్రిమెంట్ కర్ణాకర్ తో కుదుర్చుకున్న 20 గంటల భూమితో కలిపి గత ఏడేండ్లుగా సాగు చేసుకుంటున్నాడు.అలాగే వాటాల ప్రకారంగా వ్యవసాయ బావిని వాడుకుంటున్నారు. ఇక్కడ వరకు బాగానే ఉంది గత సంవత్సరం నర క్రితం చీమల కర్ణాకర్ తన ఎకరం 20 గంటల భూమిని నగేష్ అనే వ్యక్తి అమ్మకం చేశారు.పక్కనే ఉన్న లావన్ పట్టా భూమి గల వాగును దారి కోసం తన అధీనంలోకి తీసుకుందామని విక్రయదారులు కర్ణాకర్ తో ప్లాన్ చేయగా అది కాస్త బెడిసికొట్టింది.పైన రోడ్డు బాగం నుండి ఉన్న రైతు సామల శాంత సాంబయ్యను అడుగగా వారు ఒప్పుకోలేదు.ఎలాగైనా సాంబయ్య భూమి నుండి తన భూమిలోకి దారి తీసుకోవాలని కర్ణాకర్ ను నగేష్ ఒత్తిడి తెచ్చినట్లు తెలిసింది.ఐతే అదే భూమిని నగేష్ అనే వ్యక్తి అమ్మకం చేసిన కర్ణాకర్ కు కౌలుకు ఇచ్చాడు.దీంతో సాంబయ్య భూమిలో నుండి ఎలాగైనా దారి పొందాలని భావించిన క్రయ విక్రయ దారులు రంగం సిద్ధం చేసుకున్నారు.ఈ నేపథ్యంలో భూమిని విక్రయించిన చీమల కర్ణాకర్ అదే భూమికి కౌలుదారుగా అవతారమెత్తాడు.గత ఏడు సంవత్సరాలుగా సాగుచేసుకుంటున్న సాంబయ్య కుటుంబంపై దాడులకు పాల్పడటం మొదలుపెట్టారు.మీరు సాగుచేసుకుంటున్న 20 గంటల భూమి మాదే అంటూ 2024 జనవరి నెలలో సామల శాంత సాంబయ్య దంపతులపై దాడి చేసి వ్యవసాయ బావికి సంబంధించిన మోటార్,స్టార్టర్ లను చీమల కర్ణాకర్,అతని సోదరుడు సతీష్ లు ధ్వంసం చేశారు.వెంటనే బాధితులు స్థానిక చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.కొద్ది రోజులకే మొక్కజొన్న పంటపై కర్ణాకర్,సతీష్ లు గడ్డిమందు ప్రయోగం చేశారు.మరల బాధితులు శాంత సాంబయ్య దంపతులు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.మరుసటి రోజున అదే మొక్కజొన్న పంటను ట్రాక్టర్ తో ఫాల్టర్ కొట్టించి దున్నించి నాపై కర్ణాకర్,సతీష్ లు మహిళా అనే ఇంగితజ్ఞానం లేకుండా విచక్షణ రహితంగా దాడి చేశారని బాధితురాలు సామల శాంత ఆరోపించారు.ఐనప్పటికీ పోలీస్ స్టేషన్ చేసిన పిర్యాదు మేరకు ఎస్సై,సీఐలు వ్యవసాయ భూమివద్ద విచారణ చేపట్టగా సాక్షులు కూడా తమదే న్యాయం అని పోలీస్ అధికారులకు తెలిపారని వాపోయారు.తీవ్రంగా



గాయాలపాలైన మమ్మల్ని ఆస్పత్రికి వెళ్ళనివ్వకుండా మాపై దాడికి పాల్పడ్డ వారికి సహకరిస్తూ మండల రెవెన్యూ అధికారి వద్ద బైండోవర్ చేయించారని బాధిత రైతు కుటుంబం సభ్యులు శాంత సాంబయ్యలు అవేదన వ్యక్తం చేశారు.పెద్ద మనుషుల ఒప్పందం,భూమి అగ్రిమెంట్,రిజిస్ట్రేషన్ లో హద్దుల ప్రకారంగా తమకే భూమి చెందుతుందని కోర్టు ద్వారా ఉత్తర్వులు తెచ్చుకొని భూమి సాగుచేసుకుంటున్న క్రమంలో సతీష్ , కర్ణాకర్ లు నానా దుర్భాషలాడుతూ, వెంట్రుకలు పట్టుకుని విచక్షణారహితంగా కొట్టారని మహిళా రైతు సామల శాంత రోదిస్తూ తెలిపారు.ఈ నేపథ్యంలో వారిపై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా మా కుటుంబాన్ని పట్టించుకోవడంలేదని బాధితులు శాంత సాంబయ్యలు అవేదన వ్యక్తం చేశారు.భూమితో వారికి ఎలాంటి సంబంధం లేకున్నా కొనుగోలు చేసిన వ్యక్తి నగేష్ సహకారంతో నిత్యం భయాందోళనల కల్పిస్తూ మనోవేదనకు గురిచేస్తున్నారని ఆరోపించారు.మా కుటుంబంపై దాడి చేసిన చీమల సతీష్ ,కర్ణాకర్ లపై పిర్యాదులు చేస్తే భూమి కొనుగోలు చేసిన నగేష్ తో సెటిల్ చేసుకోండని ఎస్సై రాజేష్ రెడ్డి తెలుపుతున్నారని బాధిత రైతు కుటుంబం శాంత సాంబయ్యలు ఆరోపించారు.ఎన్నిసార్లు పిర్యాదు చేసిన కానీ సతీష్ , కర్ణాకర్ లకు అండగా ఉంటూ మా ఫిర్యాదుల పట్ల తూ తూ మంత్రంగా కేసులు నమోదు చేసి మాపై నిర్లక్ష్యంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని తెలిపారు.మా కుటుంబంపై జరుగుతున్న సంఘటనల పట్ల పోలీస్ కమిషనర్,నరంపేట ఏసిపిలకు పిర్యాదులు చేయనున్నట్లు బాధిత రైతు కుటుంబం సామల శాంత సాంబయ్యలు తెలిపారు.

### ఇరువురి ఫిర్యాదులతో కేసులు చేసిన..సివిల్ కేసుల పట్ల నాకు సంబంధం లేదు... చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి..

చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సామల శాంత సాంబయ్య అనే రైతులు,అదే గ్రామానికి చెందిన చీమల కర్ణాకర్,సతీష్ అలాగే నగేష్ అనే వ్యక్తుల మధ్య భూ తగాదాల గొడవలు జరుగుతున్నాయి.ఒకరిపై మరొకరు కేసులు పెట్టుకున్నారు.ఇరు వర్గాలపై కేసులు నమోదు చేసినం అని ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.భూ తగాదాలు సివిల్ కేసుల పట్ల నాకు ఎలాంటి సంబంధం లేదని తెలంగాణ పత్రిక ప్రతినిధి అడిగిన వివరణకు ఎస్సై రాజేష్ రెడ్డి సమాధానం చెప్పారు.

---

# మంత్రి వివేక్ ని కలిసిన కాంగ్రెస్ నాయకులు

హుజురాబాద్ జూన్ 16 (తెలంగాణ పత్రిక) సోమవారం రోజున హైదరాబాదులోని సోమాజిగూడ లో కార్మిక మరియు గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని హుజురాబాద్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రజల మనుగడని, అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ అని వారు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ సొల్లు సారయ్య, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి సొల్లు బాబు, మాల మహానాడు నాయకుడు పాక సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండెపు సారంగపాణి, కరీంనగర్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ బండి మల్లేశం, కత్తెర మల్ల సదానందం తదితరులు పాల్గొన్నారు. తనకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.



# రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవము





**- జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం .**

హుజురాబాద్ జూన్ 16 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట మండల పరిధిలోకి రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ప్రారంభోత్సవము కార్యక్రమం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చే ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వావిలాల రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం సోమవారం రోజున పాల్గొన్నారు. రైతులు ప్రతి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని వీక్షించే శాస్త్రవేత్తలు అందించే సలహాలు పాటించి అధిక దిగుబడులు పొందవలసిందిగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల అభివృద్ధి అధికారి భీమేష్, ఏఈఓ అర్చన, వావిలాల గ్రామ పంచాయతీ కార్యదర్శి రాము, మాజీ ఎంపీటీసీ మహేంద్ర చారి, కాంగ్రెస్ పార్టీ వావిలాల గ్రామ శాఖ అధ్యక్షుడు వానరాశి, జాను రైతు సోదరులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 17అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్ డే ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ అన్నారు.ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 18 మంది అర్జీదారులను ఎస్పీ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి,ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా



ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# పేదల పెన్నిధి రేవంత్ రెడ్డి ప్రభుత్వం

**- మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెళ్లి రఘువీర్ రెడ్డి**

**- 10 వ వార్డ్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం**

డోర్నకల్ జూన్ 16(తెలంగాణ పత్రిక)పేదల పెన్నిధి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నారు మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి. మరిపెడ మున్సిపాలిటీ లోని 10 వ వార్డు లో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పొసే కార్యక్రమానికి ముగ్గు పొసే కార్యక్రమానికి ముఖ్యం అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గూడు లేని పేదవారికి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రిందా రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుంది,తెల్ల రేషన్ కార్డు కలిగియున్న ప్రతీ కుటుంబానికి మనిషికి 6 కేజీ ల చొప్పున సన్న బియ్యం పంపిణి తో పాటు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాల అమలుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల పెన్నిధిగా నిలుస్తుంది అన్నారు. ఈ



కార్యక్రమంలో మరిపెడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,జిల్లా ప్రధాన కార్యదర్శి మైనార్టీ ఎండి అప్సర, తాజోద్దీన్ పట్టణ అధ్యక్షులు ఎస్సీ సెల్ రవికాంత్, మాజీ సర్పంచ్ పానుగోత్ లక్ష్మీపతి,వెర్మారెడ్డి, ముదిరెడ్డి లక్ష్మారెడ్డి,వెంకటరెడ్డి మున్సిపల్ కమిషనర్, ఉపేందర్,అమృ నాయక్,చిన్న,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుప్తనిధులు పాత బంగారం-తక్కువ ధరకే

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ పరామర్శ.



కోరుట్ల( తెలంగాణ పత్రిక)జూన్ 16 కోరుట్ల పట్టణంలో నిన్న జరిగిన దురదృష్టకర విద్యుత్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ప్రస్తుతం హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ గారు పరామర్శించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారుఅనంతరం ఆయన వైద్యులను కలిసి బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. బాధితుల త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వారికి అన్నిరకాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఇక ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు 20 లక్షలు, గాయపడిన వారికి 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.

## ప్రజలు మిమ్మల్ని బొందపెట్టే రోజులు రావడం ఖాయం

### - రాపోలు నవీన్ కుమార్



నేరేడుచర్ల:బిజూన్ 16 తెలంగాణ పత్రికనేరేడుచర్ల లో బిఆర్ యస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ డెబ్బై ఐదు ఏండ్ల స్వతంత్ర భారత చరిత్రలోఅప్పటి ఉమ్మడి ఏపీ చరిత్రలో ఇప్పటి పదేండ్ల తెలంగాణ చరిత్రలో ఓ పార్టీ ఆఫీసుకు తాళం వేయడం మీకే చెల్లింది రేవంతన్న ఎందుకన్నా ఇంత భయం.. ప్రజలు మిమ్మల్ని బొందపెట్టే రోజులు రావడం ఖాయం అని ఎన్ని అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టాలి అని చుసిన మా కేటీఆర్ ని ఏమి చేయలేరు అని మాట్లాడారు.

**-బంగారం పేరుతో ఘరానా మోసం**
**- అంతర్ రాష్ట్ర కేటుగాలను అరెస్ట్ చేసిన నల్గొండ పోలీసులు**
**- వివరాలు వెల్లడించిన డిఎస్పి-కె. శివరాం రెడ్డి**
**- నిందితుల నుండి 4 లక్షల నగదు, మూడు సెల్ ఫోన్లు, అర గ్రాము బంగారం స్వాధీనం**
**- తక్కువ ధరకే బంగారం వస్తుందని ప్రజలు అత్యాశతో నమ్మి మోసపోవద్దు-అప్రమత్తంగా ఉండాలి**




తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 16:తెలంగాణ రాష్ట్రంలో గుప్త నిధులు పాత బంగారం అంటూ నల్లగొండ ప్రజలను మోసం చేస్తున్న అంతరాష్ట్ర కేటుగాలను నల్గొండ జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. డిఎస్పి వెల్లడించిన వివరాల ప్రకారం:గతంలో వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులై, సెటిల్మెంట్ చేసుకుంటూ తిరిగి అదే నేర ప్రవృత్తిగా ప్రజలందరూ గుప్తనిధులు అంటూ పాత బంగారం తక్కువ ధరకే బంగారం మల్టీ లెవెల్ మార్కెటింగ్ ద్వారా బంగారం అంటూ పలు రకాలుగా బురిడీ కొట్టించే మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి డి.ఎస్.పి కోరారు.నిందితులపై మొదటి కేసు:తక్కువ ధరకే బంగారు బిస్కెట్ ఇస్తామని నకిలీ బంగారం అంటగట్టి మోసం చేసి ఐదు లక్షల నగదు కొట్టేసిన అంతరాష్ట్ర నిందితుడు అరెస్ట్ నల్లగొండ వన్ టౌన్ పట్టణ పరిధిలోని దేవరకొండ రోడ్ లో గల అనస్వి మెడికల్ షాప్ యజమాని అయిన వేముల రాజు 2024 నవంబర్ 8వ తేదీన సాయంత్రం 4 గంటల సమయంలో షాపులో ఉండగా, ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మరొక మహిళతో కలిసి వచ్చి మందులు కావాలని అడుగుతూ "నా పేరు రవి, మాది ఒంగోలు జిల్లా, ఇక్కడ బిల్డర్ గా పనిచేస్తున్నాను. నా దగ్గర కొంత పురాతన బంగారం ఉంది, దానిని నీకు తక్కువ ధరకి ఇస్తాను" అని చెబుతూ ఒక బంగారు బిళ్ళని తెచ్చి చూపించాడు.దానిలో ఒక ముక్క తీసి పరీక్షించుకోమనగా, జువెలర్స్ షాప్ కు వెళ్లి చెక్ చేయించగా ఒరిజినల్ బంగారం అని తెలిసింది. "రెండు రోజులు సమయం ఇస్తాను, ఐదు లక్షలు సర్దితే 22 తులాల బంగారం బిస్కెట్ ఇస్తానని" చెప్పినాడు. దీనికి సరే అని ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఆ బిస్కెట్ తీసుకొని మళ్లీ జువెలరీ షాప్ లో చెక్ చేయించుకున్నప్పుడు నకిలీ అని తెలిసింది. దీనితో మోసపోయానని గ్రహించి వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టడం జరిగింది.ఈ క్రమంలో నల్లగొండ జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశానుసారం, నల్గొండ డి.ఎస్.పి శ్రీ కె శివరాం రెడ్డి ఆధ్వర్యంలో, సిసిఎస్ సిఐ జితేందర్ రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి ఎస్సైతో కలిసి నమ్మదగిన సమాచారం మేరకు డీఈఓ ఆఫీస్ వద్ద సోమవారం నిందితుడిని పట్టుబడినప్పుడు విచారించగా,నిందితులు:ఏ-1)బత్తుల యేసు(45),కులం వడ్డెర, వృత్తి ఆటో డ్రైవర్, నివాసం వడ్డెర కాలనీ, పెద్ద కాకాని, గుంటూరు జిల్లా.ఆటో నడుపుతూ జల్సాలకు అలవాటు పడి, బాగా అప్పులు చేసి, ఎలాగైనా సులువుగా డబ్బులు సంపాదించాలని అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పి, బంగారం తక్కువ రేటుకు అమ్ముతానని నమ్మించి, మభ్యపెట్టి డబ్బులు కాజేసి పారిపోవాలని నిర్ణయించుకొని వివిధ ప్రదేశాలలో నేరాలు చేయడం ప్రారంభించాడు.గతంలో కుషాయిగూడ, నల్గొండలో ఇలా నేరాలు చేయగా, కేసులై జైలుకు వెళ్లి రావడం జరిగింది. ఈ క్రమంలో తిరిగి ప్రవర్తన మార్చుకోకుండా, 2024 నవంబర్ నెలలో నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్ లో మెడికల్ షాప్ యజమానిని మోసం చేసి, తనతో పాటు తనకి తెలిసిన వ్యక్తి ఏ-2) లక్ష్మి గుంటూరు (పరారీలో ఉన్నది) తో కలిసి ఐదు లక్షలు కొట్టేసి పారిపోయాడు.పట్టుబడి చేయగా నిందితుడు చేసిన నేరం ఒప్పుకొనగా, అతని నుండి నాలుగు లక్షల నగదు, అర గ్రాము బంగారం, ఒక సెల్ఫోన్ స్వాధీనం చేసుకుని జైలుకు పంపనైనది.రెండవ కేసు బ్యాంకులో తాకట్టు పెట్టిన బంగారం విడిపిస్తే అదే బంగారాన్ని తక్కువ ధరకు అమ్ముతానని జువెలరీ షాప్ వ్యక్తిని నమ్మించి 1,20,000 నగదు కొట్టేసిన అంతరాష్ట్ర నిందితుడు.2025 జూన్ 13వ తేదీ న నల్గొండ వన్ టౌన్ పరిధిలోని పాతబస్తీలో గల జువెలరీ షాప్ నిర్వహిస్తున్న చేపూరి గోపి కిషన్ ఫిర్యాదు మేరకు,2005 జూన్ 11 వ తేదీన ఒక వ్యక్తి ఫోన్ చేసి తన వద్దకు వచ్చి "బంగారం బ్యాంకు తాకట్టులో ఉంది. మీరు డబ్బులు కట్టి విడిపిస్తే ఆ బంగారం తక్కువ ధరకు మీకు అమ్ముతాను" అని ప్రకాశం బజార్లోని యాక్సిస్ బ్యాంకులో 1,20,000 అకౌంట్లో డిపాజిట్ చేయడం జరిగింది. బంగారం గురించి అడిగితే, "ఎకౌంటు ఫ్రీజ్ అయిందని, తర్వాత డబ్బులు ఇస్తానని" మాయమాటలు చెప్పగా, మోసపోయానని దరఖాస్తు చేయగా, కేసు నమోదు చేసి విచారణ చేపట్టనైనది. ఈ క్రమంలో అతనిని పట్టుబడి చేసి, అతని గురించి విచారించగా వివరాలు: పల్లె మధుకర్ రెడ్డి( 30) పోచంపల్లి, మానకొండూరు మండలం, కళ్లెదా, కరీంనగర్ జిల్లా. మధుకర్ రెడ్డి గతంలో హైదరాబాదులోని హెచ్డిఎఫ్సి బ్యాంకులో స్టాక్ మార్కెట్ కి సంబంధించి సేల్స్ మేనేజర్ గా పనిచేసి, 2023లో జాబ్ మానేసి, జల్సాలకు అలవాటు పడి, స్టాక్ మార్కెట్లో డబ్బులు పెట్టి నష్టపోయి, ఎలాగైనా ఈజీగా డబ్బులు సంపాదించాలని బ్యాంకులో ఉన్న బంగారాన్ని డబ్బులు ఇస్తే విడిపించి తక్కువ ధరకు అమ్ముతానని మాయ మాటలు చెప్పి డబ్బులు ఎకౌంట్లో వేయించుకొని తప్పించుకొని జల్సా చేస్తుండేవాడు.మాయమాటలు చెప్పి ఇలా మోసం చేయగా మోసపోయిన వ్యక్తులు అతనిపై ఘట్కేసర్, జూబ్లీహిల్స్,మిర్యాలగూడ,నిజామాబాద్ వన్ టౌన్ లో కేసు పెట్టగా, సెటిల్మెంట్ చేసుకొని, అరెస్టు అయి బెయిల్ తీసుకున్నాడు.ఈ క్రమంలో ప్రవర్తన మార్చుకోకుండా, ఇటీవల తిరిగి విశాఖపట్నం,సిద్ధిపేట,ఉప్పల్, నల్గొండ వన్ టౌన్ లో మాయమాటలు చెప్పి లక్ష రూపాయల నుండి నాలుగు లక్షల రూపాయల వరకు మోసం చేసే వాడు.ఇతని వద్ద నుండి రెండు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకుని, జుడీష్యల్ రిమాండ్కు తరలించ నైనది. నల్గొండ జిల్లా ప్రజలకు పోలీసు వారి ముఖ్య గమనిక:ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ద్వారా కానీ నేరుగా గాని సంప్రదించి, బంగారం తక్కువ ధరకు అమ్ముతానని మాయమాటలు చెబితే, ఎట్టి పరిస్థితులలో నమ్మి డబ్బులు ఇచ్చి మోసపోవద్దు.ఇలాంటి విషయాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, 100కి గాని సంబంధిత పోలీస్ స్టేషన్ గాని సమాచారం అందించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో బంగారం రేటు అధికంగా ఉన్నందున ప్రజలు, జ్యువెలరీ షాప్ యజమానులు జరిగే మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలి.ఇట్టి కేసులో చాకచక్యంగా వ్యవహరించిన డీఎస్పీ కె శివరాం రెడ్డి పర్యవేక్షణలో,సిసిఎస్ సిఐ జితేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ వన్ టౌన్ రాజశేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో, ఎస్ఐలు శివ, సైదులు, శంకర్, సిబ్బంది రబ్బాని, శ్రీకాంత్, షకీల్ తదితరులను ప్రతిభ కనబరిచినందుకు గాను జిల్లా ఎస్పీ అభినందించారు.

---

## పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన ప్రధానోపాధ్యాయులు

దుబ్బాక ప్రతినిధి, జూన్16(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండలం మధిర గ్రామం ఎల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజెందర్ రెడ్డి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి తండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివిపించాలన్నరు.



## ఇంటింటికి ఫోకల్ స్ప్రే రాపిడ్ ఫీవర్ యాంటీ లార్వాల సర్వే

చర్ల జూన్ 16(తెలంగాణ పత్రిక)చర్ల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కొత్తపల్లి గ్రామంలో ఫోకల్ స్ప్రే, రాపిడ్ ఫీవర్ సర్వే, యాంటీ లార్వాల సర్వే ఇంటింటికి తిరిగి హెల్త్ సిబ్బంది సోమవారం సర్వే జరిపి, హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో ఓపీ 45, జ్వరం వచ్చిన ఇద్దరికీ రక్త పరీక్ష చేసారు. వారికి మలేరియా లేదని నిర్ధారించారు. హెల్త్ సిబ్బంది ఇంటింటికి తిరిగి వారికి నీటి నిల్వలు లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వారానికి రెండుసార్లు మంగళవారం, శుక్రవారం డ్రైడేగా పాటించాలని, దోమతెరలను కట్టుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ ధర్మారావు, హెల్త్ సూపర్వైజర్ రాంప్రసాద్, మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ రామకృష్ణ, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ శిరీష,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## సి ఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసిన బీసీ సంఘం రాష్ట్ర నేత పర్శ హన్మాండ్లు

గంభరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 16 ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని బీసీ సంఘం రాష్ట్ర నేత పర్శ హన్మాండ్లు సోమవారం రోజున హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకం గా కలిశారు, పలు అంశాలు,సమస్యలను వేం నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు ,సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి సహకారం తో సిరిసిల్ల నియోజక వర్గంలో అభివృద్ధి పనులు చేపడుతు సంక్షేమ పథకాలు అట్టడుగు వర్గాలకు అమలు అయ్యేటట్లు చూడాలని వేం నరేందర్ రెడ్డి సూచించినట్లు హన్మండ్లు తెలిపారు



## నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొన్న దయానంద్

సత్తుపల్లి, జూన్ 16 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి పట్టణ పరిధిలోగల ఎమ్ ఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు సోమవారం జరిగిన వడ్లమూడి వెంకట రత్నాకరరావు - లక్ష్మీ వసుంధర మనుమరాళ్ల నూతన వస్త్రాలంకరణ వేడుకలో చి.వేద సంహిత, చి. అవ్యయ లను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వెంకటయ్యపల్లి దొంగతనం కేసులో మరో వ్యక్తికి జైలు శిక్ష

గంగాధర జూన్ 14 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండలంలోని వెంకటయ్యపల్లి గ్రామంలో ఈనెల 8న తాళం వేసిన ఇంటిలో దొంగతనం జరిగిన కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. విచారణలో భాగంగా, 13 వ తేదీ రోజు ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి మొత్తం 20 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఇదే కేసులో, సోమవారం మరొక నిందితుడు అయిన పిట్టల అరవింద్, %ం/శీ% అంజయ్య, రామారావుపల్లి గ్రామం, చందుర్తి మండల వాసిని కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి 3 తులాల బంగారం స్వాధీనం చేసుకొని అనంతరం నిందితుడిని జైలు కు తరలించారు. అనంతరం సిఐ. ప్రదీప్ కుమార్, ఎస్సై.వంశీకృష్ణ, లు మాట్లాడుతూ కేసుకు సంబంధించి మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని త్వరలోనే మిగిలిన నిందితులను కూడా పట్టుకుంటామని చెప్పారు. సంబంధిత కేసును చేధించడం లో చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్, గంగాధర ఎస్సై వంశీకృష్ణ , ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## ఇంజక్షన్ వికటించి జిమ్‌కోచ్ జ్ఞానేశ్వర్ మృతి

**- ఆర్ఎంపి వైద్యుడు పై చర్యలు తీసుకోవాలని బంధువులు డిమాండ్..**



సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్ 16 తెలంగాణ పత్రిక : సికింద్రాబాద్ రీసాలబజార్ ప్రాంతంలోఆర్ఎంపి వైద్యుడి నిర్లక్ష్యం కారణంగా ఓ జిమ్ కోచ్ మృతి చెందిన సంఘటన తెలుగులోకి వచ్చింది. రీసాల బజార్ చెందిన జిమ్ కోచ్ జ్ఞానేశ్వర(24) ఆదివారం రాత్రి ఫ్రెండ్స్ తో కలిసి బిర్యాని తిన్నాడు.ఇంటి వద్దకు వచ్చిన అనంతరం ఛాతీలో నొప్పి రావడంతో స్థానిక ఆర్ఎంపి వైద్యుడు వంశీ క్లినిక్ వద్దకు వెళ్లి చూపించుకున్నాడు. పేషంట్ ని పరిశీలించిన ఆర్ఎంపి వైద్యుడు జిమ్ కోచ్ జ్ఞానేశ్వర తో గ్యాస్ట్రిక్ సమస్య గా ఉంది అన్ని చెప్పే ఒక ఇంజక్షన్ ఇచ్చి పంపించాడు. మృతుడు క్లినిక్ నుంచి ఇంటికి వెళ్లిన కాసేపటికే ఇంటి వద్ద కుప్ప కూలిపోయాడని వెంటనే అతన్ని స్థానిక కంటోన్మెంట్ ప్రభుత్వ ఆసుపత్రికితీసుకువెళ్లగా పరీక్షించిన వైద్యులు అతనికి సరైన ఆక్సిజన్ అందకపోవడం వల్లనే మృతి చెందినట్లు ధృవీకరించారు. దీంతో కోపోద్రిక్తులైన మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు క్లినిక్ వద్దకు చేరుకొని పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు.ఆర్ఎంపి వైద్యునికి అనుభవం లేకపోవడం నిర్లక్ష్యం వహిస్తు ఇంజక్షన్ చేయడం వల్లనే జ్ఞానేశ్వర్ మృతి చెందాడని బంధువులు ఆరోపించారు. ప్రభుత్వం వైద్య ఉన్నతాధికారులు ఆర్ఎంపి వైద్యుల పై పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్ఎంపి డాక్టర్ అదుపులోకి తీసుకొని పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు..



# డాక్టర్ మట్టా దయానంద్ పరామర్శలు



సత్తుపల్లి, జూన్ 16 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి పట్టణ పరిధిలోని అయ్యగారిపేటకు చెందిన సత్తుపల్లి పట్టణ, కాంగ్రెస్ నాయకులు కొల్లి నరసింహారావు ఇటీవల అనారోగ్యం పాలుకాగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ వారి నివాసంలో పరామర్శించారు. అలాగే అయ్యంగారిపేట కు చెందిన కాంగ్రెస్ నాయకులు వంగల చెన్నారావు ఇటీవల ప్రమాదంలో గాయపడగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రితో ముఖాముఖి...



గుండాల, తెలంగాణ పత్రిక: మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలో రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రుల సందేశం కార్యక్రమానికి మండలంలో అనూహ్య స్పందన లభించింది తహాశీల్దార్ ఎస్. హరికృష్ణ పిఎసిఎస్ చైర్మన్ లింగాల భిక్షం,ఆర్ఐ అనసూర్య, రాష్ట్ర కమిటీ సభ్యులు షర్ఫుద్దీన్,మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గూడెపు కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలూరు రామ్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ కొమురయ్య, ఉప్పలయ్య,ఏఈఓ క్రాంతి ఆకాంక్ష తోపాటు రైతులు పాల్గొని వీక్షించారు.

# వేములవాడ రహదారి విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



వేములవాడ, జూన్, 16, తెలంగాణ పత్రిక. ప్రసిద్ధ శైవక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో రహదారి విస్తరణ పనులు చేపడుతున్నారు.ఈ పనులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం పరిశీలించారు.ఆలయం ప్రధాన ద్వారం నుంచి రోడ్డు విస్తరణ జరుగుతున్న ప్రాంతాలను ఆయన పర్యవేక్షించారు. విస్తరణ పనుల్లో పాల్గొన్న అన్ని విభాగాల అధికారులను అభినందించిన జిల్లా కలెక్టర్. విస్తరణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్.

# తల్లాడ మండలం మల్లవరం రైతు వేదిక నందు రైతు నేస్తం కార్యక్రమం..





తల్లాడ, (తెలంగాణపత్రిక)జూన్16ఈ సందర్భంగా రైతు నేస్తం కార్యక్రమం ద్వారా మన రాష్ట్ర రైతులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖాముఖి పరస్పర సంభాషణ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక ప్రసారం జరిగింది. ఇందులో తల్లాడ మండలంలోని మల్లవరం రైతులు. కల్లూరు ఆర్డీవో ఎల్ రాజేంద్ర గౌడ్. ఎమ్మార్వో వంకాయలపాటి సురేష్ కుమార్. రైతు సంఘ పెద్దలు. వ్యవసాయ శాఖ అధికారులు . మండల కాంగ్రెస్ నాయకులు .సుమారు వందమంది పాల్గొన్నారు. రైతులకు లాభం చేకూర్చే పంటల గురించి చర్చించి రసాయనిక ఎరువులు వాడవద్దని సేంద్రియ ఎరువులు వాడాలని వ్యవసాయ శాఖ శాస్త్రజ్ఞులు రైతులకు తెలియజేశారు. ఇందులో భాగంగా మంత్రులు పొన్నం ప్రభాకర్. సీతక్క. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. తదితరులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మాట్లాడారు

# గొల్లగూడెం గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు.




తల్లాడ,(తెలంగాణపత్రిక)జూన్16గొల్లగూడెం గ్రామంలో భూభారతి సదస్సులో పాల్గొన్న మండల రెవెన్యూ ఆఫీసర్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు .రైతులు .గ్రామ పెద్దలు పాల్గొన్నారు ఇందులో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపా సుధాకర్ మాట్లాడుతూ భూభారతి రైతుల పెండింగ్ మరియు ఇతర రిజిస్ట్రేషన్ అసైన్డ్ ల్యాండ్ లాంటివి వెలికి తీసి సామాన్య ప్రజలకు వారి భూమి వారికి ఎక్కించేందుకు ప్రభుత్వం తీసుకున్న ఒక మంచి ఆలోచన అన్నారు గత ప్రభుత్వంలో ఒకరి భూమి ఇంకొకరికి ఎక్కించి రైతులను ఇబ్బందులకు గురి చేశారు అనిమాట్లాడారు. ఇందులో భాగంగా రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను మండల రెవెన్యూ ఆఫీసర్ స్వీకరించారు

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



గుండాల, తెలంగాణ పత్రిక: ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని గుండాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ అన్నారు. సోమవారం మండలంలోని బండ కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నమోదైన విద్యార్థుల సంఖ్య, తదితర విషయాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో కూడిన విద్యను అందిస్తున్నారని విద్యార్థులు నమోదు అంశం పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఏదైనా సమస్య ఉంటే పరిష్కరిస్తానని, ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల ఆలోచన, మార్పు పట్ల విద్యార్థుల తల్లిదండ్రులను ప్రధానోపాధ్యాయులు ఎర్ర సుధాకర్, ఉపాధ్యాయులు ఉషశ్రీ గ్రామస్తులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ విక్టోరియా, యూత్ కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ కార్యదర్శి గద్వాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేట పట్టణంలో ద మాస్టర్ మైండ్ ఈ టెక్నో విద్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సదాశివపేట,జూన్ 16,( తెలంగాణ పత్రిక )సోమవారం నాడు సదాశిపేట పట్టణంలో ద మాస్టర్ మైండ్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మరియు మాస్టర్ మైండ్ చైర్మన్ రాజు సంఘాని పాల్గొన్నారుఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంఘాని రాజు మాస్టర్ మైండ్ చైర్మన్ మాట్లాడుతూ మాస్టర్ మైండ్ విద్యాసంస్థలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో దాదాపుగా 100 స్కూళ్లను గొప్పగా నడుపుతున్నామని అన్నారు. అతి తక్కువ సమయంలోనే 300 అడ్మిషన్లు రావడం చాలా సంతోషం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నవనీత సంతోష్, కూన వేణుగోపాలకృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతాగోపాల్, బిఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్, మరియు కౌన్సిలర్ సీనియర్ నాయకులు, మాస్టర్ మైండ్ టీచర్స్ మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుడిని నియమించాలని పాఠశాల ఎదురుగా నిరసన



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 16 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం రాజుపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సరిపడ ఉపాధ్యాయుడిని నియమించాలని పాఠశాల ఎదుట విద్యార్థులు, తల్లి దండ్రులు కలసి నిరసన తెలిపారు 40 మంది విద్యార్థులకు ఒక్కడే ఉపాధ్యాయుడే ఉన్నాడని మరొక ఉపాధ్యాయుడిని నియమించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు మండల స్థాయి అధికారికి ఎన్ని సార్లు చెప్పినా మా స్థాయిలో లేదని చెబుతున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు

# 25వ వార్షిక కళ్యాణ మహోత్సవం







గరిడేపల్లి: జూన్ 16 (తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామంలో శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి 25వ వార్షిక కళ్యాణ మహోత్సవం భక్తుల మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవ సందర్భంగా కల్మలచేరువు గ్రామ మాజీ సర్పంచ్ మూలగుండ్ల విజయ సీతారాం రెడ్డి కుమార్తె-అల్లుడు రణబోతు స్పందన-జగన్మోహన్ రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ యొక్క అన్నదాన కార్యక్రమాన్ని గరిడేపల్లి మండల ఎస్సై చలికంటి నరేష్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి,మాజీ ఎంపీపీ రంగనాథ్ ప్రారంభించారు.ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం రెడ్డి,రామాంజిగౌడ్,నాయకులు జుట్టుకొండ సత్యనారాయణ,చాంద్ మీయా,ముత్యాలు, సైదిరెడ్డి సత్యనారాయణరెడ్డి,ఆదిరెడ్డి, యోహాన్,ఆరే కృష్ణారెడ్డి,బచ్చులకూరి కృష్ణ, అమరవరపు ప్రేమ్, గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమం...



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూన్ 16. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమం. 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం చేసిన, ప్రారంభోత్సావ కార్యక్రమం లో, కొత్తగూడ మండల వ్యవసాయ శాఖ అధికారులు ఏవో జక్కుల ఉదయ్, ఎఈఓ రాజు ఆధ్వర్యంలో రైతు వేదిక లో రైతు నేస్తం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీగా హాజరైన మండల రైతులు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, పీసీసీ సభ్యులు చల్ల నారాయణరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి, కాంగ్రెస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, డిసిసి జనరల్ సెక్రటరీ బాణోత్ రూప్ సింగ్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ బొల్లు రమేష్, మాజీ ఎంపీటీసీ బుర్కా నరేందర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు బోడ ఈర్య, తోలం అనంతరావు నాజ్య నాయక్, కంగల నాగేశ్వర్రావు, బానోత్ రవీందర్, యంకు, కాట్రోజు బిక్షపతి, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.నా

# ఇద్దరి మృతుల కుటుంబాలకు అల్లం బాలకిషోర్ రెడ్డి ఆర్థిక సహాయం





## - అందించిన కాంగ్రెస్ నాయకులు

పరకాల నియోజకవర్గం జూన్ 16 (తెలంగాణపత్రిక) గీసుకొండ మండలం గ్రామం. ఎలుకుర్తి (హ)బోయిని నర్సయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ప్రజా సేవకులు, పేదల పెన్నిధి అల్లం బాలకిషోర్ రెడ్డి 5,000 రూపాయల ఆర్థిక సహాయం. అలాగే ఎండి ఆఫీస్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ప్రజా సేవకులు పేదల పెన్నిధి అల్లం బాలకిషోర్ రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన కాంగ్రెస్ నాయకులు అల్లం మర్రెడ్డి వీరగొని రాజ్ కుమార్. ఎండి ఆఫీస్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గీసుకొండ మాజీ సర్పంచ్ డోలే చిన్ని.గీసుకొండ మండలం యూత్ ప్రధాన కార్యదర్శి పీసాల రాజు.బొడిగె శోభన్ గుడిపెల్లి ఇంద్రసేనారెడ్డి తిప్పారపు రవిందర్ కంచి కరుణా సాగర్ బోయిని రాములు బోయిని స్వామి బోయిని శ్రీనివాస్ మార్త రాజ నర్సయ్య ఐలోని జేపాల్ రెడ్డి పోటు శోభన్ కంచి బాస్కర్ కుమారస్వామి గాదం బాలరాజు బోయిని శివ బోయిని సదయ్య తిరుమలేష్ రాజు తదితరులు పాల్గొన్నారు

# ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి 1 లక్ష ఆర్థిక సహాయం

### -అందజేసిన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్

యాచారం జూన్ 16 ( తెలంగాణ పత్రిక):-మాల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి బేడ బుడగ జంగాల కాలనీలో ముత్యాలమ్మ ఆలయ గుడి నిర్మాణానికి 1 లక్ష రూపాయలు యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ సోమవారం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్తులో బేడా బుడగ జంగాల కులస్తులకు అండగా ఉంటానని మాల్ గ్రామపంచాయతీ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందిస్తానని చెప్పడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సేవాదళ్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల వెంకటేష్ గౌడ్,బేడ బుడగ జంగాల సంగం



అధ్యక్షులు కడమంచి రాజు,ఉపాధ్యక్షులు ఆన రాశి రాజు,ప్రధాన కార్యదర్శి ఆనరాశి శ్రీనివాస్,కార్యదర్శి ఆన రాశి మురళి,కడమంచి శివ,యూత్ అధ్యక్షులు ఇప్ప అంజి,ఉపాధ్యక్షులు మోతే రమేషు,మిరియాల కృష్ణ సంఘంసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

ఇల్లంతకుంట జూన్ 16 తెలంగాణ పత్రిక ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం సామూహిక అక్షరాభ్యాసం, వెల్కండేలను ఘనంగా నిర్వహించారు. సామూహిక అక్షరాభ్యాసం లో భాగంగా పాఠశాలలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు ఉపాధ్యాయులు చిన్నారుల చేత అక్షరాలు దిద్దించారు. అనంతరం తల్లిదండ్రులకు బడి ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వప్నరాణి, ఉపాధ్యాయులు సరిత, అంగన్వాడి ఉపాధ్యాయులు పద్మశ్రీ, విజయలక్ష్మి, మరియు పిల్లల తల్లి దండ్రులతో పాటు చిన్నారి విద్యార్థులు పాల్గొన్నారు.



# సంత్ కబీర్ దాస్ అవార్డు గ్రహీత అశోక్ కు ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో సన్మానం

తెలంగాణ పత్రికా (కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి):సంత్ కబీర్ దాస్ జాతీయ పురస్కారం అందుకున్న సందర్భంగా మహొర్కర్ అశోక్ కి వాంకిడి (యం అర్ పి యస్, )మాదిగ దండోరా, మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తరపున సోమవారం ఘనంగా సన్మానం చేయడం జరిగింది, ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దళిత సమాజంలో ఒక మారుమూల ప్రాంతాల్లో నుండి జాతీయ స్థాయిలో పురస్కారం అందుకోవడం ఆనందం ఉందని నాయకులు కోనియాడారు. సామాజిక సేవా కార్యక్రమంలో మహొర్కర్ అశోక్ గారు ఎల్లప్పుడూ ముందు ఉంటారు. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయ సాధన కోసం ఎల్లప్పుడూ పరితపిస్తారని కోనియాడారు. మనం దళిత నాయకుడు అశోక్ పేరు ఉంది. ఇలాంటి అనేక పురస్కారాలు సాధించాలి అని మాట్లాడినారు. ఇట్టి కార్యక్రమంలో వడ్లూరి రాజేష్ మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు, వడ్లూరి ప్రభాకర్, ఇగూరపు



రాజయ్య, ఇప్ప సాయి, దోబ్బల కార్తీక్, జాన్, బోమెన వెంకటి, ఉప్రే జయరాం, ఉప్రే దుర్గజీ, ఉప్రే విజయ్ కుమార్, చునార్కార్ విఠల్, ఉప్రే రాజేశ్వర్, సన్మాన గ్రహిత మహొర్కర్ అశోక్ ఉన్నారు.

# క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు మండల స్థాయి ఎంపిక

### - మండల విద్యాశాఖాధికారి అంజయ్య.

దుబ్బాక ప్రతినిధి, జూన్16(తెలంగాణ పత్రిక):తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి నాలుగవ తరగతి ప్రవేశానికి విద్యార్థిని, విద్యార్థులకు అక్బర్ పేట భూంపల్లి మండల స్థాయిలో ఎంపిక ఉంటుందని సోమవారం మండల విద్యాశాఖాధికారి అంజయ్య తెలిపారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 18నాడు భూంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ ఎంపిక జరుగుతుందని తెలిపారు. 1.09.2016 నుండి 30.8.2017 మధ్య జన్మించిన వారు అర్హులని, విద్యార్థులు టిఓఎస్ఎస్.తెలంగాణ.జీఓవి.ఇన్ లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు ఈ నెల 24న జిల్లా స్థాయి ఎంపిక జరుగుతుందని తెలిపారు.

# కొండాపూర్లో పలుఅభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గాంధీ

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూన్ 16,భూగర్భ డ్రైనేజీ, మంజీరా పైపు లైన్ పనులకు స్థానిక నాయకులతో కలసి శంకుస్థాపన చేసిన పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ , కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ .ఈ రోజు సోమవారం కొండాపూర్ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు స్థానిక నాయకులు, కాలనీవాసులతో కలసి పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, గౌరవ కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ శంకుస్థాపన చేశారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ ఏ బ్లాకులో 55 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పైపు లైన్లకు, రాఘవేంద్ర నగర్ కాలనీలో 50 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో మంజీరా మంచి నీటి పైపు లైన్లకు స్థానిక నాయకులు, ప్రజలతో కలసి కొబ్బరికాయలు కొట్టి పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ , కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రానున్న రోజులలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని మౌలిక వసతుల కల్పనలో ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోని, అభివృద్ధి పనులను చేసుకుంటూ వెళ్ళటం జరుగుతున్నదని తెలియజేశారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ , కార్పొరేటర్ హమీద్ పటేల్ , హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ కొండాపూర్ సర్కిల్ మేనేజర్ సందీప్, సీనియర్ నాయకులు ఊట్ల కృష్ణ ముదిరాజ్, షేక్ చాంద్ పాషా, జూపల్లి శ్రీనివాస్ రావు, బాల రెడ్డి, సుద్దపల్లి విజయ్ కృష్ణ, కే. శివ కుమార్, జే. బలరాం యాదవ్, విజయ్ కుమార్ రెడ్డి, రమేష్, కే. శ్రీనివాస్, చంద్రమౌళి, నరసింహ రెడ్డి, వినీత సింగ్, రేణుక సౌజన్య, యూసఫ్, నవీన్,





తిరుపతి యాదవ్, వెంకటేశ్వర్లు, డా. మల్లేష్ యాదవ్, మొహ్మద్ మతీన్, విజయలక్ష్మి, శోభ, బుడుగు తిరుపతి రెడ్డి, బసవ రాజు, షేక్ రఫీ, మాయ, వరాలు, కే. దేవిక, చంద్రకళ, వాణి, నారాయణమ్మ, దేవి, లక్ష్మి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనకు ప్రజలు సహకరించాలి..!

### - హుస్నాబాద్ ఏసిపి, సాదారపు సదానందం.
### - డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

హుస్నాబాద్ ప్రతినిధి జూన్ 16 (తెలంగాణ పత్రికహుస్నాబాద్ పట్టణంలోనీ ఏసిపి కార్యాలయంలో సోమవారం డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర వాల్ పోస్టర్ ను హుస్నాబాద్ ఏసీబీ సదానందం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసిపి సదానందం మాట్లాడుతూ డ్రగ్స్ రహిత నియోజకవర్గంగా కృషి చేయాలని కోరారు అదేవిధంగా జేఏసీ మరియు మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఉన్న తల్లిదండ్రులు ,యువతీ యువకులు, విద్యార్థులు డ్రగ్స్ పై అవగాహన పొందాలని సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ కవ్వా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 21న మాణిక్యపుర్ గ్రామంలో మొదలైన ఈ డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర కార్యక్రమం భీమదేవరపల్లి, సైదాపూర్ ,చిగురుమామిడి ,కోహెడ, అక్కన్నపేట, మరియు ఎల్కతుర్తి మండలాలను పూర్తిచేసుకుని నేడు హుస్నాబాద్ మండలానికి విచ్చేసిన సందర్భంగా డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలు లోకజ్ఞానం లేనటువంటి విద్యార్థులకు నూతన జీవితాన్ని అందించాలని తల్లిదండ్రులకు డ్రగ్స్ పై అవగాహన తప్పకుండా కలగాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలోకేడం లింగమూర్తి




సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ ,గాదపాక రవీందర్ మాజీ కౌన్సిలర్ ,మేకల వీరన్న యాదవ్ హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కోఆర్డినేటర్ ,డ్యాగల సారయ్య హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కోఆర్డినేటర్, సిఐలు మరియు ఎస్ఐలుఅంబాల బిక్షపతి ఏపీమ్ హుస్నాబాద్ ,చెప్యాల ప్రకాష్ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,ఉప్పల కుమార్ స్వామి లోడీ ప్రతినిధి ,వేముల జగదీష్ అక్కన్నపేట డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర కోఆర్డినేటర్ ,పెట్టం కుమారస్వామి ,తాళ్లపల్లి ఆశీర్వాదం ,చిట్యాల కిరణ్ ,తాళ్లపల్లి రవి,సీసీలు రవీందర్, అశోక్ మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

### - ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 16)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన కుంటాల హరీష్ మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించి, ఆర్థిక సహాయం చేసి, కుటుంబాన్ని రెండు రోజులలోగా ప్రభుత్వం తరుపున అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం,ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.



# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి...





### - అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి,ప్రతినిధి జూన్ 16 ( తెలంగాణ పత్రిక ) ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు.సుల్తానాబాద్ మండలం కొదురుపాక గ్రామానికి చెందిన సెట్టు సురేష్ పెద్దపల్లి జిల్లా పరిధిలో ఎన్ని కబేరాలు ( గేదేలు, ఆవులు, ఎద్దులు) కోయడానికి ఎన్ని షాపులకు అనుమతులు ఉన్నాయో వివరాలు తెలుప గలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా కలెక్టరేట్ సి విభాగం కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి మండలం పెద్ద కాల్వల గ్రామానికి చెందిన బోంగు రాజమ్మ భర్త: మల్లయ్య తనకు బోదకాలు ఉన్నందున దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ డీఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ మండలం తోగ్రాయి గ్రామానికి చెందిన పాలకుర్తి లక్ష్మి గ్రామ శివారు సర్వే నెంబర్ 645 లో తమ కుటుంబానికి చెందిన భూములను తనకు తన కుమారునికి తెలియకుండా రెండవ కోడలు పాలకుర్తి రజిత తన పేరు మీద పహాణీలో పట్టాదారుగా నమోదు చేస్తుందని, చట్ట ప్రకారం చర్యలు తీసుకొని తమ భూమి తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డీఓ పెద్దపల్లి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజావాణిలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమం....







బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 16 రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ లో ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యాప్తంగా రైతు నేస్తం కార్యక్రమాన్ని 1031 రైతు వేధికలకు వీడియో కాన్ఫరెన్స్ తో అనుసంధానం ప్రారంభోత్సవం చేశారు. బోయినిపల్లి మండలంలో ఇదివరకు కోదురుపాక లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ఉండేది, నూతనంగా బోయినిపల్లి, విలసాగర్ రైతువేధికలలో కూడా వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ లను ఏర్పాటు చేయడం జరిగింది. అట్టి 3 రైతువేధిక లలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం అనుసంధాన కార్యక్రమాన్ని రైతుల సమక్షంలో ముఖ్యమంత్రి వర్యులు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్ నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, పాక్స్ నర్సింగా పూర్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ప్రణీత, జిల్లా వ్యవసాయ కార్యాలయ అధికారి ఎం కవిత, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీంరెడ్డి మహేశ్వర్ రెడ్డి, ఏ ఏం సి డైరెక్టర్లు, మాజీ ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్ , మాజీ జడ్పీటీసీ పులి లక్ష్మీపతి , మండల ఏఎస్ఓ పరమేష్, ఏఈవో లు శ్రీదేవి, రవళి, రజిత, లక్ష్మణ్, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అశేష స్పందన 63 ఫిర్యాదులు





సంగారెడ్డి జూన్ 16 నుంచి తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి అశేష స్పందన లభించింది. 63 ఫిర్యాదులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కొత్తగా వచ్చినటువంటి కలెక్టర్ ప్రజావాణి కి భారీ స్పందన లభించినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం వలన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. గత ప్రభుత్వంలో చేసినటువంటి తప్పులన్నీ ఈ ప్రభుత్వంలో సరిచేసుకోవాలని సమస్యలు ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ డిఆర్ఓ మాధురి పాల్గొన్నారు.

# నూతి సత్యనారాయణకు ఘన సన్మానం

తెలంగాణ పత్రిక జూన్ 16 ఖమ్మం స్టాపర్ / వైరా కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవలే ప్రకటించిన పిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణకు వైరా నియోజకవర్గ ముసలమడుగు గ్రామ మాజీ సర్పంచ్. చింతనిప్పు కరుణాకర్ ఆధ్వర్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘన సన్మాన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సత్తెనపల్లి నరసింహారావు, మాజీ ఎంపీటీసీ. తడికమళ్ల నాగేశ్వరావు. నర్వనేని యుగంధర్, రామకృష్ణ, ప్రేమరాజు,యాకోబు తదితరులు పాల్గొన్నారు.



# మాదక ద్రవ్యాల నిర్మూలనకై అవగాహన సదస్సు





కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 16. కోటగిరి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కోటగిరి పోలీస్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై యువకులకు గ్రామ ప్రజలకు అవగాహన సదస్సును ఎస్సై సునీల్ నిర్వహించారు. ఈ సదస్సు సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువకులు డ్రగ్స్ గంజాయి కల్తీకల్లు సేవించి ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని అవగాహన కల్పించారు. తల్లిదండ్రులకు కోరికలను నెరవేరుస్తూ యువకులు అనుకున్న గమ్యాన్ని చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి పోలీస్ సిబ్బంది యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ర్యాంపుల్లో బినామీలను దరిచేరనియ్యకం





**- ఇసుక ర్యాంపులు నిర్వహించే మహిళలు ఆ గ్రామానికి సంబంధించిన వారే ఉండాలి**

**- పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన సొసైటీల పనితీరును చూసి మిగతా సొసైటీలు ఆదర్శంగా ఉండాలి**

**- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్**

భద్రాచలం జూన్ 16 (తెలంగాణ పత్రిక) ఐటీడీఏ సమావేశం మందిరంలో తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంతంలోని ఇసుక ర్యాంపులు నిర్వహిస్తున్న మహిళా సొసైటీలతో సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఐటీడీఏ తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గిరిజన మహిళలకు పారిశ్రామికంగా చేయూత అందించడానికి గిరిజన ఇసుక సొసైటీలకు ఆర్థిక సహాయం అందించి ఆదివాసి గిరిజన మహిళలు సొంతంగా ఇసుక ర్యాంపులు నడుపుకుంటూ జీవనోపాధి పెంపొందించుకొని తమ గ్రామాలలోని కుటుంబాలకు ఉపాధి అవకాశాలు పొందడానికి ఆ గ్రామంలోని గిరిజన మహిళా సోసైటీలకే పూర్తిస్థాయిలో ఇసుక ర్యాంపులు నడిపించుకునే బాధ్యతలు అప్పగించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. ఐటీడీఏ భద్రాచలం పరిధిలో ఇసుక ర్యాంపులు నిర్వహిస్తున్న గిరిజన మహిళలు కాంట్రాక్టర్లను, బినామీలను నమ్మి ఇసుక ర్యాంపుల నిర్వహణ వారికి అప్పగించకుండా మహిళలందరూ ఐకమత్యంగా ఉండి గోదావరిలో నుండి ఇసుక వెలికితీత, నిర్వహణ బాధ్యత, ఉత్పత్తి స్థాయిలో ఏజెన్సీ ప్రాంతంలోని ఆయా గ్రామాల పరిధిలో ఉన్న సొసైటీలు సొంతంగా ఇసుక ర్యాంపులు నిర్వహించుకోవడానికి, తద్వారా ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెంది జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద రెండు సొసైటీలను ఎంపిక చేసి సొసైటీ కి 50 లక్షల చొప్పున ఆర్థికవేసులుబాటు కల్పించి అధికారుల సహాయంతో గోదావరిలో ఇసుక స్టాక్ పాయింట్ గుర్తించి టిప్పర్లు ప్లానింగ్ మిషన్ డోజర్లు అద్దెకు ఇప్పించడం జరుగుతుందని, వాటి ద్వారా ఇసుక స్టాక్ పాయింట్ కి తరలించిన దగ్గర నుండి ఎన్ని క్యూబిక్కుల ఇసుక టిప్పర్ల ద్వారా రవాణా అవుతున్నది, ఇసుక స్టాక్ పాయింట్ కి చేరవేసిన దగ్గర నుండి వాటి నిర్వహణ బాధ్యత పూర్తిగా ఇసుక సొసైటీ మహిళలే నిర్వహించాలన్నారు. అంతకుముందు ఇసుక ర్యాంపుల నిర్వహణ తీరు ఎదుర్కొంటున్న సమస్యలను మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఇసుక ర్యాంపులు నిర్వహించే మహిళలు ఆ గ్రామానికి సంబంధించిన వారే ఉండాలని, బినామీలను ఎవరిని దరిచేరకుండా చూడాలని, ఇసుక సరఫరాకు సంబంధించిన ప్రతిదీ రిజిస్టర్లో నమోదు చేయాలని ఆయన మహిళలకు సూచించారు. మహిళలు ఇసుక ర్యాంపుల పూర్తి బాధ్యత తీసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఇసుక ర్యాంపులు సొంతంగా నిర్వహించుకునే గిరిజన మహిళలకు సాంకేతిక సహకారం, ఆర్థిక సహకారంతో పాటు మహిళలందరికీ తగిన శిక్షణ ఇవ్వడానికి ప్రత్యేక అధికారులను నియమించి వారి ద్వారా తగిన సలహాలు, సూచనలు అందించడం జరుగుతుందన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన సొసైటీల పనితీరును చూసి మిగతా సొసైటీలు ఆదర్శంగాతీసుకునే విధంగా గిరిజన మహిళలు ఇసుక ర్యాంపులు సమర్థవంతంగా నిర్వహించుకోవాలని, ఇసుక ర్యాంపుల నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే మా దృష్టికి తీసుకొని రావాలన్నారుఈ కార్యక్రమంలో పిసా స్పెషల్ ఆఫీసర్ మనిధర్, తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టుమేనేజర్ శంకర్ నాయక్, వివిధ గ్రామాల నుండి వచ్చిన సొసైటీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారుల కొత్త చరవాణి నెంబర్లు

కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 16.నిజామాబాద్ జిల్లాలోని విద్యుత్ శాఖ అధికారుల కొత్త చరవాణి నంబర్లు శాఖల వారిగా నిజామాబాద్ బోధన్ రుద్రూర్ కోటగిరి ఎత్తోండ 33/11 కెవి కోటగిరి ఎస్ ఎస్,, కొత్తపల్లి 33/11 కెవి ఎస్ ఎస్ అధికారుల నంబర్లు ఈ క్రింద విధంగా ఉన్నాయని కొత్తపల్లి లైన్ ఇన్స్పెక్టర్ ప్రేమ దాస్ ప్రకటనలో తెలిపారు.

| New Department Mobile Numbers | |
|---|---|
| SE Op/Nizambad | 8712485161 |
| DEE/Op/Bodhan | 8712485377 |
| ADE/Op/Rudrur | 8712485464 |
| AE/Op/Kotagiri | 8712485424 |
| SBE/Op/Kotagiri | 8712485423 |
| LI/Op/Kotagiri | 8712485421 |
| LM/Op/Kotagiri | 8712485422 |
| LM/Op/Ethonda | 8712485420 |
| 33/11 KV Kotagiri SS | 8712485419 |
| 33/11 KV Kothapally SS | 8712485425 |

# ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా పరిశీలించాలి



**- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**

**-ప్రజావాణికి (68) ఫిర్యాదులు**

ఇబ్రహీంపట్నం జూన్ 16 ( తెలంగాణ పత్రిక):-సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (68) ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ%-% 30,ఇతర శాఖలకు %-% 38,మొత్తం 68 దరఖాస్తులు అందాయి.అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారులకు సూచించారు.ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,జిల్లా రెవెన్యూ అధికారి సంగీత,వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూకబ్జా నిందితులను అరెస్టు చేయండి

**- డిఎస్పిని అదేశించిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.**



దుబ్బాక ప్రతినిధి, జూన్16(తెలంగాణ పత్రిక):దళితుల భూ కబ్జాకు పాల్పడుతున్న నిందితులను అరెస్టు చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తూప్రాన్ డిఎస్పి ని ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యాలయంలో చైర్మన్ బక్కి వెంకటయ్యను డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. చైర్మన్ తూప్రాన్ డిఎస్పికి ఫోన్ చేసి చేగుంట మండలం పొలంపల్లి లో సర్వే నెంబర్ 218 లో అర ఎకరం భూమి అమ్మిన వారె తిరిగి భూ కబ్జాకు పాల్పడి అక్రమంగా సెల్ టవర్ ను ఏర్పాటు చెసిన వారి పై చర్యలు తీసుకొవాలని అదేశించారు. నిందితుల %శ్రీ%పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసినందున నిందితులపై చర్యలు తీసుకొవాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు సామాల అశోక్, కొండి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ సిబ్బంది..!





**- అభినందించిన డిపో మేనేజర్ వెంకన్న**

హుస్నాబాద్ ప్రతినిధి జూన్ 16 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ డిపో ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికుల పట్ల నిజాయితీని చాటుకున్నారు హుజురాబాద్ నుంచి హుస్నాబాద్ కు వస్తున్న ఆర్టిసి బస్సులో సైదాపూర్ కు చెందిన ప్రయాణికుడు విజయ్ తన బ్యాగును బస్సులో మర్చిపోయాడు అతని బ్యాగులో విలువైన బంగారం నగలు ఉండడంతో వెంటనే హుస్నాబాద్ లో ఉన్న బస్టాండ్ కంట్రోలర్ కు సమాచారం అందించాడు. ఆ వెంటనే కంట్రోలర్ బస్సు డ్రైవర్ కండక్టర్లను అప్రమత్తం చేసి తర్వాత బస్సు హుస్నాబాద్ వచ్చి చూసేసరికి ఆర్టీసీ సిబ్బంది ఆ బ్యాగును డిపో మేనేజర్ వెంకన్నకు అందివ్వడం జరిగింది తర్వాత ప్రయాణికుడు విజయ్ కి సమాచారం అందించి తన బ్యాగులో ఉన్నటువంటి మూడు తులాల బంగారు నగలను అతనికి అందించి ఆర్టీసీ సిబ్బంది నిజాయితీని చాటుకున్నారు. చాకచక్యంగా వ్యవహరించి విలువైన వస్తువులను ప్రయాణికునికి అందించినందుకు డిపో మేనేజర్ ఆర్టీసీసిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ అబ్రహం మరియు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి పన్నెండు శాఖల అధికారులు డుమ్మా

**- వారానికి ఒక్కపూట కూడా అధికారులు ప్రజల సమస్యలు వినడానికి సమయాన్ని కేటాయించలేక పోతున్నారు**



నార్సింగి జూన్ 16 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావలసిన 14 శాఖల అధికారులు తహసీల్దార్,ఎంపీడీవో,ఎస్సై,మండల విద్యాధికారి,మండల వ్యవసాయ అధికారి,మండల వైద్య ఆరోగ్య అధికారి,పశు వైద్యాధికారి,ఐకెపి, మిషన్ భగీరథ ఏఈ,పంచాయతీరాజ్ ఏఈ,విద్యుత్ శాఖ ఏఈ,ఇరిగేషన్ ఏఈ,ఐసిడిఎస్ సూపర్వైజర్ తప్పకుండా హాజరు కావాల్సి ఉండగా ఈరోజు జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి తహశీల్దార్ షేక్ కరీం,ఎంపీడీవో ఆనంద్ లు మాత్రమే హాజరయ్యారు.మిగతా శాఖల అధికారులు ప్రజావాణి కి గైర్హాజరయ్యారు.ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తొలుత ప్రతి జిల్లాలో నిర్వహిస్తూ అనంతరం మరింత సౌకర్యం కలిగేలా జిల్లా కలెక్టర్ల ను ఆదేశించి ప్రతి మండల తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగేలా ఆదేశించింది.జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ తమ విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు.కొందరు అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజావాణి లో దరఖాస్తు చేసుకోవాల్సిన వారు మళ్ళీ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పోవలసి ఉంటుందా??అధికారుల గైర్హాజరు పై తహశీల్దార్ షేక్ కరీంను వివరణ కోరగా ప్రతి సోమవారం జరిగే ప్రజా వాణి కార్యక్రమానికి అన్ని శాఖల మండల అధికారులు తప్పకుండా హాజరు కావాల్సి ఉన్నా కొన్ని శాఖల అధికారులు మాత్రమే హాజర కావడం లేదని అన్నారు.హాజరు కాని అధికారుల ఉన్నతాధికారుల దృష్టికి విషయం తీసుకుపోయి వారిపై చర్యలు తీసుకునే విధంగా అధికారులతో మాట్లాడి షోకాస్ నోటీసులు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు.

# పట్టణ సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తాం..!

**- సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జనగాం రాజకుమార్**

హుస్నాబాద్ ప్రతినిధి జూన్ 16 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ పరిధిలో నెలకొన్న సమస్యలపై సిపిఐ పార్టీ నిరంతర పోరాటం చేస్తుందని సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జనగాం రాజ్ కుమార్ పేర్కొన్నారు హుస్నాబాద్ పట్టణంలో అనేక సమస్యల పట్ల ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని వారు పడే ఇబ్బందులను మున్సిపల్ సిబ్బంది అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని అదేవిధంగా పరిశుభ్రత పచ్చదనం పేరుతో అనేక కార్యక్రమాలు చేసినప్పటికీ ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోయిన పరిస్థితి ఏర్పడిందని అన్నారహుస్నాబాద్ మున్సిపల్ కేంద్రం గా పేరుకే అభివృద్ధి చెందుతున్న పట్టణ కేంద్రమె కానీ ఇక్కడ పేద ప్రజల ఆకలి గోసలు మాత్రం కుటుంబాల్లో నిరంతరం కన్నీటి ని



ఉబికిస్తూ కాలం వెళ్ళదీస్తున్న తీరు పట్టణంలో నెలకొని ఉందని అన్నారు.ం

# అనుమతి లేని పాఠశాలలను మూసివేయాలి



**- తెలంగాణ విద్యార్థి పరిషత్ డిమాండ్**

కామారెడ్డి, జూన్ 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లాలో మిచ్చలవిడిగా వెలసిన పర్మిషన్ లేని ప్రైవేటు పాఠశాలలను ప్రభుత్వం వెంటనే మూసివేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ డిమాండ్ చేసింది ఈ కార్యక్రమంలో కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండి సమీర్ ఖాన్ మాట్లాడుతూ బిక్కనూరు మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలల్లో కొన్ని పాఠశాలలకు అనుమతులు సరిగ్గా లేవు అలాగే కొత్తగా ఓపెన్ చేసినటువంటి స్కూల్ కి ఎటువంటి పర్మిషన్స్ లేవు వెనువెంటనే ఎంఈఓ వీటిని దృష్టిలో పెట్టుకొని పర్మిషన్ లేనటువంటి పాఠశాలలకు నోటీసులు జారీ చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది అలాగే కొత్తగా స్టార్ట్ చేసినటువంటి స్కూల్ ఏదైతే ఉందో దానికి ఎటువంటి పర్మిషన్స్ లేవు అందువలన ఆ పాఠశాలనీ వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది విద్యార్థులకు జీవితాలతో చెలగాటమాడుతున్న పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలి అని ఎంఈఓ గారికి తెలియజేయడం జరుగుతుంది. ఏదైతే పర్మిషన్స్ లేని పాఠశాలలు ఉన్నాయో వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరుగుతుంది లేనియెడల ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడించే వరకు ఊరుకోమని డిమాండ్ చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో బిక్నూర్ మండల్ ప్రెసిడెంట్ యోగేష్ టౌన్ ప్రెసిడెంట్ నరేందర్ భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# ఆదర్శంగా నిలిచిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు... అవ్వారి ర శ్రీనివాసులు

ఆమనగల్లు జూన్ 16 (తెలంగాణ పత్రిక)"నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు అవ్వారీ శ్రీనివాసులు తన కుమారుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మార్చాల లో ఏడవ తరగతిలో చేర్పించడం జరిగింది. నేటి పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతున్నదని ప్రభుత్వం అన్ని విధాల పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నదని ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకాన్ని కల్పించడానికి తన యొక్క కుమారుని మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించడం జరిగిందని ఉపాధ్యాయుడు శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి సి హెచ్ వెంకట రమణ మాట్లాడుతూ తన కుమారుని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి అందరికీ ఆదర్శంగా నిలిచారని ప్రతి ఒక్కరూ ఆ దిశగా ఆలోచించి ప్రభుత్వ పాఠశాలల




అభ్యున్నతికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీలత, శ్రీనివాసులు, సి నారాయణ, యాదయ్య, గోపాల్, పాండు, శ్యామలాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే ప్రత్యేక అధికారుల పాలన

గుండాల, తెలంగాణ పత్రిక: గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించి గ్రామాల్లో పేరుకు పోతున్న పారిశుద్ధ్య పనులకు విముక్తి కలిగించాలని ఆలేరు నియోజకవర్గ సెక్రటరీ జనరల్ అన్నపర్తి బిక్షం అన్నారు. సర్పంచుల పదవీకాలం ముగిసి నెలలు గడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూ ప్రత్యేక అధికారుల పాలనతో కాలయాపన చేస్తుందని గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు లేక ప్రజా సమస్యలు ఎవరికి విన్నవించుకోవాలో తెలియక గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సకాలంలో నిధులు కేటాయించకపోవడంతో గ్రామాల పరిస్థితి ఆ గమ్య గోచరంగా మారిందని మండలంలో6 ఆరు గ్రామాలకు ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శులు నియమించారని గత ప్రభుత్వ హయాంలో మండల వ్యాప్తంగా శాశ్వత పంచాయతీ కార్యదర్శులు నియమించార నితక్షణమే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.

# కలెక్టరేట్లో మొక్కను నాటిన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి , జూన్ 16,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ నేటితో కామారెడ్డి జిల్లాలో బాధ్యతలు చెప్పటి ఒక సంవత్సరం పూర్తి అయిన శుభ సందర్భంగా కలెక్టరేట్ కార్యలయ ఆవరణలో మొక్కను నాటడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్, జిల్లా అధికారులు, టీఎన్జీవోస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# యువత రాజకీయాల్లోకి రావాలి...

**- టిపిసిసి ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి**

కామారెడ్డి ,జూన్ 16,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మారుతున్న రాజకీయ పరిస్థితుల్లో యువత రాజకీయాల్లోకి రావాలి అని టీపీపీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి పిలుపునిచ్చారు కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం రామేశ్వర్ పల్లి కి చెందిన ఇంద్రకరణ్ రెడ్డి కి టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా పదవి వరించడంతో బిబిపేట మండలం యూత్ అధ్యక్షుడు మల్లుగారి మహేష్ సోమవారం ఆయనను కలిశారు అనంతరం ఆయనకు శాల్వాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో యువత పాత్ర కీలకం కాబోతుందని తెలిపారు ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాస్వామ్య రాజకీయాల్లో చాలా మార్పులు వచ్చాయి అన్నారు యువత రాజకీయాల్లోకి వచ్చి నిజాయితీ కలిగిన నేతలుగా ఎదురుగాలని సూచించారు రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో యువత కీలక పాత్ర



పోషించి అన్ని స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునే దిశగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మండల్ యూత్ అధ్యక్షుడు మల్లు గారి మహేష్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పరకాల రవి సీరిబీబీపేట్ ప్రెసిడెంట్ నాగరాజు జనగామ యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్ ఇసనగర్ యూత్ ప్రెసిడెంట్ కనకరాజు పాల్గొన్నారు

# కేటీఆర్ కు సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్16 ఫార్ములా - కేసు విచారణకు హాజరవుతున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు గంభీరావుపేట మండల బిఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలియజేస్తూ హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ కి చేరుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విచారణలు,కమిషన్ల వలన రాజకీయ వేధింపుల వలన వెనక్కి తగ్గేది ఉండదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల అమలు మోసాన్ని ఎండబెట్టడంలో ఇవేమి బిఆర్ఎస్ పార్టీ ని ఆపలేవని ఎన్ని కుట్రలు చేసినా భారత రాష్ట్ర సమితి కాంగ్రెస్ పార్టీ 420 హామీలతో,డిక్లరేషన్ల పేరుతో ప్రజలకు చేసిన దగాను ఎండగడుతూనే ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాపగారి వెంకట స్వామి గౌడ్, సెస్ డైరెక్టర్ నారాయణరావు, పెద్దవేని వెంకట్



యాదవ్, కమలాకర్ రెడ్డి, డాక్టర్ రాజారాం,పిట్ల బాబు, బరిగల అభిలాష్, చెవుల మల్లేశం, కొలనూరి వేణు, శేఖర్ గౌడ్, హనుమంత రెడ్డి లతోపాటు ఇతరులు పాల్గొన్నారు

# కంటి చూపు మందగించిన నీరు పేద కుటుంబాలకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు**

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) జూన్ 16 ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని వీరభద్రారం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబ సభ్యులు మెరుగైన ఉచిత కంటి ఆపరేషన్ వెళు తున్న 10 మంది వృద్దులకు దారి కార్చుల నిమత్తం 10000.రూపాయలు. అందజేసి మానవత్వం చాటుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచెర్ల నాగేశ్వరరావు మండల కార్యదర్శి బట్ట నాగేందర్ అధ్యర్యంలో. గత కొంత కాలంగా కంటి చూపు మందగించిన సమస్యలతో బాధపడుతున్న కుటుంబాలకు 10 మంది కీ దారి ఖర్చుల నిమిత్తం ఆర్థికంగా సహాయం చేయాలని విషయం తెలుసుకొన్నా గ్రామంలోనీ జాతీయ బిసి సంక్షేమ సంఘం నాయకులు తమ వంతు సాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు సోలం



సుధాకర్, కొక్కురి రాజు, మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు, సొలం సతీష్, బంద రాములు, పొనగంటి కృష్ణారావు, పొనగంటి ప్రసాద్, బట్ట మోహన్ రావు, గుండారపు కృష్ణ, దర్రాజు కృష్ణమూర్తి, బట్ట పురుషోత్తం, . పోడెం సురేష్.గుమ్మెళ్ల పురుషోత్తం. మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అభినందించారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

కామారెడ్డి ,జూన్ 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా, జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ షాంగ్వాన్ యోగా సోమవారం పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 21వ తేదీన ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు కామారెడ్డి పట్టణంలోని సరస్వతి విద్యా మందిరంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు జరుగనున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, పత్రికా విలేకరులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ గారు, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) చందర్ ఆర్డిఓ వీణ డిఎంహెచ్ఓ చంద్రశేఖర్ ఆయుష్ నోడల్ ఆఫీసర్ డా. వెంకటేశ్వర్లు, ప్రకృతి వైద్యాధికారి డా. దేవయ్య,




ఆయుష్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీ ఆకుల శ్రీకాంత్, ఎన్ఎచ్ఎమ్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ పద్మజ , యోగా శిక్షకులు లింగమూర్తి తదితర జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కి వచ్చిన దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి





**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి , జూన్16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ) కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆయా శాఖల అధికారులకు సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల యొక్క పనులను వేగవంతంగా చేయాలని సూచించారు. అనంతరం ఇతర శాఖల యొక్క పనులపై అలా తీసి పూర్తిచేయాలని అన్నారు. భూ సమస్యలు రెండు పడకల గదుల ఇల్లు మంజూరు రైతు భరోసా పెంచల మంజూరు తదితర అంశాలపై అర్జీలు ఈరోజు చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంలో 135 అర్జీలు పలు శాఖలకు చెందిన అందాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ చందర్, కామారెడ్డి ఆర్ డి ఓ వీణ అలాగే జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ సొసైటీలో నామినేషన్ల పర్వం

భీమదేవరపల్లి మండల ప్రతినిధి జూన్ 16, (తెలంగాణ పత్రిక) నామినేషన్ పత్రాలు సమర్పించిన ప్రస్తుత అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డిముల్కనూర్ సొసైటీలో నామినేషన్ల పర్వంఐదు కార్యవర్గ సభ్యుల స్థానాల భర్తీకై నామినేషన్ పత్రాలు స్వీకరణముల్కనూరు సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సోమవారం సాయంత్రం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యుల పదవీకై ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ పత్రాలు సమర్పించిన వారిలో సొసైటీ ప్రస్తుత అధ్యక్షుడు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి పాటు, దొంగల చిన్న వెంకటరాజం, బొల్లంపల్లి కుమారస్వామి, కడారి ఆదాం, గనవేన శ్రీనివాస్, కూన కనకయ్య, గుర్రాల భాస్కర్



రెడ్డి, మార్పాటి జైపాల్ రెడ్డి బోయినపల్లి రత్నాకర్ రావు, కాశిరెడ్డి వసంత, కంకల పద్మ నామినేషన్ పత్రాలు సమర్పించారు.

# కప్పపహాడ్ గ్రామాన్నికి బస్సును రెగ్యులర్ గా నడుపాలి

ఇబ్రహీంపట్నం జూన్ 16 ( తెలంగాణ పత్రిక):-ఇబ్రహీంపట్నం మండలంలోని కప్పపహాడ్ గ్రామాన్నికి రెగ్యులర్ గా వచ్చే బస్సును వేరే రూటు వేయడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కంటున్నారని సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి జంగిలి ప్రభుదాసు,నాయకులు పల్లపు విఘ్నేశ్,మద్దేల శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం డిపో మేనేజర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఇప్పటి కైన డిపో మేనేజర్ స్పందించి బస్సును రెగ్యులర్ గా కప్పపహాడ్ కు పంపాలని కోరారు.లేని యేడల డిపో ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్విహిస్తామని హెచ్చరించారు.

